


దేశంలో అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక

ఫిబ్రవరి '84 4 రూ.

స్వాతి




రంగురంగుల రంగవల్లికల సంక్రాంతి
ఆప్కో వస్త్రాల అల్లికలలో క్రాంతి
ఆప్కో
చేనేతలు
ఆప్కో వారి వివిధరకాలైన చొక్కాలు, ధరించే వస్త్రాలు, చీరలు, తయారీ వస్త్రాలు మరియు గృహోపయోగమైన వస్త్రాలు లభిస్తాయి.
APSHWCSL
దీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ హేండ్లూం వీవర్స్ కోపరేటివ్ సొసైటి లిమిటెడ్ హైదరాబాద్-500 029.
20%
Rebate
2.1.84 to
12.1.84


కృష్ణా ఆర్ట్ క్రియేషన్స్
తాండవ కృష్ణుడు
పి. చంద్రశేఖరరెడ్డి B.A.
నిర్మాత: బి. గోపాలరెడ్డి

స్థాపకుడు
వి.వి. రాఘవయ్య

జ్యోతి

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 | ఫిబ్రవరి 84 | సంచిక 1

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం


ఆడబొమ్మ

సింహప్రసాద్

జ్యోతి.భాగ్యలక్ష్మి నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన నవల

జ్యోతి. పి.బి.నెం.1824, హైదరాబాద్-20. ఫోన్. 61180

ముఖచిత్రం : సుమన్


LIFEBUOY
for health
లైఫ్‌బాయ్
ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
లైఫ్‌బాయ్‌తో స్నానం చేస్తే పరిశుభ్రంగా ఉంటారు మీరు. ఆరోగ్యమైన తాజాదనపు అనుభూతి పొందుతారు. లైఫ్‌బాయ్‌తో, జీవితం ఆరోగ్యప్రదం. గుర్తుంచుకోండి...
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
లింటాస్-L-75-1811 TL
హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

కొత్త సంవత్సరం కొత్త కొత్తగా వొచ్చేసింది. పాఠకులకు, రచయితలకు, శ్రద్ధానిష్ఠులకు, ప్రకటన దార్లకు, ఏజెంట్లకూ అందరికీ మా హృదయపూర్వక శుభాభినందనలు, శుభాకాంక్షలు...

ప్రతి సంవత్సరం కొత్త కొత్త శీర్షికలతో, సీరియల్స్‌తో కొత్తదనాన్నిస్తున్నట్టుగానే ఈసారి కూడా మీకు నూతన కానుకలిస్తున్నాం- మీ హృదయాలని హత్తుకోడానికి రెండు కొత్త సీరియల్స్- శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ రచన, ఎ. శ్యామలారాణిగారి రచన వొచ్చే సంచిక నుంచీ ఆరంభిస్తున్నాం. కొత్త శీర్షికలు- మాలతీ చందూర్‌గారి నూతన సంవిధాన శీర్షిక; వొచ్చేనెలనుంచీ మీ అందరి కోరికపై శ్రీ ఆరుద్రగారితో 'పదబంధ ప్రహేళిక'ను పునః ప్రారంభిస్తున్నాము.

ఈసంచికతో కల్లోల గౌతమి, ఆ అనుభవంకావాలి సీరియల్ రచనలు పూర్తయాయి. శ్రీ లల్లాదేవికీ, శ్రీ వి. మోహన్‌కుమార్‌కీ జ్యోతి కృతజ్ఞతాభినందనలు అందజేస్తోంది.

ఈ సంవత్సరం కూడా కొత్తదనపు సంతృప్తితో మీరు మెచ్చేలా కొనసాగాలని ఆశిస్తూ మీ సహాయ సహకార ప్రేమాభినందనలు కోరుతూ...

సం॥

మీకో శుభవార్త

నూతన సంవత్సరానికో నూతన శుభవార్త

మా సంస్థ

నుంచీ ఈమాస పత్రికతో బాటు

మరో నూతన

పక్ష పత్రిక

! సత్వరమే వెలువడ నుంది !

ఎండవల్ల ఎల్లప్పుడూ నల్లబడుతూనే వుంటే
ఎలా వచ్చేను తెల్లదనం-ఎరుక సేయవే ఓ మనసా!

పుట్టినప్పటినుంచీ, వాళ్ళ శరీరతత్వాల ప్రకారం, ఎక్కువగానో, తక్కువగానో, శరీరం క్రమంగా నల్లబడుతూనే ఉంటుంది. లోపల వున్న కారణం యిది–చర్మం లోపలగల నల్లని రంగు పదార్థం 'మెలానిన్'.



బయట గల కారణం యిది-సూర్యరస్మిలోని అల్ట్రావయొలెట్ కిరణాలు. ఈ రెంటికీ ఒక పరిష్కారం వచ్చిందిక.

విజ్ఞాన పరిశోధన ఫలించింది!

మేం జీవాణువుల యొక్క గర్భగృహంలోకి ప్రవేశించి రంగుల వర్ణాన్ని తీసుకొచ్చాం-నల్లదనాన్ని వ్యాపించకుండా అరికట్టడం, పూర్తిగా కరిగించడం. దాంతో ఒక క్రీమ్ ఉదయించింది-ఫెయిర్ అండ్ లవ్లీ. కరుకైన రసాయనిక ద్రవ్యాలుగాని, బ్లీచింగ్‌గాని, కలపని సున్నితమైన విధానం.

చూడండి యిది ఎలా పనిచేస్తుందో!

లోపలా, బయటా రెండు విధాలుగా-

<u>చర్మం లోపల</u>:- చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా నల్లబరిచే ప్రక్రియను వెనుకకుతిప్పి, వంటిఛాయను ఎర్రబరుస్తుంది.


<u>చర్మం బయట</u>:- 'సూర్యరస్మిని వడబోసే' ప్రత్యేకమైన పదార్థాలు మీ చర్మాన్ని అల్ట్రావయొలెట్ కిరణాలు నల్లబరచకుండా అడ్డగిస్తాయి.

ఇది అంత గొప్పగా పని చేస్తుందా!

ఇలాంటి ప్రభావంగల, సున్నితమైనది ప్రపంచంలో మరొకటి లేదు కేవలం యీ క్రీమ్ మాత్రమే తన శక్తిని నిరూపించింది. యీ దేశంలోనూ, విదేశాల్లోనూ, 7 ఏళ్ళుగా.

కేవలం 6 వారాల్లో మీ కళ్ళతో మీరే చూస్తారు రంగు మారడాన్ని. పూర్తి వివరాలకోసం వీరికి వ్రాయండి.

FAIR & LOVELY ADVISER,
P. O. BOX 758, BOMBAY 400 021.



ఫెయిర్ అండ్ లవ్లీ

నల్లని చర్మాన్ని ఎర్రబరిచే క్రీమ్

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పత్తి

ఇది సహజంగా, మృదువుగా మీ వంటిఛాయను పెంపొందిస్తుంది.



రంజని, ఎ. జి. ఆఫీస్ నిర్వహించిన సమావేశంలో 'తెలుగు కథ–ప్రయోజనం' అనే విషయంపై ప్రసంగిస్తున్న శ్రీ మధురాంతకం రాజారాం, వేదికపై శ్రీవాసమూర్తి, రంజని కార్యదర్శి శ్రీ కొరటాల రామచంద్రయ్య ఉన్నారు.




గోద్రేజ్ సోప్స్‌వారి ప్రత్యేక కార్యక్రమంలో మేకప్, హేర్‌డయింగ్‌లో పాల్గొన్న శ్రీమతి పూజావినోద్...

ఈగల్

రెస్టారెంట్ & బార్

ప్రకాశంరోడ్.
విజయవాడ.2
ఫోన్: 63903



VAANI KRISHNA

ఆప్యాయతతో విచ్చేసేవారికి
ఆహ్లాదాన్నిచ్చే
అందాల ఉద్యానవనం
ఈగల్ రెస్టారెంట్.

A TOUCH OF CLASS TO A NEW EXPERIENCE

పొలిట్రిక్స్

మంచి పాటల కాసెట్స్ కొందామని కాసెట్ షాపు కెళ్ళాను. సాధారణంగా ఖాళీగా ఉండే ఆ షాప్ ఖద్దరు బట్టల తోనూ, గాంధీ టోపీలతోనూ కిటకిట లాడిపోతోంది.

నాకు ఆశ్చర్యం కలిగింది. రాజకీయ నాయకులు కూడా సంగీతం వింటారని అంతవరకూ నేననుకోలేదు. నేనూ ఆ రష్ లోకి జొరబడి కౌంటర్ దగ్గరకు చేరుకున్నాను.

"ఏం కావాలి సార్?" అడిగాడు ఆ షాపతను.

"లేటెస్ట్ కిషోర్ హిట్స్-"

షాపతను నావంక ఆశ్చర్యంగా చూశాడు.

"లేవు!"

"పోనీ ఆశాభోన్స్లే..."

"అవీలేవు!"

"పోనీ గులాంఅలీ గజల్స్..."

"అలాంటి వేమీ ఉండవండీ! అవేవను కొంటారీ రోజుల్లో-ఆ టైప్ అంతా అవుట్ డేటెడ్!"

"అయితే మరి లేటెస్ట్ ఏమున్నాయ్?"

"ఎన్టీఆర్ టేపులు, రోశయ్య టేప్‌లు, జమున టేప్‌లు, సరసం-విరసం టేప్‌లు, మొయిలీ టేప్‌లు, కె. హెచ్. పాటిల్ టేప్‌లు, సి ఎమ్. స్టీఫెన్ టేప్‌లు, పూజారి కామెడీ టేప్‌లు, జ్యోతి బాసు టేప్‌లు, కరుణాకరన్ టేప్‌లు-ధీరేంద్ర బ్రహ్మచారి టేప్‌లు, ఇందిరాగాంధీ టేప్‌లు-"

"చాల్చాలు!" అన్నాను ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ. అయితే" రాజకీయ నాయకులందరూ కూడా ఈ మధ్య పాటలు పాడుతున్నారన్నమాట." అడిగాను అతనిని.

"పాటేమీటండీ! పాటలు కాదు! ఇవన్నీ వాళ్ళు రహస్యంగా మాట్లాడిన సీక్రెట్ సెన్సేషనల్ టేప్‌లు!"

"ఏం మాటలవి?"

"ఎన్టీఆర్ ఎలక్షన్లముందు ఇచ్చిన ప్రసంగాల టేప్‌లు. బై ఎలక్షన్లో ఎన్టీఆర్ని ఎద్దేవా చేసే రోశయ్యగారి ప్రసంగాల టేప్‌లు, ఇలా రకాలు-"

"సరసం-విరసం టేపంటే ఏమిటి?"

"జమున-యన్టీఆర్ కలిసి నటించిన సినిమాల్లోని వాళ్ళిద్దరి ప్రేమ డైలాగులు ముందు రికార్డు చేశాం- ఆ తరువాత జమున అన్నగారిని, ఆయనపార్టీని విమర్శించే ప్రసంగాలు-చాలా బావుంటుంది లెండి ఇమ్మంటారా?"

"వద్దులెండి! ఆ మొయిలీ టేప్ లేమిటి?"

అతను ఆ పక్కనే ఉన్న రికార్డర్ ఆన్ చేశాడు. "వినండి!" అంటూ.

"మాకు మెజారిటీ రాగానే గవర్నర్ నన్ను పిలుస్తారు. ఇది ఆచారం. లేపోతే వచ్చేపరిణామాలకు మనం బాధ్యులం

కాదు! పదిహేనో తారీఖు కల్లా మనం సాధించగలం! మాకు 125 మెంబర్లున్నారు. అంటే కావల్సిన దానికంటే ఎక్కువ మెజారిటీ!

మరి మీరు జనతా పార్టీ వదిలేసి మా కాంగ్రెస్ (ఐ)లో చేరుతున్నట్లు రేపు ప్రకటిస్తారా?- ఒకవేళ ఆ ప్రకటన ఇప్పుడే ఇస్తే మా పార్టీలో మీ పేరువెలిగిపోతుం-మీకు ప్రాముఖ్యత పెరుగుతుంది. దానివల్ల ఎంతో సహాయం జరగవచ్చు.."

అతను టేప్ ఆపేశాడు.

"సరే ఇదొకటివ్వు"

"ఇది కొంటే దీంతోపాటు స్టీఫెన్ గారి టేప్ కూడాకావాలండీ! ఎందుకంటే ఇలా ఎమ్మెల్యేలను కొనేయడం, పరాయి పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టడం మా జన్మహక్కు అన్న ఆయన ప్రసంగం అద్భుతంగా ఉంటుంది."

"సరే స్టీఫెన్‌ది కూడా ఒకటివ్వు" అన్నాను.

"మరి ధీరేంద్ర బ్రహ్మచారి టేప్ కొనరా, ఏమిటి? యోగాసనాల ద్వారా విదేశీ ఆయుధాలు సంపాదించటం ఎలా అనే కొత్తప్రసంగం! చాలా బావుంటుంది! ఈ టేప్ కొన్న వాళ్ళకి ఓస్విస్ గన్ లాటరీ కూపన్ ఉచితం!"

"సరే ఇది కూడా ఇవ్వు! మా రెండో వాడు గన్‌కావాలని గొడవ చేస్తున్నాడు!"

"అన్నీ సీక్రెట్ స్టఫ్ కొంటే ఎలా సార్! ఒక కామెడీ టేప్ కొనండి!"

"ఎవరి కామెడీ అది?"

"డిప్యూటీ ఫైనాన్స్‌మినిష్టర్ పూజారి గారిది. కొంచెం వినండి కావాలంటే.."

అంటూ టేప్ ఆన్ చేశాడతను

"దేశంలో ప్రజలందరికీ విజ్ఞప్తి! నిరుద్యోగ సోదరులారా! మీకు డబ్బు కావాలా? వెంటనే మీ ఇంటికి దగ్గర్లో ఉన్న ఏ బాంక్ బ్రాంచీ కయినా వెళ్ళి నా పేరు చెప్పి అప్పటి కప్పుడు ఆరు వేలు కాష్ తీసుకెళ్ళి మీ ఇష్ట మొచ్చిన వ్యాపారం పెట్టుకోండి! హామీలు,తాకట్లు ఏమీ అక్కర్లేదు!"

నేను పడిగాబడి నవ్వుతూ ఆ టేప్ కూడా కొనేశాను!

"వచ్చే నెల్లో ఇంకా మంచి టేప్ లొస్తున్నాయ్ సార్! రండి!" అన్నాడతను.

* * *

అరణ్యఘోష్



ఎడిటర్‌గారికి మా నమస్కారములు! గత ఎన్నో ఏళ్ళుగా మీ పత్రికకి అంకితమైపోయిన పాఠకులం... మేం అన్నా చెళ్ళల్లం. మన జ్యోతి జనవరి 84 సంచికలో అనుబంధ నవల, భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ లాటరీవారు నిర్వహించిన పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన "చీకటికాల్చిన వెన్నెల" చాలా బావుంది. అలాగే మా ఇంటిల్లిపాదినీ ఆకర్షించిన ఓ చక్కనికథ, వా॥ నారాయణరావు రచించిన "చేతులెత్తిన ప్రజాస్వామ్యం" వెరైటీగా వుంద. పోతే ప్రతినెల మమ్ములను మంత్ర ముగ్ధులను చేస్తున్న యర్రంశెట్టిశాయిగారి "హ్యూమరాలజీ", ఈ నెల 12గా వెలువడిన, "ఎర్రైన్ ఫ్రమ్ మసూలా" చాలాబావుంది. అలాగే జోక్స్ మేంకూడా పంపొచ్చని తెల్సినందుకు సంతోషించాం.

ఉద్దంటి శ్రీనివాసరావ్, నిర్మల,
విజయవాడ–12.

త్రివేణి సంగమంలా మూడు విభిన్న భావలలోని తారా పథాన్ని చేరుకున్న ముగ్గురుని జ్యోతి ముఖచిత్రం మీద ప్రచురించినందుకు కృతజ్ఞతలు. ఈ సంచికతో ప్రారంభమయిన "పాలిట్రిక్స్" శీర్షిక నిజంగా మాఅభిమానాన్ని చూరగొన్నది. వివిధ రంగాలలో జరిగే అవకతవకలకు వ్యంగ్య రూపకల్పనగా ఈ శీర్షిక నిలుస్తుందనీ ఆశిస్తున్నాము. హ్యూమరాలజీ-12 చాలా బాగుంది. ఇరువై ఒక్కఏడు నిండిన "జ్యోతి"కి పుట్టినరోజు శుభాకాంక్షలు.

శలపాక రవి, పెద్దాపురం.

జనవరినెల జ్యోతిలో మీరు ప్రచురించిన "వైయ్యేస్" గారి 'పాలిట్రిక్స్' కథ చదివాం. ప్రైవేట్ బస్సులు-ఆర్టీసీ బస్సుల మధ్యగల ప్రయాణ సౌకర్యాలు గురించి వ్రాస్తూ ఆర్టీసీలో సామాన్యుడికి జరుగుతున్న అన్యాయాన్ని కళ్ళ ఎదుటే జరుగుతోందా? అనిపించేలా నిరూపించారు. "ప్రజాసేవయే మా కర్తవ్యం" అన్నది పేరుకు మాత్రమే అనిపించింది.

పి. ఉమామోహన్, కాశీబుగ్గ.

జనవరి "జ్యోతి"లో "శృతి" చాలా బాగుంది. రచయిత శ్రీకేతు విశ్వనాథరెడ్డికిఅభినందనలు. సమాజంలోవస్తున్న మార్పులను వ్యక్తులకు అన్వయిస్తూ రచయిత చక్కగా కథను మలిచారు. "దారిద్ర్యం చూసినంత మాత్రాన, సులభంగా అర్థమయ్యే సమస్యకాదు" ఎంత చక్కటి నిజం. అలాగే- "ఇతనిమాటలు వినడానికి బావుండేవి. విన్న తరువాత ఆలోచిస్తే భయంవేసేది" అని కథలో ఓపాత్ర ద్వారా చెప్పారు. నిజమే.మధ్య తరగతి మనస్థత్వాన్ని బాగా విశ్లేషించారు ఆ మాటల ద్వారా.

ప్రకాష్‌బాబు, ఆర్. ఎమ్. ఎస్.
హైద్రాబాద్–29.

పెడర్థాలు



నటుడు : ప్రేక్షకులను దగ్గకుండా ఆపే కళకలవాడు

వయసు : సంవత్సరాలలో మన పొడుగు !





ప్రమాదం : ప్రకృతి ఏర్పాటు చేసిన ఆశ్చర్యం!

సలహా : తీసుకోవడం కన్నా, ఎదుటివారికివ్వడం లో నే ఆనందం కలిగించే పదార్థం!





పరిచయస్తుడు : మన దగ్గర అప్పు తీసుకున్న స్నేహితుడు.

రాయబారి : తన దేశంకోసం, విదేశాలలో అబద్ధాలు చెప్పడానికికనీ పంపబడే నీతిమంతుడు



పదబంధప్రహేళిక పునఃప్రారంభం

శబ్దవిరించి శ్రీశ్రీ జ్యోతిలో నిర్వహించిన పదబంధప్రహేళికని కొనసాగించవలసిందంటూ మాకు అనేక వుత్తరాలు వచ్చాయి...వస్తున్నాయి. వొచ్చే సంచికనుంచీ పజిల్ మళ్ళీ ఆరంభిస్తున్నాం — ఉత్సాహంతో మళ్ళీ పాల్గొనండి...

ప్రహేళికని నిర్వహించడానికి సమగ్ర ఆంధ్ర సాహిత్య చరిత్రకారుడు

శ్రీ ఆరుద్ర

అంగీకరించారని తెలియజెయ్యడానికి సంతోషపడుతూ మొదలెడుతున్నాం

! మరో క్రొత్త కానుక !

ఈ సుందర విశాల ప్రపంచంలో...
నువ్వూ, నీ మనసూ... అందులో...
కొన్ని చిన్ని ఆశలు
కాసిని వెచ్చని కన్నీళ్లు......పైగా
జీవితాకాశంలో ఆనంద విహారానికి
సరంజామా సిద్ధం !
అదిగో......
అప్పుడేమవుతుందసలు ?? !!

వచ్చే నెలనుంచీ చదవండి నెల నెలా...

'దీపశిఖ'

ఎ. శ్యామలారాణి

సీరియల్ వాహినిలో సుఖయానం చెయ్యండి...


సురేష్
ప్రొడక్షన్స్
సంఘర్షణ
గుహనాథన్
పరుచూరి బ్రదర్స్
చక్రవర్తి
లోక్‌సింగ్
NVKR
నిర్మాత: డి. రామానాయుడు దర్శకత్వం: కె. మురళీమోహనరావు
రాయలసీమ: విజయా పిక్చర్స్ నైజాం: విజయా సురేష్ పిక్చర్స్
నవయుగ

వస్తున్నాడు

వస్తున్నాడు

వస్తున్నాడు

వస్తున్నాడు

'రాక్షసుడు'

యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్

బ్లాక్‌మెయిల్

వసుంధర

"అనుకోని ఇబ్బంది వచ్చి పడింది. సీతారామయ్యకిలాంటి బుద్ధిపుడుతుందని నేననుకోలేదు-" అన్నాడు నాన్న నిట్టూర్చుతూ.

"ఆయన వయసెంతన్నారూ-నలభై రెండా?" అన్నది అమ్మ.

ఈ సంభాషణ పక్కగదిలోంచి వింటున్నాను నేను.

నాన్నది చిన్న కిరాణా వ్యాపారం. మూడేళ్ళక్రితం మా యింట్లో పెద్దదొంగతనం జరిగింది. అప్పుడు బాగా నష్టపోయాం. ఆపైన కిరాణా దుకాణాలకు పోటీ ఎక్కువయింది. తనకు తగిలిన దెబ్బనుంచి నాన్న కోలుకోలేకపోయాడు. ఆయనకు ముగ్గురాడపిల్లలు. ఇద్దరికి వైభవంగా వివాహాలు చేశాడు. నేను ఆఖరిదాన్ని.

నాన్న సీతారామయ్యకు బాకీ ఉన్నాడు. వడ్డీతోకలిపి అదిప్పుడు ఎనభై వేలై కూర్చుంది. ఆ డబ్బు తక్షణం—మొత్తం కట్టేయాలంటున్నాడు సీతారామయ్య. అలాగనడంలో ఆయనకు దురుద్దేశముంది.

రెండేళ్ళక్రితం సీతారామయ్యకు కళత్రనష్టం జరిగింది. ఆయన రెండో పెళ్ళి చేసుకునే ఉద్దేశంలో ఉన్నాడు. నన్ను తనకిచ్చిచేస్తే మొత్తంబాకీ కొట్టేయడమే కాకుండా-వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు అప్పుకూడా ఇస్తానంటున్నాడాయన.

నాకోసం ఆయనింత చేయాలనుకోవడంలో ఆశ్చర్యంలేదు. నేను చాలాఅందగత్తెనని పేరు. అద్దం ముందు నిలబడినప్పుడు నా అందం నాకే ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఒక్క సినిమాలో నటించినందుకు తెలుగు హీరోయిన్‌కి రెండు మూడు లక్షలిస్తారుట. జీవితాంతం తనతో కాపురం చేస్తానంటే సీతారామయ్య నా కోసం ఓ లక్షరూపాయలు వదులుకోవడంలో ఆశ్చర్యంలేదు.

అయితే సీతారామయ్యకు-నాకు ఈడు కాదగ్గ కొడుకున్నాడు. నా ఈడుదే అయిన కూతురున్నది.

సీతారామయ్య తననిలా అడిగాడే అని నాన్న బాధపడుతున్నాడు. సీతారామయ్య వయసు అడుగుతున్నది అమ్మ.

అప్పుడు నాకు జగదీష్ గుర్తుకు వచ్చాడు.

ఒకరోజు సిటీబస్సులోంచి దిగేటప్పుడు కాలుజారి పడబోతూంటే నడుం పట్టుకుని నన్నాపాడతడు.

ఇద్దరం అక్కడే బస్సు దిగాం. "థాంక్స్"- అన్నాను నేను.

"నేనే థాంక్స్ చెప్పాలి"— అన్నాడతను.

అలా ప్రారంభమయింది మా పరిచయం.

జగదీష్ నన్ను ప్రేమిస్తున్నాడు. నేనూ అతన్ని ప్రేమిస్తున్నాను. అతను పెళ్ళి చేసుకుందామన్నాడు. నా బియ్యే అయ్యే వరకూ ఆగమన్నాను. అలాగేనన్నాడు.

సీతారామయ్య బియ్యే అయ్యేవరకూ ఆగేలా లేడు.

నేను రోజూ జగదీష్‌ని కలుసుకుంటూనే ఉంటాను. ఆరోజూ కలుసుకున్నాను.

విషయంవిని జగదీష్ తీవ్రాలోచనలో పడి-"అబ్బాయిలందరూ కట్నంగురించి ఆలోచిస్తున్నరోజుల్లో నీకు కన్యాశుల్కం సమస్య వచ్చింది" అన్నాడు.

"నాన్నకీ పెళ్లి ఇష్టంలేదు. ఆయన బహుశా ఇల్లమ్మేస్తారు. మా యిల్లిప్పుడు మూడు లక్షలైనా ఖరీదుచేస్తుంది. కానీ ఆయన అవసరం గమనించి అంతా చవగ్గా లాగేయాలని చూస్తున్నారు. బేరం లక్షాయాభై వేలకు పాడటం లేదు. దీంతో నాన్న నిరాశ్రయులై పోతారు. నాగురించి ఇలా జరగడం నా కిష్టంలేదు. నాన్న కోసం సీతారామయ్యను వివాహం చేసుకోవాలనే అనుకుంటున్నాను" అన్నాను.

"వద్దు" అన్నాడు జగదీష్. "పొరపాటునకూడా నీ బుర్రలోకి అటువంటి ఆలోచన రానీయవద్దు."

"మరేం చేయను?"

"నీ కో స ం ఏమైనా చేస్తాను!" అన్నాడు జగదీష్.

"అంటే...?" అన్నాను.

"ఒక్కరోజు గడువియ్యి నాకు..." అని వెళ్లిపోయాడు జగదీష్. ఈ ఒక్కరోజులో అతనేం చేస్తాడో - ఏం చేయాలనుకుంటున్నాడో నాకు తెలియదు. కానీ ఒక్కరోజు చిన్నగడువే!

మర్నాడు జగదీష్ నా చేతికో చిన్న ప్లాస్టిక్ డబ్బా ఇచ్చి, "ఇందులో ఏమున్నాయో చూడు" అన్నాడు.

డబ్బా మూత తెరిచాను. నా కళ్ళు జిగేల్‌మన్నాయి. మిలమిల మెరిసిపోతున్న రెండు నీలంరంగు రాళ్లున్నాయి.

"అవి రాళ్లుకాదు. వజ్రాలు. ఒక్కోటీ అధమపక్షం అయిదులక్షలు చేస్తుంది. ఇవి మీ నాన్నకియ్యి. సీతారామయ్యకీ రెండూ ఇచ్చి ఋణవిముక్తుణ్ణి చేయమను...." అన్నాడు జగదీష్.

నేను నమ్మలేకపోయాను.

ఇదెలా సాధ్యం? పదిలక్షలు విలువ చేసే వజ్రాలను జగదీష్ ఎక్కడ్నించి సంపాదించాడు? అతడు భాగ్యవంతుడా ...లేక...

నేను జగదీష్‌ని వివరాలడిగాను.

"సమయం వచ్చినపుడు అన్నీ చెబుతాను. ప్రస్తుతానికి నన్నేమీ అడక్కు. వీటిని బయటకు తీయడం చాలా ప్రమాదం. అయినప్పటికీ నీకోసం బయటకు తీశాను. వీటికోసం చాలామంది ప్రయత్నిస్తున్నారు. ఇలాంటివి నాదగ్గర చాలా ఉన్నాయి..." అని ఆగాడు జగదీష్.

నేను జగదీష్‌వంక ఆశ్చర్యంగా చూశాను. అతడు నిజంగా నన్ను ప్రేమిస్తున్నాడనడానికి నా చేతిలోని వజ్రాలు సాక్ష్యం.

"ఇప్పుడే నిన్ను మా నాన్నవద్దకు తీసుకునివెళ్ళి పరిచయం చేస్తాను..." అన్నాను ఆవేశంగా.

"వద్దు. నేనీ వజ్రాలు నీకిచ్చాననన్న విషయం నువ్వు నీలోనే రహస్యంగా ఉంచుకోవాలి. ఈ రహస్యం ఎవరికైనా చెప్పావో కొంప మునిగిపోతుంది" అన్నాడు జగదీష్.



"ఏం జరుగుతుంది?"

"నాకు ప్రమాదం..."

అది సహజమే మరి! ఇంత ఖరీదైన వజ్రాలున్న వ్యక్తిని ఎవరూ వదిలిపెట్టరు. అయితే జగదీష్ కనులు చూస్తే అతడు నాకు అంతా నిజం చెప్పడంలేదని అనుమానం కలిగింది.

నేనా వజ్రాలు తీసుకుని నాన్నవద్దకు వెళ్ళాను. వాటిని చూస్తేనే ఆయన కళ్ళు మెరిశాయి.

"ఎక్కడివమ్మా నీకివి?" అన్నారాయన.

"చెబితే ఎవరూ నమ్మరు. పార్కులో దొరికాయి. ఓ నగల దుకాణానికి తీసుకెళ్ళాను. అక్కడ ఓ కుర్రదున్నాడు. వాడిని చూసి-" ఒకదాని విలువ ఐదు లక్షలకు తగ్గదు- కానీ మా యజమాని- యాభై వేలకు మించి ఇవ్వడు-" అని చెప్పాడు. మీరు వీటివిలువ గురించి పట్టించుకోకుండా సీతారామయ్యకిచ్చేసి బాకీ చెల్లగొట్టించుకురండి. అయాచితంగా వచ్చిన వాటిపై అత్యాశ పనికిరాదు-" అన్నాను.

"నువ్వు చెప్పింది నిజమేనమ్మా-" అన్నారునాన్న. వ్యాపారంలో దెబ్బతిన్నప్పట్నుంచీ ఆయన పూర్వపు మనిషి కారు. ఓఅప్పుడు దేనికీ ఎవరినీ సంప్ర

దించని నాన్న ఇప్పుడుచాలా తరచుగా నాసలహా అడగడమేకాక పాటిస్తున్నారు కూడా!

○ ○ ○

ఆ రోజు గురువారం.

గురువారం అనగానే నా గుండెల్లో దడ ప్రారంభమవుతుంది. ప్రతి గురువారం మధ్యాహ్నం నేను విధిగా కాలేజీ మానేయాలి.

జగదీష్ వివాహం విషయంలో నేను వాయిదా అడిగాను. అందుకు కారణం నిజంగా బియ్యే పూర్తి చేయడంకాదు. కానీ నా బియ్యేకూ- పెళ్ళికీ సంబంధమున్నది.

నాబియ్యే పూర్తి అయ్యేసమయానికి మదన్ విదేశాలు వెళ్ళిపోతాడు. అతడు విదేశాలు వెళ్ళిపోతే నా పెళ్ళికి ఇబ్బంది ఉండదు.

నాకు మదన్ గురించి తెలియదు. తెలిసుంటే జాగ్రత్తపడి ఉండేదాన్ని. అతడా ఊళ్ళో పెద్ద బిజినెస్ మాగ్నెట్ గారాబుబిడ్డ. ఎప్పుడూ ఇంపోర్టెడ్ కార్లో తిరుగుతుంటాడు. ఒకరోజు ఒంటరిగా ఉండగా అతడు నాచేయి పట్టుకుని- "నీరేటెంత– పదివేలైనా ఫరవాలేదు- ఇచ్చేస్తాను-" అన్నాడు.

సాచి లెంపకాయ కొట్టాను.

కళ్ళు తిరిగిపోయాయి మనిషికి.

ఆ తర్వాత రెండు రోజులకి ఒక రోజు నేను మదన్ గదిలో వున్నాను. ఆ గదిలో నేను, మదన్ మాత్రమే ఉన్నాం.

"చూశావా- నిన్ను నాగదికి రప్పించుకొనడం నా కెంత సులభమో-" అన్నాడు మదన్ నవ్వుతూ.

నాకు భయంవేసింది. బజార్లో నడుస్తుండగా నాకు ఉన్నట్లుండి కళ్ళు తిరిగినట్లనిపించింది. ఎవరో అమ్మాయి- "అయ్యో-చెల్లాయ్-" అని నన్ను పట్టుకుంది. తరవాతేం జరిగిందో నాకు తెలియదు. మదన్ గదిలో ఉన్నాను.

టైము చూసుకుంటే బజార్నించి ఇక్కడకు వచ్చి గంటయింది- అని తెలుసుకున్నాను.

"భయ పడకు- నిన్నేమీ చేయను-" అన్నాడు మదన్.

మరినన్ను అతనిక్కడికి ఎందుకు తీసుకొని వచ్చాడు? ఆలోచనలు బుర్రలో పరుగెడుతున్నాయి కానీ నేను నోరువిప్పలేదు.

"నీవంటి ఆడవాళ్ళ గురించి తెలుసు నాకు. మీరు శీలానికి చాలా ప్రాముఖ్యత నిస్తారు. శీలం కాపాడుకోవడం కోసం ఏమైనా చేస్తారు. అత్యాచారం చేస్తే కొనఊపిరి ఉన్నదాకా పోరాడుతారు. పోరాటంలో ఓడిపోతే ఆత్మహత్యకు పాల్పడతారు. ఇవన్నీ నాకు ఇష్టం ఉండదు-" అన్నాడు మదన్.

"నన్నిక్కడికి ఎందుకు తెచ్చావ్?" అన్నాను. నా మాటల్లో కోపం లేదు. అసహాయత ఉన్నది.

"వివరంగా చెబుతాను..." అన్నాడు మదన్,

అందాన్ని అనుభవించడం మదన్ హాబీ. అందుకు సహకరించడం అందమైన అమ్మాయిల విధి. తన అనుభవానికి

ఉతుకులో ఎంతో జాగ్రత్త...
అది సన్‌లైట్ సున్నితమైన తీరు.





శుద్ధమైన సన్‌లైట్, మీ బట్టల్ని ఎంతో సున్నితమైన తీరులో ఉతుకుతుంది... అది కూడా మీ చేతులకు హాని కల్గించకుండా. సన్‌లైట్‌తో మీ తెల్ల బట్టలూ, రంగు బట్టలూ మరింత కాంతివంతంగా, మీరు గర్వించేలా తయారౌతాయి.

బట్టలెంతో సురక్షితం,
సన్‌లైట్ ఉతుకులోని అద్భుతం.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

UNTAS SUN 6 1811 TL

వెలకట్టడం మదన్ అలవాటు. ప్రతిఫలం ఇవ్వడం తన బాధ్యతగా భావిస్తాడతను.

"నేను చాలా మర్యాదగా నీ కోసం ఎంతివ్వగలనో చెప్పాను. అప్పుడు నీవు కూడా మర్యాదగా— అటువంటివి నా కిష్టం లేదని చెబితే సరిపోయేది. అలా కాకుండా వళ్ళు పొగరులో చెయ్యిచేసుకున్నావు. ఇలాంటిది నాకు రెండోకేసు. నీకు బుద్ధిచెప్పడం కోసమే నేను నిన్ను తెచ్చాను—" అన్నాడు మదన్.

అతనిప్పుడు ఏంచేస్తాడోనని నాకు చాలా భయంగా ఉన్నది. అన్నింటికీ దేవుడి మీదనే భారంవేసి చూస్తున్నాను.

"నేను నీజోలికిరాను, ఇలాకూర్చుని చూస్తుంటాను. నాముందు నీవు నగ్నంగా నృత్యం చేయాలి-" అన్నాడు మదన్.

నాతల తిరిగిపోయింది. అతడి కోరికకు నాఊహలో రూపకల్పన జరిగింది. దానికే నాకెంతో జుగుప్స కలిగింది. అయితే అతన్ని రెచ్చగొట్టి లాభంలేదు. చెంపదెబ్బకొట్టి ఈగతి తెచ్చుకున్నాను. ఇప్పుడు రెచ్చగొట్టి ఇంకా...

అతన్ని వేడుకున్నాను.

"నువ్వు ఆడదానివి. మగవాడి గుండె కరిగించడానికి ఎన్ని ట్రిక్కులు వేయగలవో అన్నీవేసిచూడు. నిన్ను మన్నించడానికి ప్రయత్నిస్తాను-" అన్నాడు మదన్.

నేనతణ్ణి పొగిడాను. నా అహంకారాన్ని తిట్టాను. ఆఖరికి అతడికాళ్ళు పట్టుకుని వేడుకుందుకు కూడా సిద్ధపడ్డాను.

"లాభంలేదు..." అన్నాడు నడుస్తు

"ఒక్కసారికే- ఈ ఒక్కసారికే అందుకు ప్రతిఫలంగా పదివేలు కూడా ఇస్తాను..." మదన్.

నీకేపెంత అని నన్నడిగిన చెంపదెబ్బ తిన్న మదన్ మళ్ళీ ధైర్యంగా నాముందు అదేమాట అంటున్నాడు. ఈ సారి నేనతణ్ణి చెంప దెబ్బ కొట్టేస్థితిలో లేను. వెంటనే కాళ్ళమీద పడిపోయాను.

"లే... నా చేతిలో ఏముందో చూడు..." అన్నాడు మదన్.

లేచి చూసాను. అతడి చేతిలోని వస్తువును చూసి ఉలిక్కిపడ్డాను. అది హంటర్!

"ఆడు..." అన్నాడు మదన్.


ఆడాను అతను కోరిన విధంగా! నావళ్ళు సిగ్గుతో చచ్చిపోయింది. మనసు అవమానాగ్నిలో దహించుకుపోయింది. అయినా అతను కోరిన విధంగా ఆడాను.

నా ఆట ముగిసింది.

అతను వాచీ చూసుకుని-" ఈరోజు గురువారం. మళ్ళీ వచ్చే గురువారం ఇదే టైముకి కలుసుకుందాం. వారానికొక్కసారి మాత్రమే ఇలాగ! అదైనా నన్ను నీఅంతట నీవు లాలించే వరకూ..." అన్నాడు మదన్.

"అయితే జీవితమంతా ఇలాగేనా?" అన్నాను- ఈ జీవితంలో అతడి కోరిక తీరేది కాదని సూచిస్తూ.

మదన్ నవ్వాడు- "నువ్వు తెలివైనదానివి. తెలివైన వాళ్ళను ఎక్కువకాలం బాధించను నేను. అందువల్ల నాకూ ప్రమాదమే. సరిగ్గా ఆరునెలల్లో నేను విదేశాలు వెడతాను. అప్పటికి నీ నాట్య



ప్రదర్శన రజతోత్సవం పూర్తిచేసుకుంటుంది. ఆ తర్వాత నువ్వెవరో— నేనెవరో?"

"ఇది చాలా అన్యాయం-" అంటూ ఆక్రోశించాను.

"ఏమైనా నీవు అదృష్టవంతురాలివి. నళినని ఓ అమ్మాయి ఉంది. ఆమె ప్రతి శనివారం మధ్యాహ్నం నా దగ్గరకు వచ్చి ఇలాగే నాట్యం చేసి వెడుతుంది. ఆమె నన్ను నా స్నేహితుల మధ్య ఉండగా చెంపదెబ్బ కొట్టింది. అందువల్ల ఆమె నాట్యప్రదర్శన వాళ్ళందరి ముందూ జరుగుతున్నది. నువ్వు నన్ను ఒంటరిగా ఉండగా కొట్టాడినందుకే ఈ నాట్యం ఏకాంతంలో ఏర్పాటు చేయబడింది-"

"పాపం-ఎవరో ఆ నళిని-" అనుకున్నాను. నళిని గురించి వినగానే నాకు కొంత ఉపశాంతి కూడా కలిగింది. నేను కూడా జాలిపడవలసిన స్థితిలో ఉన్నదామె.

"నీ అదృష్టం ఇంకా గొప్పది... నో బ్లాక్‌మెయిలింగ్... నో ఫోటోస్... సింప్లీ... డ్యాన్స్... అంతే... అయితే ప్రతిరోజూ గురువారం నీ అంతటనీవే ఇక్కడికి వచ్చి సరిగ్గా టైముకి నేను అనకుండానే డ్యాన్సు చేసివెళ్ళిపోవాలి నీ అంతటనీవు ఉత్సాహం చూపలేదో- ఫలితం తీవ్రంగా ఉంటుంది. అంటే... ఫోటోస్... బ్లాక్‌మెయిలింగ్...వగైరా ...ఎగైరా..."

అక్కణ్ణించి పరుగెత్తి పారిపోవాలనిపించింది. కానీ నెమ్మదిగా నే వెళ్ళాను.

ఆ తర్వాత నుంచి విధిగా ప్రతిగురువారమూ వెడుతున్నాను. అతనుకోరిన విధంగా ఆడుతున్నాను. విశేషమేమిటంటే అతను దూరాన్నుంచే నన్ను చూసి వినో

దిస్తున్నాడు. కనీసం తాకనైనా తాకడం లేదు.

అప్పుడప్పుడు మాత్రం- "శీలానికి నీవిస్తున్న ప్రాధాన్యత చూస్తుంటే నాకు ముచ్చట వేస్తోంది. నువ్వు నిజంగా అసలు సిసలు శీలవతిని-" అని మెచ్చుకుంటూం డేవాడతను. ఆ పొగడ్తలు నాకు ఆనం దాన్ని కలిగించేవికావు.

అతడి ముందు నేనొక శిలనై పోయాను.

ఇప్పటికి నాలుగు వారాలు గడిచాయి. మళ్ళీ గురువారం వచ్చింది.

ం ం ం

"కొత్త చిక్కు వచ్చిపడిందమ్మా." అన్నారు నాన్నగారు.

"ఏమిటి నాన్నా!" అన్నాను.

"సీతారామయ్య అలాంటి డైమండ్స్ ఇంకా కావాలని నా ప్రాణం తీస్తున్నాడు" అన్నారు నాన్న.

"లేవని చెప్పలేకపోయారా?"

"చెప్పాను. కానీ సంపాదించి తీరా లంటున్నాడు..."

"ఎందుకుట?"

నాన్నగారు వివరించారు.


వజ్రాలు చూడగానే ఎక్కడివి అని అడిగాడు సీతారామయ్య. వ్యాపారం బాగున్న రోజుల్లో చవగ్గా కొన్నాననీ- ఇప్పుడు వాటిధర పెరిగిపోయిందనీ- కొన్నధరకే ఇచ్చి అప్పు చెల్లగొట్టుకుంటా ననీ నాన్న అన్నాడు. సీతారామయ్య తీసుకున్నాడు, రెండురోజులు పోయాక సీతారామయ్య నాన్నను పిలిచి-ఈ వజ్రా లెక్కడ దొరుకుతాయో చెప్పమన్నాడు. నాన్న చెప్పలేదు. మరో రోజాగి-" ఇవి నీకెవరిచ్చారో చెప్పు. చెప్పకపోతే నీకు ప్రమాదం. చాలామంది వజ్రాలకోసం నీవెంటబడే ప్రమాదముంది-" అని బెది రించాడు. నాన్న కేమీ చేయాలో తోచడం లేదు.

"మీరేమీ భయపడకండి. వజ్రాల గురించి ఎవరైనా అడిగితే నా పేరు చెప్పండి-" అన్నాను.

"నీ పేరా?" అన్నారు నాన్న భయంగా.

"ధైర్యంగా నాపేరు చెప్పండి నాన్నా-" అన్నాను.

నాకు తెలుసు. నాన్న ఎక్కువ ఆలో చించడు. వ్యాపారంలో దెబ్బతిన్నప్ప



ట్నించీ ఆయనను నామాట వేదవాక్కు.

ఆరోజు గురువారం.

కాలేజీకి వెళ్ళాను- కానీ బెంగంతా మధ్యాహ్నంగురించే!

మదన్ ముందు అలా నృత్యం చేస్తుంటే ఎన్నాళ్ళయినా నాకు అలవాటు కావడంలేదు. వాళ్ళంతా తేళ్ళు,జెర్రులూ పాకినట్లుంటుంది. ఆ తేళ్ళు, జెర్రులు మదన్ చూపులని నాకు తెలుసు. కానీ ఏం చేయగలను?

ఉదయం ఆఖరి క్లాసునడుస్తుండగా క్లాస్‌లోకి ఓ అమ్మాయి అడుగుపెట్టింది. ఆమె చాలా అందంగా ఉన్నది. చెప్పాలంటే నాకంటే అందంగా ఉన్నది.

విశేషమేమంటే ఆమె నాకోసం వచ్చింది.

నేను క్లాసులోంచి బయటకు వచ్చాను.

ఇద్దరం బయట వరండాలో జనం ఎవరూలేనిచోట ఓ మూలకు వెళ్ళాం.

"నేను బ్లూడైమండ్స్ కోసం వచ్చాను" అన్నదామె.

"అంటే?" అన్నాను ఆశ్చర్యంగా.

"మీరు రెండు బ్లూడైమండ్స్ తెచ్చి మీ నాన్నగారికిచ్చారు. ఆయన సీతా రామయ్యగారికిచ్చారు. అవి నేను చూశాను. అలాంటివి నాకింకో రెండు కావాలి"

"నాదగ్గర లేవు-"

"లేదనకూడదు. వాటికి మీకు కోరిన వెలఇస్తాను-" అన్నదామె.

"అయాంసారీ-" అన్నాను.

"నాకిప్పుడు సారీ చెబితే తర్వాత మీకు విచారిస్తారు-" అన్నదామె.

"అంటే?"

"నేను కోరితే ఏమైనా తెచ్చిఇస్తాడు నాన్న. నేను కోరినదివ్వని వారిని ఏమైనా చేస్తాడు నాన్న-" కటువుగా అన్నదామె.

ఆమె ఎవరో నాకు తెలియదు. కానీ

ఆమె మాటలు నాకు భయాన్ని కలుగజేశాయి. ఆమెను చూస్తుంటే బాగా డబ్బున్న దానిలా ఉంది. డబ్బున్న వాళ్ళు ఏమైనా చేయగలరన్న విషయం అనుభవ పూర్వకంగా నాకు తెలుసు.

"కానీ అవి నావద్దలేవు" అన్నాను.

"ఆ విషయం నేనూ ఊహించగలను. నీ అంతట నువ్వు మరికొన్ని సంపాదించినా సరే-లేదా ఎవరిదగ్గర దొరుకుతాయో చెప్పినాసరే."

బాగా ఆలోచించాను. జగదీష్ తన పేరు ఎవరికీ చెప్పవద్దని మరీ మరీ చెప్పాడు. అందుచేత ముందు అనుకున్న విధంగానే మదన్ పేరు చెప్పాలనుకున్నాను. మదన్ పేరు చెప్పవచ్చునన్న ధైర్యంలోనే నేను నాన్నకు ధైర్యం చెప్పాను.

మదన్ బాగా ఉన్నవాడు. తనమీద ఇటువంటి ఒత్తిడి ఎవరైనా తీసుకునివస్తే సహించడు, తగిన విధంగా బుద్ధి చెబుతాడు.

ఈ యువతి నాతో ప్రవర్తించినరీతిగా అతడితో ప్రవర్తిస్తే- ఏదో ఒక రోజున నాకులాగే నృత్యం చేయాల్సింటుంది.

"మదన్ తెలుసానీకు..." అన్నాను.

"ఏ మదన్?" అన్నదామె.

వివరించాను. ఆమెకు అర్థమయింది.

"అతను మీకు ఈ బ్లూడైమండ్స్ ఇచ్చాడా? నేను నమ్మను" అందామె.

"ఎందుకు నమ్మరు?"

"అతడు నీకు ఎందుకివ్వాలి?"

"మీరెవరికీ చెప్పనని మాటఇస్తే చెబుతాను-" అన్నాను.

ఆమె ముఖంలో కుతూహలం కనబడింది. చేయి ముందుకు చాపి- "ప్రామిస్..." అన్నది. నేనూ చేయి చాపాను. నా చేతిలో చేయివేసిందామె.

నేను ఆలోచిస్తున్నాను. ఈమెకు ఆ వజ్రాల మీదనే ఆసక్తి. నా వ్యక్తిగత జీవితాన్నంతగా పట్టించుకోదు. అందు ఈమె నన్ను కులట అనుకున్నా నాకు నష్టంలేదు. ఒక పురుషుడి ముందు అలా నృత్యం చేయగలిగిన నేను- ఒక స్త్రీ మనసులో కులటగా నిలచినా తప్పుకాదు.

"చెప్పండి-" అన్నదామె.


నేనామె చేతినివదలి-" మదన్ నా వెంట బడ్డాడు. సీతారామయ్య మా నాన్న వెంటబడ్డాడు. అప్పుడు నేను మదన్‌కు లొంగిపోయాను. ప్రతిఫలంగా అతను నాకు ఆ రెండు వజ్రాలూ ఇచ్చాడు..." అన్నాను.

"ఇన్‌క్రెడిబుల్ లై!" అన్నదామె.

"మీరు నమ్మండి- నమ్మకపోండి- అప్పట్నించీ మేమిద్దరం ప్రతి గురువారమూ కలుసుకుంటున్నాము. ఈరోజు గురువారం. నేనతడికి రెండు గంటలకు ఫోన్‌చేస్తాను. నేను చెప్పినచోటికి అతడు కారు పంపిస్తారు. ఇంతకు మించి ఇంకే వివరాలూ మీకు చెప్పలేను. చెప్పను..." అన్నాను.

ఆమె ఆశ్చర్యంగా నావంక చూసి "మిమ్మల్ని చూస్తుంటే మీ మాటలు నమ్మబుద్ధి కావడంలేదు.ఎంతో అందంగా ఉన్న మీరు ఈ విధంగా దిగజారిపోయారంటే...?"అని అర్థోక్తితో ఆగిపోయింది.

"అందం ఆడదానికి వరం అనినేనూ



ఒప్పుకుంటాను. కానీ అందమైన ఆడదానికి పేదరికం ఒక శాపం—" అన్నాను.

"అంటే?" అన్నదామె.

"ప్రతి గురువారమూ మధ్యాహ్నం వచ్చేసరికి నేనింకా ఎందుకు బ్రతికి ఉన్నానూ అన్న ఏహ్యాభావం. నాకు నాపైన కలుగుతుంది!" అన్నాను.

ఆమె నా వంక జాలిగా చూసి — "ఇప్పుడు మిమ్మల్ని చూస్తుంటే- మీరు నిజంగా నిజమే చెబుతున్నారు అనిపిస్తోంది—" అన్నది.

o o o

ఆరోజు శనివారం. కాలేజీలో మధ్యాహ్నం క్లాసులు లేవు. నేను ఇంటికి నడిచి వెడుతున్నాను.

"హలో!" అంటూ ఎవరో నన్ను పలకరించారు.

ఎదురుగా ఒక అపరిచిత యువతి. గతంలో ఆమె నెన్నడూ చూసిన గుర్తు లేదు. మనిషి మాత్రం చాలా అందంగానూ ఆకర్షణీయంగానూ ఉన్నది.

నేను ప్రశ్నార్థకంగా ఆమెను చూశాను.

"ఇలా చనువుగా పలకరిస్తున్నానని అన్యథా భావించకు. నామనసిప్పుడు ఉత్సాహంతో పొంగి పోతున్నది. చిన్న ఐస్‌క్రీం పార్టీ. నాకు కాస్త కంపెనీ కావాలి. నువ్వు వస్తావా? వస్తారా అనడిగాను అదా అనికాను అని చెప్పకూడదు" అన్నదామె.

ఆమె మాటయినా అర్థం కాలేదు. ఆమె నా రెక్క పుచ్చుకుని నాదారి మళ్ళించింది.

మోసపోవడం లేదుగా అని ఒక మూల భయపడుతున్నా ఆమెను ప్రతిఘటించలేక పోయాను.

ఇద్దరం ఐస్‌క్రీం బార్లోకి వెళ్ళాం. ఆమెనన్ను బాగా బలవంత పెట్టింది.

సుమారు పాతిక రూపాయలు ఖర్చు చేసింది.

బయటకు వచ్చేక– "నా ఉత్సాహం ఎందుకో ఊహించగలవా?" అనడిగింది.

తల అడ్డంగా ఊపాను.

"నేను నిన్ను చాలా శ్రద్ధగా గమనిస్తుంటాను. ప్రతి గురువారం మధ్యాహ్నం నువ్వేం చేస్తుంటావో నాకు తెలుసు..." అన్నదామె.

ఉలిక్కిపడ్డాను. ఈమె బ్లాక్‌మెయిలరా? ఈ విషయం చెప్పి నన్ను భయపెడుతోందా? అయితే నన్ను బ్లాక్‌మెయిల్ చేసి ఏమిసాధిస్తుందీమె? నావద్ద డబ్బులేదు– ఏ స్మగ్లింగ్ వ్యవహారాలకైనా ఉపయోగించుకుంటే మాత్రం...

"నీ మాటలు నాకర్థం కావడంలేదు" అన్నాను.

"అలా నటించకు. వచ్చే గురువారం నుంచి నీవు మధ్యాహ్నాలు కూడా కాలేజీలో క్లాసులు అటెండ్ కావచ్చు-"అన్నదామె.

అప్రయత్నంగా - "ఎందుకని?" అన్నాను.

"ఈరోజు శనివారం. మధ్యాహ్నమైనా నేను నీతోనే ఉన్నాను. అందుకని"

నాకేదో అనుమానం వచ్చి "మీ పేరు?" అన్నాను.

"నళిని–"అన్నదామె.

వెంటనే గుర్తుకు వచ్చింది నాకు. ఈ నళినినే నేను నాకంటే దురదృష్టవంతురాలని అనుకున్నది.

ఇద్దరం వెంటనే పక్క పార్కు కెళ్ళాం.

నళిని అప్పుడు ఉన్నట్లుండి కాసేపు ఏడ్చింది. ఆమె ఏడుపు చూస్తుంటే నాకూ ఏడుపు వచ్చింది.

నళిని కళ్ళు తుడుచుకుని– "మదన్ తో కలిపి వాళ్లు మొత్తం అయిదుగురు. కేరింతలు కొడుతూ, చప్పట్లు కొడుతూ- చూపులతోటీ, మాటలతోటీ మాత్రమే అసభ్యతను వ్యక్తపరుస్తు నన్ను జీవచ్ఛవాన్ని చేశారు. నా అసహాయతే ఈరోజు ఉత్సాహానికి దారి తీసింది-" అన్నది.

"ఏం జరిగింది?" అన్నాను.

మదన్ హత్యచేయ బడ్డాడు. ఎవరో వాణ్ణివాడి ప్రవృత్తికి తగినట్లే క్రూరంగా హింసించి చంపారు-" అన్నది నళిని.

"మదన్ హత్య చేయబడ్డాడా?" నా గొంతులో ఆనందంతో బాటు భయం కూడా ధ్వనించింది-" ఎవరతన్ని చంపి ఉంటారు?"

"వాడికో ప్రియురాలుంది. వీడి వెధప బుద్ధులు ఆమెకు తెలియవు. తెలిస్తే ప్రాణాలు తీస్తుందని భయపడే వాడు. ఆమెకు వీడివ్యవహారం తెలిసే ఉంటుంది. గొప్పంటి వాళ్ళకథలిలాగే ఉంటాయిలే" అన్నది నళిని.


నాదృష్టిలో బ్లూడైమండ్స్ గురించి నన్నడిగిన అమ్మాయిమెదిలింది. ఆమె మదన్ ప్రియురాలా? నాకథ తెలుసుకుని అతన్ని చంపించిందా?


కానీ మరో విషయం నన్నాశ్చర్యపరుస్తున్నది. ఆ బ్లూడైమండ్స్ తానిచ్చిన విషయం ఎవరికీ చెప్పవద్దనీ, అలా చెబితే తనకు ప్రమాదమనీ జగదీష్ అన్నాడు. ప్రమాదమంటే మరీ ఇంత భయంకరమైనదా?

ఇంధనపు ఖర్చును 25% తగ్గించే
కిరోసిన్ స్టవ్
నూతన్

నూతన్ లార్జ్

నూతన్





మీరిప్పుడు నూతన్ స్టవ్ కొని ఇంధనం పొదుపు చేసుకోవచ్చు. మీరిప్పటి వరకు నెలకు 12 లీటర్ల కిరోసిన్ వాడుతున్నవారైతే, నూతన్ స్టవ్‌తో మీకు కేవలం 9 లీటర్లు సరిపోతుంది.

మీరు కొంటున్న నూతన్ స్టవ్ అసలైనదే అని నిర్ధారించుకోడానికి, అధికృత డీలరు వద్ద మాత్రమే దాన్ని కొనండి.



మామూలు స్టవ్‌లకు కావలసిన కిరోసిన్



నూతన్ స్టవ్‌కు కావలసిన కిరోసిన్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

ఇండియన్ ఆయిల్
శక్తిని పొదుపుచేసే సంకల్పాలకు పుట్టిల్లు.

HTB-IOC-

తయారు చేయువారు:
సత్య జ్వాల ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్
18-B 'కల్పన', నంజీవరెడ్డి నగర్,
హైదరాబాదు-500 038.

దొరుకు చోట్లు:
నిర్ణీత పెట్రోలు పంపులు, ఆయిల్ కంపెనీల కిరోసిన్ డీలర్లు, జాతీయ వినియోగదారుల సహకార సమాఖ్య యొక్క దుకాణములు కొన్నిటి వద్ద.

ఓయ్

ఈ దేశంలో సగంమంది
సగంచచ్చిన ఈగల్లా బతుకు
తున్నారు.
మొహం అటుతిప్పి-రాజకీయ
రాబందుతో కలబడు!
పిచ్చెక్కిన ఎద్దులా రాజకీయం
నా పంటని నాశనం చేసింది.
నా రొమ్ములో విశ్వాసంలా
పొగిలలు నేలరాలిపోతున్నాయి!!

సింధీ మూలం : అంకూజ్
అనువాదం : పమ్మి.

ఇంతకీ మదన్ బ్లూడైమండ్స్ కారణంగా మరణించాడా లేక అతడి ప్రియురాలు అతణ్ణి హత్య చేయించిందా?

నేను నళినివద్ద సెలవు తీసుకున్నాను ఇద్దరం ఒకే గూటి పక్షులం కావడంవల్ల పరస్పరం ఓదార్చుకొని మంచి స్నేహానికి కూడా పునాదులు వేసుకున్నాం.

ం ం ం

నేనూ, జగదీష్ పార్కులో కూర్చున్నాం.

"నాలుగు రోజులుగా నువ్వూళ్లోలేవు" అన్నాడు.

"అవును— నాజీవితం దినదినగండం" అన్నాడు జగదీష్.

"ఎందుకని?"

"అందుకు కారణం ఆ బ్లూడైమండ్స్. నన్ను ఎక్కువగా వివరాలు మాత్రం అడుక్కు-" అన్నాడు జగదీష్.

"నావల్ల ఓ చిన్న పొరపాటు జరిగింది. అందులోని తప్పొప్పులు నువ్వే నాకు చెప్పాలి. కానీ ఈ పొరపాటు తప్పనిసరి అయిందు—" అన్నాను.

"చెప్పు-" అన్నాడు జగదీష్ కుతూహలంగా.

"బ్లూడైమండ్స్ విషయంలో ఎవరో ఒకరి పేరు చెప్పడం తప్పనిసరి అయింది. అప్పుడు నేను మదన్ పేరు చెప్పాను-" అన్నాను.

"మదన్- వాడెవడు?" అన్నాడు జగదీష్ ఉలిక్కిపడి.

నన్ను వెంటబడి వేధిస్తున్న ఓలక్షాధికారి బిడ్డ అని చెప్పాను. కానీ పూర్తి నిజం చెప్పలేదు.

"అయితే- మంచిపనే చేశావు..." అన్నాడు జగదీష్.

"కానీ... ఆ మదన్ ఘోరంగా హత్య చేయబడ్డాడు-" అన్నాను ఏడుపు కంఠంతో. నిజానికి నాకు ఏడుపు రావడంలేదు. కానీ ఒకసున్నితపు హృదయురాలిగా నేను ఏడ్వకపోతే బాగుండదు. జగదీష్‌కి మా ఇద్దరి కథ- మొత్తం తెలియదుగా!

"వ్వాట్!" అన్నాడు జగదీష్.

ఒక్కనిమిషం అతడలా నోరుతెరిచి ఉండిపోయాడు. తరువాత ఉత్సాహంగా ఓపెద్ద కేక పెట్టి చటుక్కున నన్ను బలంగా కౌగిలించుకున్నాడు. అంతటితో ఆగలేదు. తనులేచి నిలబడి నన్ను గాలిలోకి ఎత్తాడు.

నేను రకరకాల అవస్థలకు గురయ్యాను.

Koduri Kausalya Devi Novels

ప్రకటన

సౌభాగ్యలత ముద్రణ హక్కు :

పసుపుతాడు
అనామిక
హైందవి
ఉషస్సు
సత్యం శివం సుందరం
నందనవనం
శిలలు-శిల్పాలు
పూజారిణి
జనరంజని
విద్యు
చెట్టు-ఛాయ
భాగ్యచక్రం
దిక్చక్రం
కల్పవృక్షం
కల్పన
చక్రభ్రమణం
శాంతినికేతన్
శంఖుతీర్థం
సూర్యముఖి
ఐదనిక
దివ్యదీపావళి
చక్రనేమి
చక్రవాకం
కళ్యాణమందిర్
ధర్మచక్రం
ప్రేమనగర్
అనిర్వచనీయం
పెళ్ళి ఎవరికి
తీయనిబాధ
శోభకృతు

నవలల పునర్ముద్రణా హక్కులు కావలసినవారు నన్ను స్వయముగా సంప్రదించి పొందవచ్చును.

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి
ప్రకాష్‌నగర్, రాజమండ్రి.

"నా ఉత్సాహానికి కారణం తెలిస్తే నువ్వూ అలాగే ప్రవర్తిస్తావు..." అన్నాడతను. నేనువింటున్నాను.

అనుకోకుండా జగదీష్‌కీ, అతడి స్నేహితుడికీ ఓ బ్రీఫ్‌కేసు దొరికింది. అందులో ఉన్నాయి బ్లూడైమండ్స్. మొత్తం అరవై ఉన్నాయవి. అందులో రెండింటిని జగదీష్ స్నేహితుడు ఓ ధనవంతుడికి అమ్మాడు. రెండు రోజుల తర్వాత ఆధనవంతుడు జగదీష్ స్నేహితుడిని ఇంటికి పిలిచాడు. ఆ తర్వాత ఒకరోజున జగదీష్‌కు ఫోన్‌వచ్చింది- "బ్లూడైమండ్స్ నకిలీవి. వాటితో నగల వర్తకుల్నికూడా మోసగించవచ్చు. ఏవోకొన్ని ఆధునిక పరికరాలున్న వారుతప్ప అవి నకిలీవని తెలుసుకోలేరు. ఈ బ్లూడైమండ్స్ సాయంతో ఒకడు ఇప్పటికి ఆ నగరంలోని పదిమంది పెద్దల్ని మోసగించాడు. వాడి కోసం ఆ పదిమందీ ఒక్కటై అన్వేషిస్తున్నారు. నేనీ వజ్రాలు తీసుకొని వెళ్ళాను గదా- నన్ను నిర్బంధించారు. నేను నీ పేరు చెప్పలేదు. ఎలాగో నిర్బంధం నుంచి తప్పించుకున్నాను. నా ప్రాణం ప్రమాదంలో ఉంది. నువ్వూ తగిన జాగ్రత్తతో ఉండు-"

అది జగదీష్ స్నేహితుడు చేసిన ఫోను. ఆమర్నాడు అతడి శవం రోడ్డు మీద దొరికింది.

జగదీష్ చురుకయిన వాడు. అతడు జరిగిందానికి భయపడలేదు. బ్లూడైమండ్స్ ఉపయోగించుకోవాలనే అతడు నిర్ణయించుకుని ఊళ్ళన్నీ తిరిగి మారువేషాల్లో చాలావరకు బ్లూడైమండ్స్‌ను అమ్మేశాడు. బోలెడు డబ్బు సంపాదించాడు.

అయితే బ్లూడైమండ్స్ అమ్ముతున్న వ్యక్తికోసం వేట ప్రారంభమయింది. ఆవేట నానాటికి తీవ్రతరమవుతున్నదనీ- తనచుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నదనీ జగదీష్‌కి తెలుసు. ఈ ఉచ్చునుంచి ఎలా బయటపడాలాఅని అతడు చూస్తున్నాడు.

సమస్య అనుకోకుండా నా ద్వారా తీరిపోయింది.

జరిగిందేమిటంటే ఈ ఊరికి వజ్రాల నిపుణుడు ఒక్కడే వున్నాడు. సీతారామయ్య ఆయన వద్దకు వెడతాడని జగదీష్ అనుకోలే కాని వెళ్ళాడు. వెంటనే బ్లూడైమండ్స్‌కై వేట ప్రారంభమయింది.

"పూర్వం వంట చేశాక ముందు పిల్లలచేత తినిపించేవారు. తర్వాత రాజుకు ప్రమాదం లేకుండా- నేను అంతే చేశాను. నీ పేరు చెపితే ప్రమాదమన్నావు. అదెలాంటి ప్రమాదమో తెలుసుకునేందుకు మదన్ పేరు చెప్పాను. పులిలా తిరిగేవాడు. చివరకి పిల్లిలా ఉపయోగపడ్డాడు. ఆపిల్లిని ఉపయోగించుకొని నా రాజును దక్కించుకోగలిగాను-" అన్నాను.

"ఇంక మీదట ఏ అడ్వెంచర్సూ చేయను- నీతో రొమాంటిక్ అడ్వెంచర్స్ తప్ప-" అన్నాడు జగదీష్ నావంక కొంటెగా చూస్తూ. ✱


యర్రంశెట్టి శాయి
హాస్యమరాలజీ… 13
URGENT
CHANDRA
క్రికెట్!
క్రికెట్!!

'సార్! ఆఫీసరుగారు పిలుస్తున్నారు!' ప్యూన్ తాపీగా వచ్చి చెప్పాడు. వెంటనే ఆయన రూమ్‌లోకి పరుగెత్తాను. ఆయన న్యూస్ పేపర్లో స్పోర్ట్స్ కాలమ్ చదువు తున్నాడు.

"రాక్షస్ అండ్ రాక్షస్ కంపెనీ ఫైలు రెడీ అయిందా?"

"ఇంకా లేదండీ! నోట్ రాస్తు న్నాను—"

"త్వరగా కానీ!... అరె! వెస్టిండీస్ వస్తున్నారే!" హుషారుగా అన్నాడతను.

నేను వెనక్కి తిరిగి చూచాను- ఎవ రొస్తున్నారా అని.

"ఎవరూ లేరు కదండీ!"

ఆయన చిరాగ్గా నావేపు చూశాడు.

"ఏమిటెవరూ లేరు?"

"అదే! ఎవరో వస్తున్నారని అంటు న్నారు కదా!"

"నేననేది వెస్టిండీస్ సంగతయ్యా! ఇదేం! వచ్చేవారం నుంచే టెస్ట్ మొదలవు తుంది!"

నాకింకా అయోమయం అయి పోయింది. ఆయన మాటలే మాత్రం అర్థం కావడం లేదు. అయినా ఇంకా తెలీనట్లు మాట్లాడితే బావుండదని

"ఓహో! మీరనేది వెస్టిండీస్ సంగతా! అవునండీ! అవును!" అన్నానుతడ బడుతూ.

"లాయిడ్ స్టేట్‌మెంట్ చూశావా?"


నాకు మళ్ళీ అర్థం కాలేదు. మా ఆఫీ స్‌కి సంబంధించిన 'యాన్యువల్ స్టేట్ మెంట్' మాత్రం నేను తయారుచేస్తుం టాను కానీ మరి ఈ లాయిడ్ స్టేట్‌మెంటే మిటో... "స్టేట్‌మెంట్ మొన్నే హెడ్డా ఫీస్‌కి పంపించాం కదండీ!" ఆయన మళ్ళీ చిరాగ్గా నావేపు చూశాడు.

"నేననేది లాయిడ్ స్టేట్‌మెంటయ్యా! లాయిడ్ స్టేట్‌మెంటిచ్చాడు."

"ఏమోసార్! నాకు మాత్రం ఇవ్వ లేదు. ఒకవేళ హెడ్‌క్లర్క్ గారికిచ్చా డేమో కనుక్కుంటాను!"

"యూ కెన్‌గో! నీకు క్రికెట్ గురించి ఏమీ తెలిసినట్లు లేదు!" అన్నాడాయన నన్నో వింతజంతువుని చూసినట్లుచూస్తూ. నా గుండెల్లో రాయిపడింది. ఎందుకంటే నాకు క్రికెట్ ఆటగురించి అస్సలుతెలీదు. నేను స్కూలు ఫైనల్ వరకూ చదివిన మా క్లైకలూర్లో ఎవ్వరూ క్రికెట్ ఆడే వారుకాదు. దాన్ని గురించి మాట్లాడేవారు కాదు. క్రికెట్ అంటే అటూఇటూమూడు మూడు కర్రలు పాతటం, ఒకడు రాయి లాంటి బంతితో దాన్ని పడగొట్ట బోతూంటే ఇంకోడు బాట్ తీసుకుని, ఆ కర్రల్ని రక్షించడం- అని నా ఉద్దేశ్యం! ఇటీవల పాకిస్తాన్‌తో మనాళ్ళు క్రికెట్ ఆడినప్పుడు మాత్రం నేను నిజంగా నర కం అనుభవించాను. ఆఫీస్‌లోనూ, బయటా, ఇంటిచుట్టూ ఎక్కడ చూసినా క్రికెట్ గురించి మాటలే! వాళ్ళందరి మధ్యా నేను 'సహారా' ఎడారిలో ఉన్నట్టు ఫీలవుతూండేవాడిని!

అంచేత టెస్ట్‌మాచ్ జరిగినన్ని రోజులూ శెలవుపెట్టేసే వాడిని.



"అబ్బ! ఇక మాచీలు తలే అద్భుతంగా ఎంజాయ్ చేయవచ్చు" అన్నాడు రెడ్డి లంచ్ టైమ్‌లో నావంక చూస్తూ

"అవునవును! వండర్‌ఫుల్‌గా ఉంటుంది!" అన్నాను.

ఆ రోజంతా క్రికెట్ మాచీ గురించిన చర్చలతోనే గడచిపోయింది. ఈ దారుణమయిన వాతావరణంలో నేను వర్జి వాజమ్మలా కనిపించకుండా ఉండాలంటే నేనూ క్రికెట్ గురించి వీలయినంత త్వరగా తెలుసుకుని ఫాలో అయిపోవాలని నిర్ణయించుకున్నాను. వెంటనే రంగంలోకి దూకి న్యూస్ పేపర్లలో క్రికెట్ వార్తలు చదవడం మొదలెట్టాను. క్రికెట్ కామెంటరీ వినడానికని ఓ పాకెట్ ట్రాన్సిస్టర్ కొన్నాను.

"మార్షల్, హోల్డింగ్స్ తుక్కు తేపేస్తారు ఈసారి!" అన్నాడెవరో కుర్రాడు బస్‌స్టాండ్‌లో.

ఆమాట జాగ్రత్తగా గుర్తు పెట్టుకున్నాను.

ఆతరువాతి వారం టెస్ట్‌మాచ్ స్టార్టయిపోయింది. ట్రాన్సిస్టర్ అందరిలాగ చెవి దగ్గర పెట్టుకుని ఆఫీస్‌కి బయల్దేరాను. ఎంతసేపు విన్నా హోరున జనం గొడవ తప్పితే ఇంకేమీ వినిపించలేదు.

ఒకతను పరుగుతో నాదగ్గర కొచ్చాడు.

"టాస్ ఎవరుగెల్చారు?" అడిగాడు ఆత్రుతగా

"టాసా?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును!"

ఏదొకటి చెప్పాలి గనుక 'వెస్టిండీస్' అన్నాను.

"బాటింగెవరు చేస్తున్నారు?"

నాకు తెలీదు అని చెప్పటం నామోషీ అనిపించి అతన్ని వదిలించు కోడానికని "వెస్టిండీస్" అన్నాను.

"ఇప్పుడు ఎవరాడుతున్నారు?"

"నాకు వెస్టిండీస్ తాలూకు పేరు ఒకటే ఒక్కటి గుర్తుంది. ఆ రోజు బస్ స్టాండ్ దగ్గర విని గుర్తుపెట్టుకొన్నాను.

"మార్షల్ హోల్డింగ్స్! తుక్కుగ్గొట్టే స్తున్నారు!" అన్నాను.

"అప్పుడే వాళ్ళవరకూ అవుటయి పోయారా?" నమ్మలేనట్లు అడిగాడతను

ఎక్కడో ఏదో తప్పు చెప్పిఉంటా నని అనుమానం కలిగింది గాని, ఇప్పు డిక చేయగలిగిందేమీ లేదు. ముందుకు దూసుకుపోవడమే.

"అవును!" అన్నాను.

"స్కోరెంత?"

"మూప్పై అరు!" నోటి కొచ్చింది చెప్పేశాను.

"అరెబాప్రే!" అతను అదిరిపడ్డాడు.

"ఎన్ని వికెట్లు పడినయ్?"

"షధ్నాలుగు!"

అతను ఉలిక్కిపడి నెమ్మదిగా కాసేపు వెనక్కునడిచి, అక్కడి నుంచి హఠా త్తుగా, తిరిగి రాకెట్ లా దూసుకు పోయాడు.

ఆఫీస్‌లో కూర్చుని ట్రాన్సిస్టర్ టేబుల్ మీదే ఉంచి వాల్యూమ్ తగ్గిం చాను. విమల ఆశ్చర్యంగా నా వేపు చూస్తోంది.

అంతకుముందు పాకిస్తాన్ తో మనాళ్లు ఆడేప్పుడు ఒకటి రెండుసార్లు క్రికెట్ గురించి నాతో మాట్లాడి- నాకేమీ తెలీదని తెల్సుకుని-నన్ను అడవి మని షిలా ట్రీట్ చేయడం మొదలు పెట్టింది.

హఠాత్తుగా ట్రాన్సిస్టర్‌లో పెద్ద ఎత్తున కేకలు, గొడవ ఎక్కువయి పోయినయ్.

"ఏమిటి, వికెట్ పడిందా?" ఆదు ర్దాగా నా దగరకొచ్చి అడిగిందామె.

"అవును!" అన్నాను ఇంకేమనాలో తెలీక.

"ఎవరవుటయ్యారు?"

ఇండియన్ ఆటగాళ్ళల్లో నాకు మూడే పేర్లుతెలుసు.

గవాస్కర్, కపిల్‌దేవ్,కిర్మానీ!

"గవాస్కర్!" అని చెప్పానామెకి.

చుట్టు పక్కనున్న వాళ్ళందరూ ఘొల్లుమన్నారు.

"బౌలింగ్ చేసేది ఇండియాయే కదా! గవాస్కర్ అవుటయ్యాడంటా రేమిటి?" అడిగిందామె నవ్వాపుతుంటూ.

"సారీ! సరిగ్గా విన్లేదు! కపిల్‌దేవ్ అవుటయ్యాడు."


ఆమె మాట్లాడకుండా తన సీట్ కెళ్ళి కూర్చుంది.

ఆఫీసర్ దగ్గర్నుంచీ కబురొచ్చింది. లోపల అప్పటికే రామకృష్ణ ఉన్నాడు.

"దేనికిప్పుడు లీవు? టి.వి.లో క్రికెట్ మాచ్ చూట్టానికి కదూ?"

కోపంగా అడిగాడు ఆఫీసరతనిని.

"అబ్బే-కాదండీ మా అమ్మమ్మ చనిపోయింది!"



"వ్వాట్? మీ అమ్మమ్మ చని పోయిందా?"

"అవునండి!"

"మరి పాకిస్తాన్‌తో టెస్ట్‌మాచ్ జరి గేప్పుడు కూడా మీ అమ్మమ్మ చని పోయిందని లీవ్ తీసుకున్నావ్‌గా?"

"అదా! అదీ.. అదీ.... అది నిజమే నండీ! మా అమ్మమ్మ అప్పుడే చనిపో యింది. ఆ కారణంగా మా తాతయ్య ఇప్పుడు మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నా డండీ! అందుకని సెలవు కావాలా ర్! సొంత తాతయ్య పెళ్ళికి నేను వెళ్ళక పోతే ఏం బావుంటుంది?"

ఆఫీసర్ చిరాకుగా చూసి "ఆల్ రైట్-గో" అన్నాడు ఈసడింపుగా.

రామకృష్ణ ఆనందంగా వెళ్ళిపో యాడు.

"ఫైలు రడీ అయిందా?" అడిగాడు ఆఫీసరు.

"ఇంకో అరగంట పడుతుందండి!"

"కపిల్ ఎన్ని ఓవర్స్ చేశాడు?" అడిగారాయన.

"పదకొండండి!" ఠక్కున నోటికొచ్చింది చెప్పేశాను.

"మెయిడిన్స్ ఎన్ని?"

"ఇరవై మూడండి!"

"యూ కెన్ గో-" మండిపడుతూ అన్నాడాయన. ఆయన కంత కోపం ఎందుకొచ్చిందో నాకెంత ఆలోచించినా అర్ధం కాలేదు.

ఆ తరువాత రెండు రోజులు సెలవు పెట్టి ఇల్లు కదలకుండా కూర్చుని కామెంటరీ విన్నాక నాకు చాలా విష యాలు తెల్సినయ్. తీరా ఆ మర్నాడు

ట్రాన్సిస్టర్ ఆన్ చేస్తే ఎక్కడా కామెంటరీ రావటంలేదు. వెంటనే అది నాకు అమ్మినవాటి షాపుకు పరుగెత్తాను.

"వారం క్రితం మీ దగ్గర కొన్న ట్రాన్సిస్టర్ చెడి పోయిందయ్యా!" అన్నాను దబాయింపుగా.

అతను పరీక్షించి "బాగానే వుంది కదండీ!" అన్నాడు ఆశ్చర్యంగా.

"బాగుంటే మరి కామెంటరీ ఎక్కడా రాదేం?"

అతను నవ్వాడు "ఇవాళ రెస్ట్ కదండీ! మర్చి పోయినట్టున్నారు."

నేనో వాజమ్మనని అతను అనుకో గల ప్రమాదం ఉంది గనుక క్రికెట్ గురించి నాకు ఎంతో తెలుసునని కొంచెం ఓవరాక్షన్ చేస్తేగాని లాభం లేదనిపించింది

"ఓ అయామ్ సారీ! పూర్తిగామర్చి పోయాను ఇవాళ వెస్టిండీస్‌కి రెస్ట్‌డే కదూ?"

అతను ఈ సారి జాలిగా నవ్వాడు "క్రికెట్ ఈజ గేమ్" అని ఓ పుస్తకం ఉందండీ! చాలా చక్కగా రాశారా పుస్తకం! అది చదువుతే మొత్తం క్రికెట్టంతా తెలిసిపోతుంది." అన్నాడు.

నేనింక అక్కడ ఉండడం వల్ల నా పరువుకి ఎక్కువ హాని జరిగే అవకాశం వుందని ఇంటికొచ్చేశాను.

మర్నాడు పొద్దున్నే మా అమ్మమ్మ హడావుడిగా వచ్చినన్ను నిద్రనుండి లేవగొట్టేసింది.

"ఏమిటి? ఏం జరిగింది?" అన్నాను కంగారుగా.

"కొంప మునిగిందిరా నాయనా! వద్దురాఅంటే మన నూకలపాలెం బంధువులతో పోట్లాడావ్! ఇప్పుడు చూడు వాళ్లేంచేశారో. మనకి చేతబడి చేశారు!"

నేను అదిరిపడి లేచి నిలబడ్డాను.

"చే..చే.. చేతబడా?"

"అవును, రా! బయట చూడు మన తలుపుకి..."

పరుగుతో బయటకెళ్లి చూశాను.

తలుపుమీద ఎర్రరంగుతో ముగ్గు గీతలు గీసిఉన్నాయ్.

"అలాగే చూస్తావేంరా! వెళ్లిమంత్రాలేసే వాడి నెవర్నయినాతీసుకురాత్వరగా లేపోతే ప్రాణాలు పోతాయ్."

మా గొడవకి చుట్టుపక్కల పిల్లలు పోగయ్యారు.

"అది చేతబడి కాదంకుల్! వికెట్స్ మీ తలుపుమీద గీశాం మేమే! నిన్న సెలవుకదా! క్రికెట్ ఆడాం ఇక్కడ!"


నాకు పోయినప్రాణం తిరిగివచ్చింది.

ఆ రోజు మా ఆఫీసర్ చాలా సరదా మూడ్‌లో ఉన్నాడు.

నేను ఫైలు తీసుకెళ్ళగానే నోట్ చదవకుండా సంతకం పెట్టేశాడు.

"చూశావా మనాళ్లు బ్రహ్మాండంగా ఆడేస్తున్నారు!" అన్నాడు ఆనందంగా.

"అవునండీ దుమ్ము దులిపేస్తున్నారు!" అన్నాను రెడ్డిమాటలు గుర్తు తెచ్చుకుని.



అప్పుడే ఆయన టేబుల్ మీదున్న ట్రాన్సిస్టర్‌లో శబ్దం పెరిగిపోయింది.

ఆఫీసర్ అదిరిపడి ఎగిరి నాకు షేక్ హాండిచ్చాడు.

"కపిల్- సిక్సర్ కొట్టాడు. బ్రిలియంట్ షాట్-సూపర్బ్!"

హి ఈజే నేచురల్ ప్లేయర్! ఒండర్ ఫుల్...."

"అవున్సార్! నేచురల్ ప్లేర్!"

"అన్నట్లు నీ ఇంక్రిమెంట్ ఆగిపోయిందన్నావ్ కదూ?"

"అవునండీ!"

"వెంటనే ఒక అప్పీల్‌రాసి పుటప్ చేయండి! నేను రికమండ్‌చేసి హెడ్డాఫీస్‌కి పంపిస్తాను. నాలుగురోజుల్లో మీ ఇంక్రిమెంట్ మి కొచ్చేస్తుంది.."

నేను సంతోషంతో పొంగిపోయాను. ఇంక్రిమెంటంటే షుమారు అన్నీ కలసి వందరూపాయల జీతం పెరుగుతుంది!

"అలాగేసార్! ఇప్పుడే తెస్తాను-" అంటూ పరుగెత్తికెళ్ళి త్వరత్వరగా టైప్‌చేసి తీసుకెళ్ళి కాగితం ఆయన ముందుంచాను. ఆయన సంతకం పెట్టబోతుండగా మళ్ళీ ట్రాన్సిస్టర్ గట్టిగా మోతెక్కిపోయింది.

ఆఫీసర్ చెవి దాని దగ్గర పెట్టి విన్నాడు. తక్కున ట్రాన్సిస్టర్ ఆఫ్ అయిపోయింది.

"అవుట్!" అన్నాడు ముఖం కోపంగా పెట్టి.

"ఏముయిందిసార్!"

"కపిల్‌దేవ్ అవుట్!" ఇంకా కోపంగా అన్నాడాయన!

"అలాగా! పాపం! వండర్‌ఫుల్ ప్లేయర్ సార్! నేచురల్ ప్లేయర్!" ఆయనను సముదాయించాలని అన్నాను.

"డోంట్ టాక్!" అరచాడాయన. "కపిల్‌దేవ్ ఆట చేతగాని వాజమ్మ! ఫ్లూక్ ప్లేయర్! హోప్‌లెస్ ప్లేయర్! ఇర్రెస్పాన్సిబుల్ క్రీచర్!"

"అర్జంటుగా నేనూ ప్లేట్ మార్చక పోతే ప్రమాదం తప్పదనిపించిందినాకు.

"అవున్సార్! కపిల్‌దేవ్‌ని అసలు ఎవరు సెలక్ట్ చేశారో నాకు తెలీటం లేదు! అస్సలు ఆట రాదు!"

"ఎప్పట్నుంచో చూస్తున్నాను! హి ఈజ్ అన్‌ఫిట్!" అన్నాడాయన.

"నా చిన్నప్పట్నుంచీ కనిపెడుతున్నాను! ఇలాగే హోప్‌లెస్‌గా ఆడుతున్నాడు సార్!"

సరిగ్గా అప్పుడే ట్రాన్సిస్టర్ మళ్ళీ గోల!

"గెటౌట్!" అన్నాడాయన కోపంగా నావేపు తిరిగి. ఆకాయితంమీద సంతకం" అడిగాను భయంగా. కాగితం చింపి చెత్తబుట్టలో పారేశాడు.

ఇంక లాభం లేదని బయటి కొచ్చేశాను...

సీటు దగ్గర కూర్చుని ట్రాన్సిస్టర్ చెవిదగ్గర పెట్టుకున్నాను. ఈ క్రికెట్ అంతు తేల్చుకోవలసిందే! లేకపోతే జీవితమే సర్వనాశనం అయిపోతుంది.

సన్‌దీప్‌పాటిల్ మళ్ళీ ఓ బౌండరీ కొట్టాడు. అంతా గొడవ.

"వాడ్డూయూ సే ఎబౌట్ దిస్‌షాట్" కామెంటరీ స్పెషలిస్ట్‌నడిగాడు.


"మాగ్నిఫిసెంట్ షాట్! ఇలాంటి బాటింగ్ ఇంతకుముందు డచ్చింగ్స్ ఒక్కడే చేయగా నేను 1948 లో ఇంగ్లాండు వెళ్ళినప్పుడు చూశాను! సన్‌దీప్‌పాటిల్ పొద్దుట్నుంచీ కూడా ఎంతో ఆత్మ విశ్వాసంతో అద్భుతంగా ఆడుతున్నాడు. పూర్తిగా సెటిలయ్యాడు అతను వెస్టిండీస్ బౌలింగ్‌కి ఒక ఛాలెంజ్!" అంటూ హిందీలో చెప్పాడతను.

సరిగ్గా ఆతర్వాత బాల్‌కే సన్‌దీప్ పాటిల్ అవుటయి పోయాడు.

ట్రాన్సిస్టర్‌లో కొద్దిక్షణాలు పెద్ద కోలాహలం.

"సూపర్ కాచ్ అండ్ హి ఈజ్ అవుట్! వాడ్డూయూ సే ఎబౌట్ దిస్ షాట్" మళ్ళీ స్పెషలిస్ట్ నడిగాడు కామెంటేటర్.

"ఇటీజె ఫూలిష్ షాట్! ఇంత చెప్పు దరిద్రపు బాటింగ్ నేను 1953 లో మూసర్‌మూర్ ఆస్ట్రేలియాలో ఆడగా చూశాను! అంతే! ఆతర్వాతెవరూ ఇంత చెత్తగా ఆడలేదు. అసలు ప్రొద్దున్నుంచీ సన్‌దీప్‌పాటిల్ చాలా వరస్ట్‌గా ఆడుతున్నాడు. ఆబౌలింగ్‌ని ఎదుర్కోవటమే చేతకావటం లేదు! ప్రతిబాల్‌కీ షేక్ అయిపోతున్నాడు! ఇన్ని గంటలు ఆడినా ఇంకా సెటిలవలేదు. ఇర్రెస్పాన్సిబుల్ ప్లేయింగ్!" అన్నాడతను హిందీలో.



నాకు అయోమయంగా ఉన్నాయతని మాటలు!

సాయంత్రం రెడ్డీ నేనూ కలసే వెళ్ళాం ఇంటికి.

"మనాళ్ళందరూ ఎందుకంత త్వరగా అవుటయిపోతారు?" అడిగాను రెడ్డిని.

"కామెంటరీ విన్లేదా నువ్వు?"

"విన్నాను-"

"మరి ఆ స్పెషలిస్ట్ అన్నీ వివరంగా చెప్పాడుకదా!

పిచ్ చాలా డేంజరస్‌గా ఉందిట! ఎంతమొనగాళ్ళయినా సరే ఈ పిచ్‌మీద బులెట్ తగిలిన పిట్టల్లా రాలిపోవాల్సిందేనట!"

"అంటే ఈ ఆట చాలా ఫాక్టర్స్‌మీద ఆధారపడి ఉందన్నమాట!"

"అవును! పిచ్, వికెట్ టర్న్ తీసుకోవడం, స్పిన్నయిపోవడం, లైట్ ఎక్కువవడం, షేడ్ రావటం, లైట్ తక్కువవడం, వర్షం కురవడం, కొత్త బంతి తీసుకోవడం, ఇలా లక్షా తొంభయ్ విషయాలమీద ఆధారపడి ఉంటుంది-"

మర్నాడు ఆఫీసులో విమల ముందు నాపరిజ్ఞానం ప్రదర్శించాలని నిర్ణయించుకున్నా .

"మనాళ్ళు హోప్‌లెస్‌లీపూర్ ప్లేర్స్" అందామె టైప్ చేసిన కాగితం నాకిస్తూ.

"అదేంకాదు! పిచ్ డేంజరస్‌గా ఉంది! అదీగాక కొత్తబంతి! ఈ పిచ్ మీద ఎంతమొనగాళ్ళయినా సరే బులెట్ తగిలిన పిట్టల్లా రాలిపోవలసిందే" అన్నాను తడుముకోకుండా.

ఆమె పగలబడి నవ్వింది.

"అలాగా!" అంది నవ్వాపుకున్నాక

"అవును! ఏం?"

"మరి వెస్టిండీస్ ఇవాళ అలా సెంచరీలు కొడుతున్నారేమిటి?"

నేను అదిరి పడ్డాను.

"సెంచరీలా?"

"అవును!"

నాకేం చెప్పాలో తెలీలేదు. ఆ సమయంలో రెడ్డి పక్కన ఉంటే ఏం చెప్పేవాడో అనిపించిందిగానీ రెడ్డిలేడు మరి!

"ఎలా కొడుతున్నారబ్బా?" అన్నాను ఆశ్చర్యం నటిస్తూ నిజానికి ఆ పాయింట్ నాకేం అర్థం కావటం లేదు.

"అందుకే చెప్పేది! పిచ్చీలేదు. కాకరకాయాలేదు! అవన్నీ సాకులు!" అంటూ వెళ్ళిపోయిందామె.

మళ్ళీ విమల దగ్గర పరువుపోయింది.

"ఇప్పుడెవరు బాట్ చేస్తున్నారు?" అడిగిందామె.

"పొద్దున్నుంచీ వాళ్ళు ఇద్దరేగా ఆడుతున్నారు?" అన్నాను అంతకు ముందు వరకూ ట్రాన్సిష్టర్‌లో విన్న పేర్లు గుర్తుకి తెచ్చుకుంటూ

"ఎవరు"

"ఆదే సిలిమిడాన్, ఇంకొకతను షేప్‌స్క్వేర్‌లెగ్! సిలిమిడాన్ మాత్రం అద్భుతంగా ఆడుతున్నాడు-"

ఆమె మళ్ళీ కిలకిల నవ్వేస్తు అక్కడి నుంచి వెళ్ళి అందరితోనూ చెప్పి నవ్వసాగింది. నాకు తల కొట్టేసినట్లయిపోయింది.

ఈ పరిస్థితుల్లో ఆమె నన్ను ప్రేమించటం కల్ల!

ఏలాయినసరే- మరో మాచ్ పూర్తయ్యేసరికల్లా మొత్తం నేర్చుకోవాలని ప్రతిజ్ఞచేసేసుకుని రెండోమాచ్ టైమ్‌లో ఆఫీస్ ఎగ్గొట్టి లక్ష్మణరావ్ గాడింట్లో టి. వి. చూస్తూరోజులు గడిపేయసాగాను.

రాన్రాను నాకూ క్రికెట్ మీద ఆశక్తి పెరిగిపోయింది. ఆ తరువాత మాచీలన్నీ కూడా ఆఫీస్ ఎగ్గొట్టి చూశాను. చివరికెలా అయిందంటే నాకు తెలీని విషయం అంటూ ఏమీమిగిలినట్లు నాకనిపించటం లేదు. ఆ తరువాత మాచ్ జరిగే సమయంలో వీరుడిలా ఆఫీస్‌లో అడుగు పెట్టాను. అందరూ క్రికెట్ మాచ్‌గురించి మాట్లాడుకుంటూంటే మధ్య దూరి స్పీచ్ మొదలెట్టేశాను.

"ఇది బాట్స్‌మన్‌పిచ్! అంచేతఎవరు బాటింగ్ మొదలెడితే వాళ్ళకు ఎడ్వాంటేజ్! ఇండియా టాస్‌గెలిచి బ్యాటింగ్ తీసుకుంటేగాని గెలిచే అవకాశాలులేవు!" అన్నాను పెద్ద ఫోజిచ్చి.

అందరు తెల్లబోయి నావంక చూడసాగారు.


ఆట మొదలయింది. ఇండియన్ వికెట్లన్నీ టపీటపీమని పడిపోతున్నాయ్.

అప్పుడే ఆఫీసరు కారుదిగి లోపలికి వస్తు నాదగ్గర ఆగి "ఎన్ని వికెట్లు పడిపోయాయ్?" అనడిగాడు.

"ఫార్టీఫర్ ఫైవ్!" అన్నాను.

ఆయన నీరసంగా నాకెదురుగ్గా ఉన్న కుర్చీలో కూలబడిపోయాడు.

"ఏమిటింత ఘోరం? బౌలింగ్ మరీ సివియర్‌గా ఉందేమో!" అన్నాడు.



ఇదుగో ఇక్కడే
తలనొప్పులకు
వంటినొప్పులకు,
జలుబులకు
స్వస్తి
AMRUTANJAN
PAIN BALM
AMRUTANJAN LTD.
Luz Church Road Madras
Pain Balm
Amrutanjan Ltd
90 సంవత్సరాలుగా సుప్రసిద్ధమైన
అమృతాంజన్
ఏ ఇతర బాధనూ కలుగచేయదు.
శ్రమవినాశని - నమ్మకమైనది.
OBM 8321 R TG

దొరికిందే ఆవకాశమని అందుకున్నాను.

"నో సార్! యూ ఆర్ మిస్టేకెన్! మనబాట్స్‌మన్ కొంచెం కేర్‌లెస్‌గా ఆడారు! అంతే! లేపోతే ప్రతి బ్యాట్స్‌మన్ కనీసం యాభయ్ పరుగులు చేయాల్సిన పిచ్ కూడా ఇది! కిందటిసారి- అంటే పదేళ్ళ క్రితం వెస్టిండీస్ ఇక్కడ ఆడినప్పుడు కూడా అద్భుతంగా పరుగులు సాధించారు మనవాళ్ళు! అంతకుముందు ఆస్ట్రేలియా టీమ్......"

"అంటే ఇప్పుడొచ్చిన బ్యాట్స్‌మన్ అయినా కనీసం ఇండియా పరువు నిలబెడతారంటావా?" దిగులుగా అడిగాడాయన.

"ఓ. యస్! చూస్తుండండి! మన అసలయిన బ్యాట్స్‌మన్ ఇంకా ఆడలేదు కదా! వాళ్ళుదంచేస్తారు." అన్నాను ధీమాగా.

"ఎవరు వాళ్లు?"

"రోజర్ బిన్నీ, మదన్‌లాల్, కిర్మానీ"

"వాళ్ళు బ్యాట్స్‌మన్ ఏమిటి నామొఖం? బౌలర్స్ కదా! కిర్మానీవికెట్ కీపర్!"

"నోనోన్నో! అయాంసారీ! రియల్ బ్యాట్స్‌మన్ వాళ్ళు ముగ్గురే! కావాలంటే హిస్టరీ చూడండి! వన్‌డే క్రికెట్‌లోనూ త్రీడే క్రికెట్‌తోనూ. సిక్స్‌డే మ్యాచ్‌లోనూ సూపర్బ్ ఫెర్మారమెన్స్! తేక్‌ది స్టాటిటిక్స్! రోజర్‌బిన్నీ యావరేజ్ 36.6 రన్స్! మదన్‌లాల్ 38.9 రన్స్ కిర్మానీ 35.5రన్స్! బౌలింగ్ ఎనాలిసిస్ రోజర్ బిన్నీ- 26 ఓవర్స్-6మెడిన్స్-68 రన్స్-త్రీ వికెట్స్- మదన్‌లాల్-" ఆఫీసరు గారు కుర్చీలోనుంచి లేచి నిలబడ్డారు.

"ఓకే మిస్టర్! తర్వాత మాట్లాడదాం!" అనేసి తన రూమ్‌లో కెళ్ళిపో

యారాయన. అందరూ నావంక ఈర్ష్యగా చూశారు.

ఆ సాయంత్రం ఆయనే నన్ను తన గదిలోకి పిల్చారు.

"నువ్ చెప్పింది ఎగ్జాక్ట్లీ కరెక్ట్! బిన్నీ మదన్‌లాల్, కిర్మానీ అద్భుతంగా ఆడ బట్టే మన స్కోర్ బాగా పెరిగింది!" అన్నారాయన ఆనందంగా.

"ఇలా లాస్ట్ వికెట్స్ బాటింగ్ వెరీ రేర్ సర్! 1927లో ఇంగ్లీష్ టీంలో కూడా సర్ గారీ కోబన్, విల్‌మీర్ చేతన్ కూడా ఇలాగే మాక్సిమమ్ స్కోరింగ్ చేసి రికార్డ్ నెలకొల్పారు. ఆ తరువాత ఆస్ట్రేలియాలో—"

"ఓకే-ఓకే!" అన్నారాయన నవ్వాపే ఉద్వేగంతో.

కానీనేనెంత ప్రయత్నించినా రెప్పలు పడటం కష్టంగా ఉంది.

"ఏసీవీ—ఇంక్రిమెంట్ ఆగిపోయిం దన్నావుకదూ! అప్పీల్ తీసుకురా! నేను రికమండ్‌చేసి హెడ్డాఫీస్‌కి పంపిస్తాను! నాల్రోజుల్లో వచ్చేస్తుంది!"

నాకు ఆనందం ఆగలేదు.

క్రికెట్ పుణ్యమా అని ఇంక్రిమెంట్ వచ్చేస్తోంది.

త్వరత్వరగా అప్పీల్ రాసేసి పరు గెత్తుకెళ్లి ఆయనముందు పెట్టాను.

"వచ్చే వన్‌డే మ్యాచ్ గురించిఏమం టావ్! మనకేమయినా ప్రాస్పెక్ట్స్ ఉంటులిబా?" అడిగారాయన.

"టు టెల్ యూ ది ఫాక్ట్-నో ఛాన్స్ సర్! గవాస్కర్ ఈపిచ్ మీద బాగా ఆడలేడు! అలాగే గాయక్‌వాడ్ ఎట్ దిమోస్ట్ పద్దెనిమిది పరుగుల కంటే ఎక్కువ తీయలేడు. ఆ తరువాత వెంగ్ సర్కార్ మంచి ఫామ్ లోనే ఉన్నాడు గానీ- మార్షల్ కూడా మంచి ఫామ్‌లో ఉండటంవల్ల-"

"ఓకే ఓకే!" అంటూ నవ్వాపలే యాడాయన,

ట్రాన్సిస్టర్‌లో ఎక్స్‌పర్ట్ కామెంటే టరొని కామెంటేటర్ అడుగుతున్నాడు హిందీలో.

"కపిల్‌దేవ్ ఈ మధ్య సరిగ్గా బ్యాటింగ్ చేయలేకపోతున్నాడు. బహుశా అందుక్కారణం ఈ కెప్టెన్సీ వల్ల మీద బడిన అదనపు బాధ్యత అని నేననుకుం టున్నాను! మీరేమంటారు?"

ఎక్స్‌పర్ట్ కామెంటేటర్ దగ్గాడు.

"యస్! అఫ్‌కోర్స్! యూ ఆర్ సెంట్ పర్సెంట్ కరెక్ట్! దిసీజ్ రియల్లీ ట్రెమెం డస్ రెస్పాన్సిబులిటీ! ఇంత బాధ్యత మీద ఉన్నప్పుడు అది తప్పక అతని పెర్ఫామెన్స్ మీద ఎఫెక్ట్ ఇస్తుంది! దిసీజ్ టూ మచాఫ్ రెస్పాన్సిబులిటీ! ఇంత బాధ్యత, బరువు మీద పడితే సరిగ్గా కాన్ సెంట్రేషన్ ఉండటం కష్టం!"

ఆఫీసర్ ట్రాన్సిస్టర్ కట్టేశాడు.

నేను ఇంక నిగ్రహించుకోలేక పోయాను.

"ఆ ఎక్స్‌పర్ట్ కామెంటేటర్ చెప్పే దంతా బోగస్ న్యూస్! మీరు నమ్మకండి. బాధ్యతాలేదూ గాడిదగుడ్డూ లేదు. అదే నిజమయితే ఆ బాధ్యత వెస్టిండీస్ కెప్టెన్ లాయిడ్ పెర్ఫామెన్స్‌కి ఎందుకు ఎఫెక్ట్ ఇవ్వలేదు?

ఆస్ట్రేలియా కేప్టెన్ కిమ్ హ్యూగ్స్ ఇంగ్లీష్ కెప్టెన్ బాబ్ విల్లీస్ మాటేమిటి? పాకిస్తాన్ కాప్టెన్ ఇమ్రాన్‌ఖాన్ మాటేమిటి? శ్రీలంక కాప్టెన్—"

"దట్సాల్‌రైట్ అయిదవుతోంది" అన్నాడాయన.

"అసలు క్రికెట్ ఈజ గేమాఫ్‌లక్ అని చాలామంది అంటారు! మీ అభిప్రాయం ఏమిటి?"

"నాదీ అదే అభిప్రాయంగాని ఇంక మనం రేపు మాట్లాడుకుంది—"

"ట్రాష్!" అరచాను.

ఆయన అదిరి పడ్డాడు

"ఏమిటి?"

"మీ అభిప్రాయం ట్రాష్! క్రికెట్ ఈజ్ లైక్ ఎనీ అదర్ గేమ్! ప్రొఫిషియెన్సీ, ఎఫిషియెన్సీ అండ్ టాలెంట్! అందుకే వెస్టిండీస్ మనని తుక్కు రేగ్గొట్టేశారు. అంతేకాదు ఫర్ ఇన్‌స్టెన్స్ టేక్ వరల్డ్‌కప్—"

"ఇంక చాల్లే! వెళ్లు!" అన్నాడాయన.

కానీ ఆపటం నా వల్ల కాలేదు.

"వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ మీద మనాళ్లు ఆడినప్పుడు అందరూ ఏమను కున్నారు?"

"ప్లీజ్ గెటవుట్." కోపంగా లేచి నిలబడ్డాడాయన.

నేను ఏ మాత్రం బెదర్లేదు. ఏదో శక్తి ఆవహించినట్లయింది.

"ఇంగ్లీష్ టీం ఎలా ఓడిపోయింది? ఆటరాకా? కాదు! ఎఫిషియెన్సీలేకా! కాదు! ఒక్కసారి ఇండివిడ్యువల్ ఏనాలిసిస్ చూడండి!

బాబ్ విల్లీస్ 1981లో లార్డ్స్‌లో ఆడినప్పుడు ఒక మాచ్‌లో 48 ఓవర్స్-20 మేడిన్స్, 83 రన్స్-సిక్స్‌వికెట్స్- అలాగే ఇయాన్‌బోథమ్—"

ఆఫీసర్ చేతిలో నా ఇంక్రిమెంట్ కాగితం చిత్తుపోయి చెత్తబుట్టలో పడిపోయింది.

"బయటికి వెళ్తావా లేదా?" మీద కొస్తూ అడిగాడాయన

"56 ఓవర్స్-18 మేడన్స్"

బాగా దగ్గర కొచ్చేశాడతను.

"33 రన్స్-త్రీ వికెట్స్-"

ఆ తరువాత మాట్లాడ్డం కుదరలేదు. ఏదో బలంగా నా మొఖం మీద తగిలి కింద పడ్డాను.*

కల్లోల గౌతమి

లల్లాదేవి

కౌండిన్యుని ముందుచూపుకు, మేధాసంపత్తికి అచ్చెరువు పడిపోయినాడు రాజు సంవర్తనుడు. బహుకాలంనించి రాజులు రాజగురువుల్ని నియమించి వారికి అంతటి గౌరవప్రపత్తులు ఎందుకిచ్చారో అప్పుడతనికి బాగా అర్థమయింది. ముఖం విప్పారింది. కనులు తరళించినాయి.

చెప్పవలసిన మంత్రాంగం మరొకరు వినకుండా రాజుకు వినిపించి తన స్థానంలోకి వచ్చి కూర్చున్నాడు ఆర్య కౌండిన్యుడు.

"ఆర్య సైనికులారా! దాక్షిణాత్యులారా! ఇంతకాలంగా యుద్ధవిద్యా ప్రదర్శనలు మీరు తిలకించి ఆనందించారు కదా! ఇప్పుడీ సైనికుడు అందరిలోకి సర్వప్రథముడుగా ఎంపిక అయినాడు. అజేయుడని పించుకున్నాడు.

ఆతనితో పోటీ చేయగలిగిన శక్తిశాలురు మీలో ఎవరయినా ఉంటే బయట పడవచ్చు. లేదా ఈ ప్రతిష్ఠ ఆర్య యువకునికే దక్కుతుంది" అంటూ రవంత

* జరిగిన కథ *

శబరగణాలని తిప్పికొట్టే మహాయత్నంలో తమవంతుగా ప్రణాళికసిద్ధంచేసి ఐరావతి, తుల్యభాగ బయలుదేరారు. దారిలో యుద్ధప్రాంతంలో శబర యువకుడు తన సేనతో కలిసేలా ఒప్పందమైంది. వృద్ధశబర నాయకులని ఆశీస్సులకోసం కలిసింది తుల్యభాగ. సాహసంతో బయలుదేరారు. ప్రత్యర్థి స్కంధావారం చేరడానికి కొండలుకోనలు నదీనదాలు గుర్రాలతో దాటారు. ఆర్య అనార్య యుద్ధచరిత్ర నెమరువేస్తూ తీరాలని దాటారు. ఆర్యకౌండిన్యుడి సమక్షంలో సంవర్తనుడి నిండు కొలువున యుద్ధకౌశల్య పరీక్షలో విజేతకి దేశఖ్యాతిపట్టం కట్టబోయారు. తెలివితేటలతో దాక్షిణాత్యులని కవ్వించి వారి యుద్ధకౌశలం పరీక్షించే నెపంతో సవాలు చేశారు.

కవ్వింపుగా అన్నాడు రాజు సంవర్తనుడు. ఆర్య యువకుడు అనూహ్యమయిన మలుపు రావటంలో ప్రథమంలో కవంత విభ్రాంతుడయినాడు.

తరువాత అందరి మధ్య నిలచి కవమీసం మీద చేయివేసి సవరించాడు. భుజాస్ఫాలనం చేసాడు.

"ఆర్యులయినా దాక్షిణాత్యులయినా నా కౌగిలినించి విజయలక్ష్మిని వొదిలించు కోగలిగిన చేవగలిగిన వారుంటే ముందుకు రావచ్చు" అంటూ రొమ్మువిరిచి నిల చాడు వీరుడు.

తన దృష్టిని ఆకర్షించిన యక్షయువతి ఎవరయినా ద్రావిడ యువకుని పోటీకి పంపవచ్చని ఊహించాడు కౌండిన్యుడు. తద్వారా వారి చురుకుతనమూ, శరీరశక్తి, లక్ష్యశుద్ధీ యివన్నీ తమకు అర్థమవుతాయన్నది వారి ఆలోచన.

అది యథార్థమయింది. కాని ఆర్య కౌండిన్యుడు వేసిన అంచనా అనుసరించి తుల్యభాగ వేరొకరెవరినీ తీసుకురాలేదు. తానే వచ్చి రాజు ఎదురుగా నిలచింది.


"ఎవెవరు?" అని ప్రశ్నించాడు రాజు. కౌండిన్యుడు తన ఆలోచన సఫల మయినందుకు ఎంతగానో సంతసించాడు.

"ఆర్య రాజా! నేను యక్షులయింట పుట్టిపెరిగిన దానను. నాది కృష్ణాతీరం. నా తండ్రి పేరు కుండాటకుడు. మీరు నిర్వహించిన యుద్ధ విద్యలు అన్నీ చూచాను. మీ వారితో ఈ యువక సైనికుడు సర్వ ప్రథముడన్నది సందేహంలేని విషయం. కాని దక్షిణాది వీరులు మీ పోటీలలో పాల్గొన లేదు కదా!

కాని ఆతని మీద ఆర్యులయినా దాక్షిణాత్యులయినా పోటీ చేయవచ్చని మీరు అంటున్నారు. అనార్యులకు ఈ పోటీలతో నిమిత్తంలేనిదే మీరెందుకిలా అంటున్నారు. అనార్యులన్న మాటను ఉపసంహరించుకోండి. మీవారిలో యితడే ప్రథముడు అని బహుకృతులు అందించుకోండి" అన్నదామె. ఆర్య కౌండిన్యుడు తాను వేసిన పాచిక ఇంత ప్రత్యక్ష ఫలితాన్నిచ్చినందుకు మురిసిపోయినాడు.

"అంటే అనార్యులలో ఆతని మీద పోటీ చేయగలిగిన వారున్నారన్న అభి ప్రాయం?" అని రెట్టించాడు సంవర్తనుడు.

"ఆర్య రాజా! నీవెంతటి చతురుడవు అయినా దక్షిణాది వారు మీ అభిప్రా యాన్ని గ్రహించలేరని అనుకోకు. ఈపాటి యుద్ధ విద్యావిశారదత్వం అనార్యులకు లేదని నీవెందుకు అనుకోవాలి!" అన్నదామె. దాక్షిణాత్యులయిన ఆటవికులు హర్ష ధ్వానాలు చేశారు. దాంతో మంచి పోటీ ఏర్పడింది. రెండు పక్షాలవారికీ పట్టుదలలు పెరిగినాయి. ముఖ్యంగా రాజు సంవర్తనుడు గాయపడిన పులిలా అయినాడు.



యువకుడు తన "విజేత" పదవిని ఎత్తి చూపుతున్న ఆమెను తీక్షణమయిన దృష్టితో చూడసాగాడు.

"దస్యుయువతీ! అతడు యావద్భారతంలో యుద్ధ క్రీడలలో విజేత అని ప్రకటిస్తున్నాను. మిగిలిన మాటలు వృథా! కాదనగలవారు బరిలోకి రావచ్చు కదా!" అన్నాడు సంవర్తనుడు కోపం పొంగిపొరలుతున్న స్వరాన.

"అటువంటివారు వచ్చేశారు. మీ ఎదుటే ఉన్నారు" అన్నది తుల్యభాగ మరింత పట్టువలగా.

"ఎవరువారు?" గద్దించాడు రాజు. చుట్టూ కలయ చూచాడు.

"నేనే!" అన్నది తుల్యభాగ జబ్బచరచిందామె. దాంతో ద్రావిడులు హర్ష ధ్వానాలు చేశారు. తమ పరువుప్రతిష్ఠలను నిలుప వచ్చిన ఆమెను ప్రశంసిస్తూ నాట్యాలు చేశారు.

ఆర్య రాజు నిర్వణ్ణుడయినాడు. యువకుని ముఖం కోసిన కంద మూల ఫలంలా అయిపోయింది.

"నీవా! ఒక ఆడపిల్ల..." అంటూ పడిపడి నవ్వాడు రాజు. తుల్యభాగ నేత్రాలు ఆ పరిహాసం విని అరుణ వర్ణాంచితమయినాయి.

"ఇంతోటి ఆర్యవీరులను ఎదురించేందుకు ఈ ఆడపిల్ల చాలదా?" అన్నదామె పరిహాసానికి బదులుయిస్తూ!

సభ యావత్తూ ఉలికి పడి చూచింది. ఆర్య వీరుల నేత్రాలు రోషకషాయితంగా అయినాయి. ద్రావిడులయిన ఆట వికులలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసినాయి.

ఆర్య కౌండిన్యుడు ఆశ్చర్యంతో భృకుటి ముడిచినాడు. తెగువరి అయిన యువతి ఆమె అన్న సంగతి గ్రహించాడాయన.

కాని ఆర్యవీరులతో వీరోచితమైన పోరాటానికి తనంతతానుగా సంసిద్ధురాలు అవుతుందని మాత్రం అనుకోలేదు. ఎవరయినా ఒక ద్రావిడ వీరుణ్ణి వెంటబెట్టుకు రాగలదని భావించాడు.

ఇప్పుడీ తెగువరి మాటలు ఆయన ఉలికి పడేలా చేసినాయి.

"ప్రల్లదనాలు పలుకుతున్నావు. తెలపరీ! రవంత యోచించిన తరువాత నీ నిర్ణయాన్ని మార్చుకో!" అన్నాడు రాజు సంవర్తనుడు. తుల్యభాగ రవంత పరిహాస ప్రాయంగా నవ్వింది. పదుగురు జోదులమధ్య ప్రప్రథముడుగా ఎంపిక అయిన ఆర్యవీరుడు తనంతటి వానికి ఒక ఆడపిల్ల ఎదురు నిలవటం అవమానంగా భావించాడు. అతనికి ఈమాటలు విసుగెత్తించినాయి.


"రాజా! యిన్ని మాటలెందుకు? ఈదస్యు యువతిని చిత్తుచేయటం క్రీడా ప్రాయమయిన పని. మీరు కూడా వినోదించేందుకు ఆమె నాతో పోరాడటం ఒక ప్రదర్శన కాగలదు. అందునుంచి తాను ఏ వీరవిద్యలో నాతో పోటీ చేయగలదో ప్రకటించమనండి ప్రదర్శన ప్రారంభిద్దాం" అంటూ ఉత్సాహ శక్తిని ప్రదర్శించాడతడు.

రాజు ఆర్య కౌండిన్యుడి వంక చూశాడు. ఆయన రెప్పలు అరమొగిచి ఆలోచించాడు. "యువతీ! స్త్రీలతో యుద్ధవిద్యలలో పోరాడటం ఆర్య యువకులకు ప్రీతి ప్రాయమయిన అంశం కాదు. యువతులు శృంగారశయ్యలమీద పురుషులను ఓడించేందుకు ప్రయత్నించాలి కాని యుద్ధ విద్యలలో కాదు. నీమీదనాకు దయాబుద్ధి కలుగుతోంది. అందునించి తుదిఅవకాశమిస్తున్నాను. పునరాలోచించుకో!" అన్నాడు.

తుల్యభాగ ఆ మాటల్ని శ్రద్ధాపూర్వకంగా విన్నదికాని ఆర్య కౌండిన్యుడు ఆశించిన విధంగా మనసు మార్చుకోలేదు.

"కౌండిన్యా! ఆడవారు భోగ వస్తువులన్న ఆర్యుల అభిప్రాయన్ని నేను మన్నించలేను. నామీద మీకు దయాబుద్ధి కలుగవలసిన అవుసరమే లేదయ్యా!

పోటీలకి అంగీకరిస్తే ప్రదర్శన ముగిసిన అనంతరం మీమీద మీకే జాలి కలుగుతుంది. అందునుంచి ప్రదర్శన ప్రారంభించండి. దాక్షిణాత్యుల శక్తి సంపన్నత ఏమిటో మీకు తెలుస్తుంది. కాదా! అతడు ఉత్తరాహులలో మాత్రమే సర్వ



ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
CRANE
SUGANDHI SUPARI
CRANE
SUGANDHI SUPARI
TRADE MARK
25P
SPECIAL
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

ప్రథమునని ప్రకటించుకోండి. నేను తిరిగి వెళ్ళిపోతాను" అంటూ వీరాలాపం చేసిందామె.

ఆటవికులంతా ఆమెపంక ఆరాధనాభావంతో చూడసాగారు. కౌండిన్యుడు ఆ తెగువరినుంచి ఇంక మనసు మరలించుకోదని గ్రహించాడు. ద్రావిడ స్త్రీలతో పురుషులు పోరాడట మనేది వినూత్నమైన అంశంకాదు. పూతన, తాటకి, శూర్పణఖ ఇందుకు ఉదాహరణగా నిలబడి ఉన్నారు.

అనార్య స్త్రీలు మేధాస పన్నులనే అంశాన్ని త్రిజాటవంట వారు నిరూపించారు. అంపునించి ఆర్య పురుషులు అనార్య స్త్రీలతో పోరాడడం అసాంప్రదాయం కాదు.

"రాజా! వారు ఇరువురూ బలాబలాలు తేల్చుకునేందుకు ఉత్సాహ పడుతున్నారు. అభ్యంతరంచెప్పేందుకు నాకు ఎటువంటికారణమూ కన్పించలేదు. జరుగవలసిన దాన్ని నిర్ణయించి ప్రకటించండి" అన్నాడు ఆర్యకౌండిన్యుడు.

అతని అనుమతి లభించటంతో అంతకు మునుపే ఆ నిర్ణయానికి వచ్చిఉన్న రాజు సంవర్తనుడు ఇహంపసంత అయినా జాప్యం చేయలేదు. వెంటనే అనుమతి యిచ్చేశాడు.

విజయం తనదేనన్న నిశ్చయంతో పూర్తి శక్తిని ప్రదర్శించ వలసిన అవసరం లేదన్నట్లు అలవోకగా పోటీని ప్రారంభించేశాడు విజేత అయిన ఆర్య వీరుడు. కానీ విజయలక్ష్మిని తానంత సులభంగా దక్కించుకోలేనని కొద్ది క్షణాలకే అతనికి అర్థమయిపోయింది.

అందునించి పట్టు వదలవహించి శక్తులను సమీకరించుకున్నాడు. తన శక్తులన్నింటినీ కేంద్రీకరించుకున్నా విజయం అతనికి దక్కలేదు. ఆర్య అనార్యుల శక్తిసంపన్నతను తేల్చివేసే ప్రతిష్ఠాత్మకమయిన పోరాటం అది.

ఈ పోరాటంలో తాను విజేత కాగలిగితే ఆర్యులు దాక్షిణాత్యుల శక్తిసంపన్నతను గ్రహిస్తారు. ఇంక గౌతమీనది దాటి ఆవలకు రావాలన్న ప్రయత్నం మానుకుంటారు.

ఆవిధంగా తన జాతిజనులను యుద్ధ రక్కసి కోరలనించి కాపాడుకొనేందుకు వీలు అవుతుంది. అందునించి తాను విజేత కావటం అనివార్యం అని అనిపించేంతగా పోరాడిందామె. కుండాలకుని ఆత్మ ఆమెకు ఆవహించిందేమో అనిపించింది.

యువకుడు తాను "విజేత" అనే బహుమానం దక్కించుకునేందుకు వ్యక్తిగత మయిన కారణంతో పోరాడాడు. తుల్యభాగ తనజాతి అజేయమైనది అని

నిరూపించేందుకు పోరాడింది. జాతిలక్ష్యమే కాక స్త్రీజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడ వలసిన బాధ్యతకూడ ఉందితనమీద.

అందునించి ఆమె లక్ష్యం ఉన్నతమయినది. బాధ్యత మహత్తర మయినది. ఆశయం విస్తృతమైనది. అదే ఆమెకు మరెంత బల సంపన్నతను చేకూర్చింది.

యుద్ధవిద్యలన్నింటిలో ఆర్యవీరుడు చిత్తుచిత్తు అవుతున్నాడు. రాజసంవర్త నుడికి ముచ్చెమటలు పోసినాయి. ఆమె పరవళ్ళు పడగెత్తిన నాగును తలపించింది. ఆమె శక్తిసంపన్నత అజేయమయినదికాగా ఆర్యయువకుడు పరాభూతుడయినాడు. అతని తల దిగిపోయింది.

దక్షిణ మారుతాలు సోకి వియత్తలాన రెపరెపలాడుతున్న ఆర్యుల కీర్తి కేతనాలు విరిగిపడినాయి. దాక్షిణాత్య వీరులు తుల్యభాగను ఆకసానికి ఎత్తేశారు. ఆర్య కౌండిన్యుడు భృకుటి ముడిచి తీక్షణమయిన చూపులు చూశాడు. రాజు వెరగుపడి పోయినాడు. అతని తల నేలకు దిగిపోయింది. చూపులు పాతాళానికి చొచ్చుకు పోయినాయి.

"కౌండిన్యా! కర్తవ్యమేమిటి?" అన్నాడు వ్యధార్తమయిన కంఠస్వరాన.

"శక్తి చాలనప్పుడు యుక్తి ఒక్కటే కర్తవ్యం" అన్నాడు కౌండిన్యుడు.

"సూటిగా చెప్పండి" అన్నాడు రాజు సంవర్తనుడు.

"ముందామెను విజేతగా ప్రకటించండి" అన్నాడు కౌండిన్యుడు. బాధను కోపాన్ని దిగమింగుకుని "తుల్యభాగ విజేత" అని ప్రకటించాడు. ఆర్యవీరులు అవమానభారంతో తమ తమ స్కంధావారంలోకి జారబడ్డారు.

తుల్యభాగ తనకు లభించిన విజయంతో వివశురాలు కాలేకపోయింది. కర్తవ్యాన్ని స్మరించిందామె.

"కౌండిన్యా! దాక్షిణాత్యులగురించి తెలుసుకోవాలని ఇప్పుడు అర్థమయింది కదా! యిప్పటికయినా మీ సైన్యాలు తిరోగమించాలని మీ రాజుకు సలహా యివ్వు. మీరు మా దాక్షిణాత్యులకు సోదరులుగా భావించి వీడ్కోలుయిస్తాం. స్వార్థబుద్ధి లేని నాడు ఈ భరతఖండంలో ఉత్తరాదిన ఉన్న మీరూ, దక్షిణాదిన ఉన్న మేమూ సోదరులమే కదా!" అన్నదామె.

అందుకు కౌండిన్యుడు అంగీకరించాడు.

"అలాగే సోదరీ! నీవు విజేతవు అయినావు. నీ కోరికమేరకు ఆర్యసైన్యాలు తిరిగిపోతాయి. కాని మా మైత్రిని అంగీకరించి నీవు మా ఆతిథ్యాన్ని స్వీకరించాలి" అన్నాడు కౌండిన్యుడు.

ఆ సమయానికి ఐరావతి శబరవీరుణ్ణి వెంటపెట్టుకుని ఆ చోటుకు వచ్చింది.

శబర యువకుడు ద్రావిడుల గౌరవప్రతిష్టలను ఆర్యసభలో నిరూపించినందుకు తుల్యభాగను అభినందించాడు. అటువంటి అవకాశం తనకు రానందుకు చింతిల్లాడు. వారు సభనుంచి అవతలకు పోయినారు.

"అక్కా! విందులో మేము కూడ పాల్గొనవచ్చునా?" అన్నది ఐరావతి. కాని తుల్యభాగ అందుకు అంగీకరించలేదు.

"చెల్లీ! ఆర్యుల సుగుణసంపత్తిమీద పూర్తి విశ్వాసముంచి నేను ఈ ఆతిధ్యానికి అంగీకరించలేదు. ఈ రూపేణా నేను వారి స్కంధావారంలోకి ప్రవేశార్హతను సంపాదిస్తాను. తిరిగివస్తానన్న ఆశ లేదు. కాని నేను వారిమధ్యఉండి వారు తిరిగిపోయే నిర్ణయం బలపడేవిధంగా చూస్తాను. ఒకవేళ వారు యిచ్చిన మాటతప్పి మన మీదికి రావాలని ప్రయత్నిస్తే ఆర్యరాజును స్కంధావారంలోనే తుదముట్టిస్తాను. ఎలాగయినా యుద్ధవిజయంకన్నా యుద్ధమే జరగకుండా ఆపగలగటం అభిలషణీయం కదా!" అన్నది తుల్యభాగ.


తుల్యభాగ ప్రదర్శించే ముందుచూపు కలిగిన ఆలోచనకూ, త్యాగనిరతికీ కదలిపోయినాడు శబరయువకుడు. ప్రాణాలకుసైతం తెగించి ఆమె చేయనున్న ప్రయత్నం అతనికి కన్నీరు తెప్పించింది.

"యుద్ధానికి రానివ్వకూడదా? వారి బలమేమిటో తెలిపోయింది కదా! ఇంక భయమెందుకు? ప్రాణాలకు తెగించి ఈ ప్రయత్నం చేయవలసిన అవుసరం మనకేమిటి?" అన్నాడతడు.

"అక్కా! నీ నేతృత్వము లేకపోతే కృష్ణాతీరవాసులయిన యక్షులంతా దిక్కులేని పక్షులు అయిపోరా?" అన్నది ఐరావతి. కాని తుల్యభాగ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.

"సోదరీ! యక్షులమీద నీకు విశ్వాసంలేదా? ప్రస్తుతానికి కర్తవ్యం నా భుజస్కంధాలమీద ఉంచారు మనవారు. అంతేకాని నాకన్నా గొప్పవారు లేరని కాదు. తుల్యభాగ మరణిస్తే అటువంటివారు మరెందరో ఉన్నారు వారు జాతిని నిర్దేశిస్తారు. కాని యిప్పుడు నేను ప్రాణాలయినా పరిత్యజించి ఆర్యసేనలు యుద్ధానికి దిగకుండా చూడాలని కోరుతున్నాను. మనం అభిలషించవలసింది యుద్ధ విజయమే అయినా శాంతి అంతకన్నా కోరదగినది.

యుద్ధమే జరిగితే విజయం మనది అవుతుంది. కాని దానివల్ల ఎందరు యక్షులు విగతజీవులవుతారో ఎరుగవా? అలా ఎందుకు జరగాలి. నా జాతిజనుల



రక్షణకోసం ఒక్క ప్రాణాన్ని బలియిస్తే అది మేలు కాదా! నా జాతిని యుద్ధభయం నించి కాపాడి నేను ఏమయినా ఆలోచించవలసింది. వారు ఎంత మహనీయులయినా వ్యక్తులకన్నా వ్యవస్థలు మహనీయమయినవి. జాతి, జాతీయుడయిన ఒక వ్యక్తి కన్నా ఎప్పుడూ గొప్పదే చెల్లీ! నా గురించి ఆలోచించకండి.

యుద్ధమంటే వ్యవసాయంతో, వేటతో బ్రతికే జాతి స్వేచ్ఛకూ, అనుభవించే శాంతికి ఎదురుఅయిన ముప్పు. వాటిని మన జాతిజనులకు పదిలంచేసే ప్రయత్నంలో నా ప్రాణాలు బలియిస్తాను" అన్నది తుల్యభాగ. ఐరావతి విలపించింది. శబరయువకుడు దిగులుదిగులుగా చూశాడు. అయినా వారికి నిర్దయగా వీడ్కోలు చెప్పింది తుల్యభాగ. ఆర్యరాజు స్కంధావారంలోకి అతిథిగా వెళ్ళిపోయింది.

ఆమె తిరిగి కన్పిస్తుందన్న ఆశతో ఎదురుచూశారు ఐరావతి, శబర యువకుడు. కాని ఆమె కన్పించలేదు.

కొద్దిరోజుల తరువాత రాజు సంవర్తనుడు అనార్యుల యుద్ధశక్తిని స్మరిస్తూ సేనల్ని సప్తసింధూతీరానికి మరలించుకుపోయినాడు. పోతూ విషకలుషితమయిన ఆహారాన్నితిని మరణించిన తుల్యభాగ భౌతికదేహాన్ని గౌతమికి అర్పించిపోయాడు.

"అక్కా! యక్షులకు శాంతిని ప్రసాదించేందుకు నీవు చిరవిశ్రాంతవు అయినావు కదా!" అని విలపించింది ఐరావతి. శబరయువకుడు కన్నీటిపొరలమధ్య తిరిగిపోతున్న ఆర్యసైన్యాలను చూస్తూ నిలిచిపోయినాడు.

తుల్యభాగ చేసిన త్యాగమే యక్షగణాలకు రక్ష అయింది!

***

(సమాప్తం)

* ముసలి రాకాసి *

ఏదిఏమైనా యుద్ధంఅనేది జరుగుతూందని ముసలమ్మ – వాంగ్ భార్యకు తెలుసు. ఆ మాటకొస్తే, చాలా కాలం క్రిందటే అందరికీ తెలుసు– యుద్ధం జరుగుతూందని, జపాను వాళ్ళు చైనా వాళ్ళని చంపుతున్నారనీనూ. ఐనావాంగ్ కుటుంబంలో వాళ్ళెవరూ ఇంత వరకూ యుద్ధంలో చనిపోలేదు కనుక అదే ఉత్త మాటకిందే జమ. మూడుమైళ్ళపసుపునదీ తీరాన్ని ఆక్రమించుకున్న ఆ వాంగ్ వాళ్ళ ఊళ్ళో- ఆ ఊరికి ఇంతకుముందు పెద్దగా చలామణీ ఐన వాంగ్ కానీ, వాళ్ళ వంశంతోనే నిండిన ఆ ఊరి వాళ్లు కానీ ఎవ్వరూ జపాను వాణ్ని చూడనైనా లేదు. ఐనా, వాళ్ళు-జపాను వాడు అనేవాణ్ని గురించి మాట్లాడు కోవటం ఈ యుద్ధం వలనే. లేకపోతే, వాళ్ళు ఆ మాటకూడా విని ఉండేవాళ్ళు కాదు.

అప్పుడే వేసవి తొంగి చూస్తోంది. సాయంత్రం భోజనం ముగించుకుని ముసలమ్మ వాంగ్ మెల్లగా పసుపు నదికి కట్టిన చెలియలి కట్టమెట్లు ఎక్కసాగింది రోజూలాగే నదిమట్టం చూసేందుకు. ఆ ముసలమ్మను జపాను వాడికంటే ఈ నది ఎక్కువ భయపెడుతోంది. ఆనది ఏం చేస్తుందో ఆమెకు తెలుసు. ఆమె వెనకాలే ఊరి వాళ్ళంతా ఒకరి వెనకాల మరొకరు కట్టపై కెక్కి, ఆ పాడు పసుపు నీళ్ళని చూస్తుండిపోయారు. సుళ్లు తిరుగుతున్న నీళ్లు, వాళ్ళ కళ్ళకు ఆ కట్టను కాటేయడానికి పరుగెత్తుకొస్తున్న పాములాగా కనిపిస్తున్నాయి.

"నదిమట్టం ఇంత ముందుగానే పెరగటం నేనింతవరకూ చూళ్ళేదు"-అంది ముసలమ్మ వాంగ్-మనుమడు చిన్నపిగ్ తెచ్చిన వెదురు పీట మీద కూర్చుని నీళ్ళలోకి ఉమ్మేస్తు.

"ఈ ముసలిరాక్షసి నది, ఇది జపాను వాడికంటే కసాయిది"— కోపంగా అన్నాడు చిన్నపిగ్.

'వెధవా'- వెంటనే అంది ముసలి వాంగ్- "నీటి దేవుడు వింటాడు. మళ్ళీ ఎప్పుడూ అలా మాట్లాడకు"

ఆ మాటతో వాళ్ళసంభాషణ జపాను వాడిమీదకి మళ్ళింది. తలా ఒకటి మాట్లాడారు. వాంగ్ భార్య వేలువిడిచిన మేనల్లుడికి ఓ సందేహం వచ్చింది- "ఒకవేళ జపానువాడు కనిపిస్తే వాణ్ని గుర్తుపట్ట వచ్చా?"

ఈ సందేహానికి ఆ ముసలమ్మ తిరుగులేని సమాధానం లాగా చెప్పింది.

"భేషుగ్గా గుర్తుపట్టొచ్చు. ఓ సారి నేనో పరదేశిని చూశాను. మన ఇంటి

మూలకథ : పెర్ల్. ఎస్. బక్

గుమ్మం కంటే పొడుగ్గా ఉన్నాడు వాడు, బురదరంగు వెంట్రుకలు, చేప కళ్ళ లాంటి కళ్లు, చూడగానే ఎవరైనా చెప్పొచ్చు- మనలాగా వుండని ఏ వెధవైనా జపాను వాడేనని"

ఆమె చెప్పింది శ్రద్ధగా విన్నారు అందరూ. ఊరికంతా పెద్ద దిక్కు కావటం వల్ల, ఆమె ఏదైనా చెబితే, సాధారణంగా దానికి తిరుగుండదు.

కానీ చిన్నపిగ్ తన అలవాటు కొద్దీ దీన్ని కూడా ఒప్పుకోకుండా, "బామ్మా, వాళ్లు మనకు కనిపించరు. ఆకాశంలో గాలిమోటారులో దాక్కుంటారు"అన్నాడు. ముసలివాంగ్ వెంటనే ఏమీ బదులు చెప్పలేదు "నా కళ్ళతో నేను చూసేవరకూ గాలిమోటర్ అనేదాన్ని నేను నమ్మను" అని ఖచ్చితంగా అనేదే ఇది వరకైతే, కానీ ఆమె నమ్మకంతో పనిలేకుండా చాలా జరిగిపోయాయి. మాటవరసకు మహారాణి చనిపోయిందంటే ఆమె నమ్మలేదు. కానీ ఆమె చచ్చిపోయింది. అట్లాగే, ఆ ముసలమ్మ రిపబ్లిక్ రాజ్యాన్ని కూడా నమ్మలేదు. నిజానికి అందుక్కారణం అసలు అదేమిటో ఆమెకు తెలియదు. ఇంకా రిపబ్లిక్ అంటే ఏమిటో ఆమెకు తెలియదు కానీ, అలాంటిదేదో ఉందని చాలా కాలం నుండీ అందరూ అనుకోవటం వింటూనే వుంది. అందుకని, మౌనంగా ఉండిపోయింది అంతా కూర్చుని ఉన్న ఆ చెలియలి కట్టని నిశ్చలంగా చూస్తు. నది చాలా ప్రశాంతంగా, హాయి గొలుపుతూ వుండటంతో,వరదలు రాకపోతే, ఆ పెరిగిన మట్టం వల్ల ప్రమాదం ఏమీలేదని నిశ్చయించుకుంది.

"జపానువాడు అనే దాన్ని నేను నమ్మను" అంది నాఫీగా.

ఆ మాటకు అంతా నవ్వుకున్నా ఎవరూ ఏమీ మాట్లాడలేదు. ఆ ముసలమ్మ మీద అభిమానం వున్న చిన్నపిగ్ భార్య చిలుంగొట్టం వెలిగించింది. దాన్ని పీలుస్తుండి పోయింది ముసలివాంగ్.

"చిన్నపిగ్, ఓ పాట పాడు" అన్నారెవరో.

గొంతెత్తి ఒక పాత పాట మొదలెట్టాడు చిన్నపిగ్. ఆ పాట వినడంతో ముసలివాంగ్ జపాను వాణ్ని మరిచిపోయింది. చల్లని సాయం సమయం. ఆకాశం నీలంగా వుంది. కట్టమీద వున్న విల్లో చెట్లు చిక్కటి నీళ్ళల్లో కూడా స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. అంతా ప్రశాంతంగా వుంది. ఆ ప్రశాంతిని భగ్నం చేసే శక్తి దేనికీ లేదు. ఒక మానవ మాత్రుడైన జపాను వాడెంత.

"ఈ గాలిమోటార్ల గురించి నాక్కొంచం అనుమానంగానే వుంది" అంది, ఆ ముసలమ్మ, చిన్నపిగ్ పాడటం ఆపగానే.

కానీ ఆమెకు బదులియ్యకుండానే అతను మరో పాట అందుకున్నాడు. వేసవి సాయంకాలాలు అలా కట్టమీద గడటం ముసలివాంగ్ కు అలవాటు. మొట్టమొదటిసారి అలా కట్టమీద కూర్చున్న

అనువాదం : వినయ్

ప్పుడు తనకు పదిహేడేళ్లు. అప్పుడు తను కొత్త పెళ్ళికూతురు. తన భర్త వాంగ్ *1 ఇంట్లోంచి బైటికెళ్ళి, కట్ట పైకి రమ్మని కేకేశాడు. తనను చూసి మగవాళ్ళంతా అరుపులతో గోలచేసి, హాస్యం పట్టిస్తే, ఆడవాళ్ళ మధ్యకు వెళ్ళి దాగుండి పోయింది ఐతే వాళ్ళంద రికీ తను బాగా నచ్చింది. "జున్నుముక్క లాంటి పిల్ల" అన్నారందరూ, వాంగ్‌ను అభినందిస్తు "పాదాలు కాస్త మోటుగా వున్నాయి" అన్నాడు వాంగ్, తనను తక్కువ చేసినట్టుగా *2 కానీ అతనికి తను బాగా వచ్చిందని తను కనిపెట్ట గలిగింది. అంతటితో బెదరు, సిగ్గు పారి పోయాయి,

కానీ, పాపం అమరదృష్టవంతుడు వయసులో వుండగానే నీళ్ళలో, మునిగి చసిపోయాడు. బౌద్ధ సంప్రదాయాల ప్రకారం ఆతనికి స్వర్గ ప్రాప్తి కలిగించ టానికి ఆమెకు చాలా సంవత్సరాలు పట్టింది. అప్పటికీ ఏమీ కాలేదు. ఇంకా పది డాలర్లు ఖర్చుపెట్టాలని పూజారి అన్నప్పుడు- ఆమెకు తన కొడుకు, పొలమూ, బాధ్యతలూ గుర్తుకొచ్చి కాస్త విసుగొచ్చింది.

"పరిశుద్ధి చేయబడి, పాపకూపం లోంచి బైటపడటానికి ఇంకా ఎంత మిగి లున్నాడు" అంది.

"ఇక ఒకడి చెయ్యి ఒక్కటే" అన్నాడు పూజారి, ఆమెకు ఉత్సాహం కలిగించ డానికి ప్రయత్నిస్తు.

"ఒక్క చెయ్యి మాత్రమే ఐతే, ఆయన లాక్కోగలడు" అన్నది నిశ్చ యంగా.

ఆ వెర్రిబాగులోడు వెళ్ళడా స్వర్గా నికి-అని ఆమె తరచుగా ఆశ్చర్య పడుతూ వుంటుంది. రాత్రిళ్ళు పడుకు న్నప్పుడు ఆమెకు అస్పష్టంగా వాంగ్ అక్కడే పడుకున్నట్టు తోచేది. తనను స్వర్గానికి పంపడానికి ఆమె చేయవలసిన కర్మకాండ కోసం వేచిచూస్తున్నట్టు అని పించేది. ఐతే, ఏదో ఒకరోజు బహుశా, చిన్నపిగ్ భార్య తొలిచూలు పండినరోజున ఆ ముసలమ్మ, వాంగ్ కర్మకాండ తప్ప కుండా పూర్తిచేస్తుంది.


"మామ్మా, చీకటి పడుతూంది. నువ్విక లోపలికెళ్ళు. నది మట్టంకూడా పెరుగుతూంది" అన్నది చిన్న పిగ్ భార్య వాంగ్‌తో.

"అఁఅఁ నేనూ అదే అనుకుంటు న్నాను" అని అన్నప్పటికే ఆమెలో

---

1. 'వాంగ్' అనేది మగపేరు. భార్యల్ని మగవారి పేరుతో 'మిసెస్'అని చేర్చి వాడటం ఆంగ్లసాహిత్యంలో మామూలే.

2. సిగ్గు వ్యక్తంచేయటం, పాదాలు దాచుకోవటం ద్వారా వ్యక్తం చేస్తారు చైనా స్త్రీలు. పాదాలు దాచుకోని స్త్రీని 'సిగ్గులేనిదాని'గా ఒప్పుకుంటారు. అందా నికి కూడా చిన్నగావున్న పాదాలని ఒక కొలమానంగా చైనీయులు పరిగ ణిస్తారు.



ఎంతమాత్రం తొందరపాటు కనిపించ లేదు.

మంచి చెడులు కలిసి పోతున్నట్టుగా వున్న ఆ నదివైపు ఓ క్షణ పాటు చూసింది. అదుపులో వున్నప్పుడు అది పొలాన్ని తడుపుతుంది. అదేనది, అదుపు తప్పినప్పుడు పెనుభూతంలాగా పొంగి పొర్లుతుంది. తన భర్త, నిర్లక్ష్యంగా వుండి, అలాంటి సమయంలోనే నీళ్ళల్లో కొట్టుకుపోయాడు. ఎప్పుడూ ఆ కట్టకు మార్పులు చేస్తూ, దాని ఎత్తునుపెంచుతూ, ఎప్పుడూ ఆ కట్టమీదే వుండేవాడువాంగ్. చివరికి ఓ సారి, రాత్రి నది పొంగి కట్టను తెంచుకుని పారింది. అది చూడ గానే వాంగ్ ఇంట్లోంచి బైటికి పరుగు తీశాడు. తను పిల్లాణ్ని ఎత్తుకుని,కప్పు మీదకి ఎక్కింది. అలా ఆయన ఏటి పాలయ్యాడు. సరే, తరువాత, వాళ్లు నదిని అదుపు చేసి, కట్టను కట్టు దిట్టం చేశారు. రోజూ తను స్వయంగా కట్ట పైకెక్కి దాని పొడుగునా నడిచి పరీ క్షించేది. నిజానికి అది ఊరి వాళ్ల బాధ్యత. వాళ్ళంతా నవ్వుకుంటూ "మళ్లీ ఏమైనా జరిగినా, మన బామ్మ చెబుతుం దిలే" అనుకునే వాళ్లు.

ఆ ఊరిని నదికి దూరంగా జరపాలనే ఆలోచనే వాళ్లకెప్పుడూ రాలేదు. వాంగ్ వంశ అక్కడ తరతరాలుగా నివశి స్తూంది. తరువాత తరాలవాళ్ళు ఊహిం చలేనంతటి భయంకరమైన వరదల్ని చూశారు, తప్పించుకున్నారు. ఆ నదితో పోరాటం జరిపారు.

చిన్న పిగ్ ఒక్క సారిగా పాడటం ఆపి,

"చంద్రుడొస్తున్నాడు" అని అరి చాడు. "అలా రావటం మంచిది కాదు. వెన్నెల రాత్రిళ్ళు గాలి మోటార్లు బైటి కొస్తాయి" అన్నాడు.

"ఈ గాలి మోటార్ల గురించి ఇవన్నీ నీ కెవడు, చెప్పింది?" అంది ముసలి వాంగ్ - "నాకు మాత్రం పెద్ద తల నొప్పిగా వుంది నీతో" అంది చికాగ్గా.

అందరూ మౌనంగా వుండిపోయారు. చిన్న పిగ్ భార్య మోచేయి పట్టుకుని, నిశ్శబ్దంగా కట్టమీదనుంచి దిగి, ఊళ్లోకి నడిచింది వాంగ్ భార్య. ఆమె వెనకాల మిగతా వాళ్లు ఒకరి వెనుక ఒకరు నెమ్మదిగా దిగి పడ లకు చేరుకున్నారు. ఆమె ఉండగా ఎవ్వరూ కదలక పోయినా, ఆమె వెళ్ళిన తరువాత మాత్రం ఎవ్వరూ ఉండలేదు.

ఆ ముసలమ్మ తన పడక మీదికి చేరుకుంది. చిన్న పిగ్ భార్య ఆ మంచానికి కట్టిన నీలి దోమ తెరల లోపల, ప్రశాంతంగా పడుకుంది. జపాను వాళ్ళు ఎందుకు పోట్లాడుతారా అని సతమతమవుతూ కాస్సేపు ఆలోచించింది. కసాయి మనుషులకు మాత్రమే యుద్ధాలంటే యిష్టమేమో. ఆమె ఊహలో భీకరంగా వున్న కరుకు మనుషులు కదిలారు. వాళ్లే వస్తే, వాళ్ళను సముదాయించాలి. వాళ్ళను టీకి పిలిచి, నేలను నమ్ముకుని ప్రశాంతంగా జీవిస్తున్న తమ ఊళ్లోకి వాళ్లు ఎందుకు రాకూడదో సకారణంగా వివరించాలి....

ఆ ఆలోచనల్లో పడి, జపాను వాళ్లు వచ్చారన్న చిన్న పిగ్ భార్య మాటను పట్టించుకోలేదు. మెల్లిగా లేచి, "టీ ఇవ్వవే" అంది.

"సమయం లేదు మామ్మా. వాళ్లు వచ్చేశారు" అంది చిన్న పిగ్ భార్య

"ఎక్కడికి?" గట్టిగా అంది వాంగ్ భార్య, పూర్తిగా నిద్రమత్తు వదిలించుకుని.

"ఆకాశంలోకి"


అంతా బైటికి నడిచారు. పొద్దు పొడుస్తున్న నిర్మలమైన ఉషస్సమయం అది. ఆకాశంలోకి చూడ నారంభించారు. రాబందుల్లాగా తిరుగుతూన్న పక్షుల్లాంటి ఆకారాలు కనిపించాయి.

"ఏమిటవి?" అరిచింధా ముసలమ్మ.

అదే సమయంలో, తెల్ల వెండి గుడ్డు లాంటిదేదో ఊరికి ఆ చివరగా వున్న పొలంలో పడింది. పెద్దగా ధూళి ఆకాశంలోకి లేచింది. అంతా అక్కడికి పరుగుతీశారు. ముప్పై అడుగుల వెడల్పున్న చెరువులాంటి గొయ్యికనిపించింది అందరూ దిగ్భ్రాంతితో నోరు మెదపలేకపోయారు. వాళ్లు ఆశ్చర్యం లోంచి తేరుకునేలోగానే ఆ వెండి గుడ్లు వరుసగా ఒకదాని వెనకొకటి పడటం ఆరంభించాయి. అందరూ తలా ఒక వైపు పరుగు లంకించుకున్నారు.

ఆ ముసలమ్మ వాంగ్ భార్య తప్ప అంతా పరుగు తీస్తున్నారు. చిన్న పిగ్ భార్య ఆమె చెయ్యి పట్టి లాగింది. కానీ, ఆ ముసలమ్మ చెయ్యి విదిలించుకుని, ఆ చెలియలి కట్టకు ఎదురుగా కిం కూచుండి పోయింది.

"పరిగెత్తటం నా వల్ల కాదు. పుట్టి బుద్ధెరిగి నప్పట్నించీ, ఈ డెబ్భైఏళ్లలో నేనెప్పుడూ పరిగెత్తలేదు. మీరువెళ్లండి" అంది. అటూ ఇటూ చూసి," చిన్న



పిగ్ ఏడే?" అంది. అతనెప్పుడో వెళ్ళి పోయాడు. "వాళ్ల తాతలాగే, పరిగెత్త డంలో వాడు ఎప్పుడూ ముందే" అంది.

చిన్న పిగ్ భార్యకు ఆ ముసల మ్మను వదిలి వెళ్లటానికి మనసొప్పలేదు. కానీ పారిపోక తప్పదని ఆ ముసలమ్మ చెప్పినప్పుడు తప్పలేదు.

"చిన్నపిగ్‌కు ఏమన్నా ఐతే, కనీసం వాడి కొడుకన్నా బ్రతికుండాలి" అంది చూలుతో వున్న ఆ పిల్లను చూస్తూ అప్ప టికీ కదలక పోవటంచూసి.

"వెళ్ళవే. తొందరపడు" అంది హెచ్చరికగా.

ఇష్టం లేకున్నా, విమానాల హోరులో ఒకరి మాటలు మరొకరికి వినిపించని కారణాన, మరేమీ మాట్లాడలేక, మిగతా వాళ్ళతో కలిసి వెళ్ళిపోయింది, చిన్న పిగ్ భార్య.

అంతా జరిగి కొద్ది నిమిషాలే ఐనా, అప్పటికి ఆ ఊరు పాడుపడిపోయినట్ట యింది. విరిగిన దూలాలు, గోడల్లేని కప్పులు, శిథిలాలతో మిగిలి పోయింది. ఒక్కరూ లేకుండా అంతా వెళ్ళిపో యారు. వెళ్లేటప్పుడు అందరూ ఆ ముస లమ్మను రమ్మన్నప్పుడు, ఆమె సంతో షంతో—

"వస్తున్నా, వస్తున్నా" అంది వెనక నుంచి

కానీ ఆమె వెళ్లలేదు. తను ఎన్నడూ ఊహించి ఎరుగని ఆ ఊరి దృశ్యాన్ని చూస్తూండి పోయింది. నిశ్శబ్దంగా ఎక్క ణ్నించి వస్తున్నాయో అంతు పట్టకుండా మరిన్ని విమానాలు వచ్చి, మొదటి వాటి పైన దాడిచేశాయి. గోధుమ పంటమీదుగా సూర్యుడు ఎగబాకుతున్నాడు. ఆ నిర్మల మైన వేసవి వాతావరణంలో విమానాలు

ఒక దాంతో ఒకటి పోట్లాడుకు న్నాయి. అదంతా ముగిసాక, మెల్లిగా ఊళ్లోకి వెళ్లి, ఏమైనా మిగిలిందేమో చూడాలనుకుంది. అక్కడొక్కటీ,ఇక్క డొకటీ, ఇళ్ళ కప్పులకు ఆసరాగా ఒకటి రెండు గోతలు నిలుచున్నాయి. అక్క ణ్నించి ఆమెకు తనఇల్లు కనిపించదు యుద్ధం ఆమెకు తెలియందేమీ కాదు.ఒక సారి బందిపోటు దొంగలు వాళ్ళఊరిని కొల్లగొట్టి అప్పుడు కూడా ఇళ్ళు తగల బెట్టారు అదే ఇప్పుడు మళ్ళీ ఓ సారి జరిగింది. అంతే తగలబడే ఇళ్ళను ఎవరైనా చూసి ఉండవచ్చు కా ,ఆకా సంలో ఆ వెండి రాబందుల యుద్ధాన్ని మాత్రం ఎవరూ చూసి ఉండరు. అసలవి ఏమిటో, ఏ ఆధారం లేకుండా ఆకా శంలో ఎలా నిలబడ్డాయో ఆమెకు తెలియదు. పెరుగుతున్న ఆకలితో, చూస్తుండి పోయింది అక్కడే కూచుని.

"కనీసం ఒకదాన్ని దగ్గర్నించి చూస్తే బావుణ్ణు" అంది పైకి. అదే క్షణంలో, ఆమెమాటకు జవాబులాగా, ఆ ఎగుతున్న వాటిలో ఒకటి కిందపడ నారంభించింది. రెక్కలు తెగిన పక్షి లాగా అది గాలిలో పల్టీలు కొడుతూ, అంతకు ముందు రోజే చిక్కుళ్ళ కోసం చిన్న పిగ్ దున్నిపెట్టిన పొలంలో పడి పోయింది. ఒక్కక్షణం తరువాత ఆకా శం బోసిగా, ఖాళీగా అయ్యింది. ఆదెబ్బ తిన్న లోహపక్షి, ఈ ముసలమ్మ తప్ప అక్కడ ఎవ్వరూలేరు.

మెల్లిగా లేచినిలుచుందా ముసలమ్మ. ఆ వయసులో ఆమెకు దేనికీ భయపడా ల్సిన అవసరం లేదు. అక్కడికి వెళ్లి, అదేమిటో చూడాలని నిశ్చయించుకుంది. అలా అనుకున్న వెంటనే, వెదురుకర్ర మీద వంగుతూ, పొలాల మధ్యగా దారి చేసుకుంటూ నడవ నారంభించింది. ఆ ఆకస్మిక నిస్తబ్ధంలో, ఎక్కణ్నించో వచ్చిన రెండు మూడు కుక్కలు ఆమెతో నడవసాగాయి. పడిపోయిన విమానం దగ్గరకు వెళ్ళగానే, కుక్కలు మొరగడం ఆరంభించాయి, చేతికర్రతో వాటిని అది లించింది.

"హుష్! అరవకండి. ఇప్పటికే నా చెవుల తుప్పు వదిలిపోయింది" అంది.

ఆ విమానాన్ని పరిశీలించ వారంభిం చింది.


"లోహమే" అంది కుక్కలతో మాట్లాడుతూ.

"వెండి. అనుమానం లేదు" మళ్ళీ అంది. కరిగిస్తే, దాంతో వాళ్ళంతా ఐశ్వర్యవంతులై పోతారు.

దగ్గరగా పరీక్షిస్తు, దాని చుట్టూ తిరి గింది. ఎట్లా ఎగిరింది ఆకాశంలో ఎలా నిలుచో గలిగింది? పాడై పోయినట్టుంది. లోపల ఎలాంటి కదలిక గానీ, శబ్దం గానీ లేదు అది తెరిచివున్న వైపుకు వెళ్ళి చూసింది. ఒక పడుచు కుర్రాడు చిన్న సీటుకు అతుక్కుని కనిపించాడు. కుక్కలు మళ్ళీ తలెత్తాయి గానీ, మళ్ళీ అదిలించటంతో ఊరుకున్నాయి,

"ప్రాణం వుందా పోయిందా?"మర్యా దగా అడిగింది.

ఆమె మాటకు ఆ కుర్రాడు కొద్దిగా కదలాడు కానీ, ఏమీ మాట్లాడలేదు



మరింత దగ్గరికి వెళ్ళి, అతను ఉన్న స్థలంలోకి వంగి చూసింది. ఒకవైపు గాయంలోంచి రక్తం కారుతూంది.

"దెబ్బ తగిలినట్టుంది" అంది.

నాడి చేతిలోకి తీసుకుని చూసింది. వెచ్చగానే తగిలింది, కానీ నాడి అందటం లేదు. ఆమె వదలగానే, ప్రాణం లేనట్టు పడిపోయిందతని చేయి. ఒకసారి పరిశీలనగా ఆ కుర్రాడివైపు చూసింది. నల్ల వెంట్రుకలూ, ముదురు చర్మమూ-చైనీలాగా ఉన్నా, చైనీలాగా అనిపించటం లేదు.

"దక్షిణాది వాడు అయ్యుండాలి" అనుకుంది. సరే, ఏమైనా అతను ప్రాణాలతో వున్నాడు. అది ముఖ్యమైంది.

"నువు బైటికొస్తే మంచిది. ఆగాయానికి కొంచెం పసరు రాసి కట్టుకడతాను" అంది.

అతను ఏదో గొణిగాడు సన్నగా.

"ఏమిటంటూవూ?" అంది, అర్థ కాక. కానీ అతను ఏమీ పలకలేదు.

"నా ఒంట్లో ఇంకా సత్తువలే పోలేదు" అనుకుంది ఓ నిశ్చయాని వస్తు. లోపలికి వెళ్ళి, అతని రొము చుట్టూ ఓ చేయివేసి, మెల్లిగా బైటి లాగింది. అదృష్టవశాత్తూ అతను పీ మనిషి, చాలా తేలికగా వున్నాడు అతన్ని నేల మీదకు లాగినాక, అప్పు అతనికి తన కాళ్ళల్లో సత్తువ గుర్తొచ్చి నట్టు, పటుకుకూ లేచి నిలుచుని, ఆమె మీద ఒరిగాడు. అతను పడిపోకుండా పట్టుకుంది.

"ఇకనువ్వు నడిస్తే, మాయిల్లు వున్న దేమో చూసి, అక్కడికి వెళ్ళొచ్చు"

ఆమె మాటకు బదులుగా అతన చాలా స్పష్టంగా ఏదో అన్నాడు. ఆమె విన్నది కానీ అందులో ఒక్కమాటైన అర్థం చేసుకోలేక పోయింది.

"ఏమిటీ?" అని అడిగింది.

అతను కుక్కలవైపు చూపించాడు. వెనక కాళ్ళమీద లేచి, నిలబడి, అవి అతని మీద దాడి చేయబోతున్నట్టు చూస్తున్నాయి. అతను మళ్ళీ ఏదో అంటూ కింద పడ్డాడు. కుక్కలు అతని మీదకు ఉరకడంతో, ఆమె వాటిని చేత్తో గట్టిగా అదిలించింది.

"దూరంపొండి. అతన్ని చంపేపని మీకెవరు చెప్పారు?" అంది అరుస్తూ "మీకు" అన్న పదాన్ని వత్తి పలుకుతూ.

కుక్కలు దూరంగా పోవటంతో, అతన్ని తన వీపు కానించుకుని తడబడుతున్న అడుగులతో, ఓ చేత్తో కర్ర మీద ఆనుకుని, అతన్ని సగంమోస్తు, సగం యీడుస్తు, ఊరివైపు దారితీసింది. అతన్ని ఓ వీధి దగ్గర వదిలేసి, కుక్కల్ని వెంట బెట్టుకుని, తన ఇంటి వైపు దారి తీసింది.

ఆమె యిల్లు పూర్తిగా మట్టిలో కలిసి పోయింది. ఆస్థలం సులభంగానే గుర్తు పట్ట గలిగింది.. కట్ట నీటి ద్వారానికి సరిగ్గా ఎదురుగా వుంటుందా ఇల్లు. ఆమె ఎప్పుడూ ఆ నీటి ద్వారాన్ని పరిశీలిస్తూ ఉండేది. ఏమాయో, మహత్తో జరిగినట్టు ఆనీటి ద్వారం మాత్రం చెక్కు చెదర లేదు. ఇల్లు కట్టుకోవడం పెద్ద పనికాదు. కాకపోతే ప్రస్తుతానికి ఇల్లనేది లేదు. అంతే.

ఇక వెనక్కి తిరిగి, ఆ కుర్రాడి దగ్గరికి వెళ్ళింది.

అతను అక్కడే, ఆమె ఎలా వదిలి వెళ్ళిందో అలాగే ఉన్నాడు. కట్టపక్కన పాలిపోయిన మొహంతో కోటు విప్పి అందులోంచి ఒక చిన్న సంచీలోని ఏదో సీసా బైటికి తీశాడు. ఏదో అన్నాడు మళ్ళీ. ఆమెకు ఏమీ అర్థం కాలేదు. అతను చేసిన సైగల్ని బట్టి, కట్ట నీళ్ళడుగుతున్నాడని గ్రహించి, వీధిలో పగిలిపోయివున్న ఓ కుండ పెంకు తీసుకుని కట్టపైకెక్కి, నదిలోంచి నీళ్ళు తీసుకొచ్చి, అతని గాయం కడిగింది. అతను తీసిచ్చిన కట్టుగుడ్డను, అతను చేస్తున్న సైగలననుసరిస్తు, గాయానికి కట్టింది. అంతసేపూ అతను ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తునే ఉన్నాడు కానీ ఆమెకు ఏమీ అర్థం కాలేదు.

"మీది దక్షిణాది అనుకుంటా"అంది. అతను చదువుకున్న వాడి లాగా చాలా చురుకయిన వాడి లాగానూ కనిపిస్తున్నాడు. "మీ భాష వేరని విన్నాను" అంది. నవ్వుతూ, అతనితో కలుపుగోలుగా ఉండాలని కోరుతున్నట్టుగా. కానీ మగతగా, నీరసించిన కళ్ళతో ఓసారి ఆమె వైపు చూడటం మినహా అతను మరేమీ చేయలేదు.

"మనకేమైనా తినడానికి దొరుకుతుందేమో చూస్తాను" అంది ఉత్సాహంగా.

అతనేమీ బదులియ్యలేదు. వెనక్కి ఒరిగి, భారంగా ఒత్తిగిలి, ఆకాశంలోకి చూస్తుండి పోయాడు, ఆమె మాటలు విననట్టుగా.

"కాస్త ఎంగిలి పడితే నీకైనా నాకయినా మంచిది"— అంది వెళ్ళి



పోతూ. ఆమెకు భరించలేనంత ఆకలిగా అనిపిస్తుంది.

రొట్టెల దుకాణంలో ఏమైనా రొట్టెలుండ వచ్చునని తోచిందా ముసలమ్మకు. దాని మీద దుమ్ము, ధూళి ఏదయినా పడి వున్నప్పటికీ, అది కడుపు నింపకపోదు. వెళ్ళిచూడాలి- అనుకుంది. వెళ్ళేముందు ఆ సిపాయిని కట్టపైన పెరిగిన చెట్టు నీడలోకి లాగింది. రొట్టెల దుకాణానికి దారి తీసింది. కుక్కలు ఆమెను అనుసరించాయి.

అన్నిటిలాగే రొట్టెల దుకాణంకూడా శిథిలమైపోయింది. ఒక్క పురుగు కూడా లేదక్కడ. కూలిపోయిన గోడలు తప్ప ఏమీ కనిపించ లేదు. అంతలోనే, ఓ వైపు కప్పుకి ఆధారంగా నిలబడిన ద్వారంలోపలే రొట్టెలు కాల్చే పెనం వుంటుందన్న విషయం గుర్తుకొచ్చింది. ఆ ద్వారంలో నిలబడి, వంగి పోయిన కప్పు కిందుగా చేతిని లోపలికి పోనిచ్చింది. కర్ర పెట్టె తగిలింది. దాని కిందనే కాల్చిన రొట్టెలుండాలి. చేతికి సున్నమూ మట్టీ తగులుతున్నా అతి జాగ్రత్తగా లోపల తడిమి చూసింది. చివరకు, ఆమె వేళ్ళకు మెత్తగాతగిలింది రొట్టె. నాలుగు రొట్టెల్ని బయటికి తీసింది.

"నాలాంటి మొండిఘటం అంత సులభంగా చచ్చిపోదు" అనుకుంది తనకు తానే సంతోషంగా. వెనక్కి తిరిగి, ఒక రొట్టె తింటూ నడవసాగింది, ఓ వెల్లుల్లి పాయ, ఓ గ్లాసుడు టీ నీళ్ళు వుంటే బావుండేది కానీ ఇలాంటి పరిస్థితిల్లో ఎవరికైనా, అనుకున్నవన్నీ దొరకవు కదా అనుకుంది.

అదే సమయంలో ఆమెకు ఎవరో మాట్లాడుకోవటం వినిపించింది. అంతకు ముందు సిపాయిని పడుకోబెట్టిన చోటుకి

వచ్చేసరికి, ఎక్కణ్నుంచి వచ్చారోగానీ, కొంత మంది సిపాయిలు అతని చుట్టూ గుంపుగా చేరివున్నారు. అప్పటికి కళ్ళు మూతలుపడి వున్న ఆ గాయపడిన సిపాయి వైపు చూస్తున్నారంతా.

"ఈ జపాను వాడు నీకెక్కడ దొరికాడవ్వా" అరిచారు వాళ్ళు.

"ఏ జపాను వాడు?" అంది, వాళ్ళ వైపుగా వస్తు ఆ ముసలమ్మ.

"వీడే"

"ఇతను, జపాను వాడా?" ఆశ్చర్యంగా అడిగింది తెల్లబోయి. "మరి... అచ్చు మనలాగే వున్నాడు? ఆ కళ్ళు, ఆ ఒళ్లు..."

"జపాను వాడే" గట్టిగా అన్నాడు వాళ్ళలో ఒకడు.

"అలాగా" అంది తాపీగా. "అతను ఆకాశంలోంచి పడిపోయాడు."

"ఆ రొట్టె ఇలా ఇవ్వు" మరొకడన్నాడు.

"తీసుకో. అతనికోసం ఈ ఒక్కటి తప్ప అన్నీ తీసుకోండి" అంది.

"ఒక జపాను గాడిదకు, ఇంత మంచి రొట్టె" అన్నాడు ఆ సిపాయి.

"అతనిక్కూడా ఆకలి వేస్తుందనుకుంటాను" అంది ముసలి వాంగ్ భార్య. ఆమెకు ఈ మనుషులంటే అయిష్టత ఏర్పడ సాగింది. ఆ మాటకొస్తే, ఆమెకసలు సైనికులంటేనే గిట్టదు.

"ఇక మీరు వెళ్ళిపోతారనుకుంటాను. మా ఊరు ఎప్పుడు ప్రశాంతంగా వుంటుంది. ఇక్కడ మీకేం పని?" అంది.

"ఆఁ ఆఁ చాలా ప్రశాంతంగానే వున్నట్టు కనిపిస్తోంది, వల్లకాడులాగా. ఇదంతా ఎవరు చేశారో తెలుసా అవ్వా? జపాను వాడు"

"కావచ్చు. నేనూ అలాగే అనుకున్నాను. కానీ, ఎందుకు చేస్తున్నారో నాకు అంతు పట్టడంలేదు."

"ఇంకెందుకు, వాళ్ళకు మన భూమి కావాలి. అందుకే."

"మన భూమి... వీల్లేదు. ఎంత మాత్రమూ వీల్లేదు."

"అవును" అందరూ అరిచారు.

ఐతే, రొట్టె తింటూ ఇలా మాట్లాడుతూనే, వాళ్లు తలోవైపుగా నిలుచుని, తూర్పు దిక్కుకేసి తదేకంగా చూడసాగారు.

"ఎందుకట్లా తూర్పు దిక్కు చూస్తోన్నారు?" అడిగింది వాంగ్ భార్య.

"అటునుంచి జపాను వాళ్లు వస్తున్నారు"-ఆమెదగ్గర్నుంచి రొట్టె తీసుకున్నతను బదులిచ్చాడు.

"ఐతే, మీరు పారిపోతున్నారా?" ఆశ్చర్యంగా అడిగింది.

"మేం చాలా కొద్దిమందిమే వున్నాం. అదీకాక మేము ఒక ఊరు కాపాడాల్సి వుంది. అదే, పావో ఆన్ ఊరు. అదీ" ఏదో చెప్పబోయాడతడు, పశ్చాత్తాప పడుతున్నట్టుగా.

"పావో ఆన్ నాకు తెలుసు"-అంది అతనికి మధ్యలో అడ్డు తగులుతూ వాంగ్ భార్య. "నాకా ఊరు కొత్తదేం కాదు. నా చిన్నప్పుడు అక్కడే వున్నాను. పెద్ద బజార్లో టీ కొట్టు పావో తెలుసా

మీకు? అతను మా అన్న. వాళ్ళంతా బావున్నారా?" అంది.

"అంతా పోయారు. జపాను వాళ్ళు ఆ ఊరి వారందర్నీ చంపి ఆ ఊరు ఆక్రమించుకున్నారు. సీమ తుపాకులు, మర ఫిరంగులు తీసుకుని పెద్ద పెద్ద పటాలాలు వచ్చాయి. ఇంక మేం ఏం చేయగలం చెప్పు?"

"అంతే. అంతే." ఒప్పుకుంది ఆ ముసలమ్మ. ఆమెకు బాగా అలసి పోయినట్లుగా, చాలా భారంగా అనిపించింది. ఉన్న ఒక్క అన్నా పోయాడన్నమాట. ఇక తన పుట్టింటి వాళ్ళలో మిగిలింది తనొక్కతే.

ఆ సిపాయీలు ఆమెను వదిలి వెళ్ళనారంభించారు.

"ఆ ముచ్చువెధవలు వస్తూవుంటారు. ఇంక మేం వెళ్ళిపోవటం మంచిది." అన్నారు. అంతలోనే, ఆమె దగ్గర్నించీ రొట్టె తీసుకున్నవాడు, ఆ గాయపడిన

సిపాయి వైపుగా, కిందికి చూశాడు. అతని కళ్ళు మూసుకుని వున్నాయి. ఎలాంటి కదలికా లేదు.

"వీడు చచ్చిపోయాడేనా?" అడిగాడు.

వాంగ్ భార్య జవాబుచెప్పబోయేంత లోనే, విచ్చుకత్తి తీశాడు.

"చచ్చినా, బతికినా, ఒకటి రెండు పోట్లు పొడుస్తాను" అన్నాడు.

కానీ ఆ ముసలమ్మ అతని చేయి దూరంగా లాగింది.

"వద్దు. అతను చచ్చిపోయివుంటే, అతన్నిలా ముక్కలు ముక్కలుచేయటం మంచిది కాదు. మేం బౌద్ధులం." అది కాస్త మందలింపుగా, అధికారయుత స్వరంతో.

ఆ సిపాయి నవ్వి, "ఆఁ సరే సరే. వాడెలాగూ చచ్చాడు" అన్నాడు. అంతలో తన తోటి వాళ్ళు అప్పటికే చాలా దూరం పోయి ఉండటం చూసి, వాళ్ల వెనక పరిగెత్తాడు.

అతను జపాను వాడా? నిజంగానా? ఆ కదలిక లేని మనిషితో వదిలేయబడిన వాంగ్ భార్య ఆలోచించసాగింది. అతనివైపు పరీక్షగా చూసింది. చాలా చిన్న కుర్రవాడు. కళ్లు మూసుకుని వున్నాడు. చాలా చిన్న వయసు. లేత మొహం. నాడి చూసింది. కొట్టుకుంటున్నట్టు లేదు. అతని మొఖం దగ్గరికి వంగి, తాను తినకుండా దాచిన రొట్టె ముక్క నోటి దగ్గర పెట్టింది.

"తిను" గట్టిగా, స్పష్టంగా అంది.

"రొట్టె తెచ్చాను" మళ్లీ అంది.


ఏమీ బదులు రాలేదు. ఖచ్చితంగా అతను చచ్చిపోయాడు. తను రొట్టెతీసుకు రావడానికి వెళ్ళినప్పుడే అతను చచ్చిపోయివుండాలి.

ఇక చేసేదేమీ లేదు. ఆ రొట్టె తనే తినడం తప్ప. ఆ పని పూర్తిచేశాక, తను చిన్న పిగ్‌తో కలిసి ఊరి వాళ్ల లాగా పారిపోనందుకు ఆమెకు కాస్త ఆశ్చర్యం వేసింది. సూర్యుడు క్రమ క్రమంగా ఆకాశం లోకి ఎగబాకుతున్న కొద్దీ, వేడి తీవ్రత ఎక్కువవుతూంది. వాళ్ళతోపాటు పోయి వుంటే బావుండేది సరే, ముందు కట్టపైకెక్కి ఎటు వెళ్లే బావుంటుందో చూసుకోవాలి. వాళ్లు పడమరవైపు వెళ్లారు. కానీ, కను చూపు మేరలో అటువైపు అంతా శూన్యంగా కనిపిస్తూంది. కట్ట పైకెక్కితే ఆ పక్క ఊరు కనిపిస్తుంది. బహుశా వాళ్లంతా అక్కడే వుండి వుంటారు.

ఇక మెల్లగా కట్టపై కెక్కడం ప్రారంభించింది. పైన కాస్త చల్లగా వుండి, హాయిగా అనిపించింది. కానీ అంతలోనే కట్టను దాదాపు పైదాకా వచ్చిన నదిని చూడగానే దిగ్భ్రాంతి కలిగింది. చివరిక్షణంలో ఎందుకలా పెరిగింది!

"ఛూ! ముసలి రాక్షసీ" కోపంగా అరిచింది. నీది దేవుడికి వినిపిస్తే వినిపించనీ. అలా కష్టాల్లో వున్నప్పుడు వరదలతో భయపెట్టజూచేవాడు దేవుడుకాదు రాక్షసుడే.

చేతులూ, ముఖమూ కడుక్కుంది. నీళ్ళతో. ఎక్కడో అప్పుడే కురిసిన వర్షం నీళ్లు కలిసినట్టుగా నీళ్లు చల్లగా



వున్నాయి. లేచి నిలబడి చుట్టూ చూసింది. దూరంగా పడమరన, పక్కఊరి పొలిమేర, అటువైపు పరుగెడుతున్న ఇంతకు ముందు సిపాయిలూ కనిపించారు. తనూ ఆ ఊరికి వెళ్ళటం మంచిది. చిన్నపిగ్, వాడి భార్యా తన కోసం వేచిచూస్తు వుంటారక్కడ!

ఇక కట్ట పైనుండి కిందకు దిగే ప్రయత్నంలో ఉండగా, తూర్పు దిక్కుగా దూరంగా ఏదో కనిపించింది. ముందుగా అంతా దట్టంగా పేరుకున్న ధూళి పైకి లేచి ఒక్కసారిగా మబ్బుల్లా తోచింది. కానీ దానివైపు కాస్సేపు పరిశీలనగా చూసేటప్పటికి, నల్ల చీమల్లాగా, మధ్యలో మెరుస్తున్న వెండి రవ్వల్లాగా ఏదో అస్పష్టంగా తోచింది. మరుక్షణంలో అదేమిటో బోధపడింది. అది పెద్ద జన సమూహం, సైనికుల పటాలం. ఏ సైన్యమో తనకు తెలుసు.

“వాళ్ళే జపానువాళ్ళు” అనుకుంది. అవును, ఖచ్చితంగా. వాళ్ళ మీదుగా వెండి గాలిమోటార్లు ఎగురుకుంటూ వస్తున్నాయి. అంతా ఎవరికోసమో వెతుకుతున్నట్టనిపించింది“ నా కోసమో, చిన్నపిగ్, వాడి భార్యకోసమో కాకపోతే మీరు ఎవరికోసం వెతుకుతున్నట్టు? మా అన్న పావోను ఎప్పుడో మీ పొట్టన పెట్టుకుంటిరి” - గొణుక్కుంది తనలో తనే.

తన అన్న చచ్చిపోయిన విషయం అసలు మరిచే పోయింది. ఇప్పుడు గుర్తొచ్చింది. ఎంత మంచి దుకాణమో వాడిది! ఎప్పుడూ శుభ్రంగా ఉంచేవాడు. ఎప్పుడూ మంచి టీ, మంచి మాంసం వున్నా ధర మాత్రం ఒకే రకంగా వుండేది. పావో పెద్దమనిషి, మంచి వాడు. వాడు కాక వాడి భార్య, పిల్లలూ ఏమయ్యారో... అనుమానం లేదు,

ాళ్ళను కూడా చంపే వుంటారు.
ప్పుడు, ఈ జపాను వాళ్లు, తన కోసం
హస్తున్నారు. ఇలా ఆలోచిస్తూ కట్ట
ఎద వుంటే తను వాళ్ళకు సులభంగా
నిపిస్తుందని తోచి, త్వరత్వరగా
ందకు దిగింది.


అలా దిగుతూనే కట్టకున్న నీటి
ద్వారం గురించి ఆలోచించింది. మొద
ట్నుంచీ, ఈ ముసలినది తమకు శాపం
ానే వుంటూ వచ్చింది. ఇప్పుడు కూడా
ఎన్నో పొలాల్ని దోచుకోవాలనే
గాస్తూంది. అది చేసిన ఘోరాలకన్నిటికీ
ది ప్రాయశ్చిత్తం ఎందుకు చేసుకో
ాదదు! అవును, ఎందుకూడదు?
ంచెం సేపు ఆలోచనల్లో ఊగిసలా
ంది. ఆ పడుచు జపాను కుర్రాడు వర
లో కొట్టుకు పోతాడేమో, పాపం.
ాడ ముచ్చటగా వున్నాడు. వాణ్ని
నే కత్తిపోటు తినకుండా కాపాడింది.
ందువల్ల తను వాణ్ని కాపాడలేక
ియినా, ఒకవేళ ప్రాణాలతో వున్నట్ట
ంతే, తన పని అతనికి ఉపకారమే
య్యేది. ఒడ్డుకు ఎత్తుగా లాగింది
కుర్రాణ్ని. మళ్ళీ కిందికి వచ్చింది.

గట్టు తెరవడం తనకు బాగా తెలుసు
మాటకొస్తే, పొలానికి నీరు పెట్టాల్సి
ంతవరకూ ఆ పని చిన్న పిల్లాడికూడా
లుసు. కానీ తనకు మొత్తం గండితెర
ుం తెలుసు. కానీ తెరిచిన తరువాత
ను తప్పించుకునే సమయం వుంటుందా
అన్నదే ప్రశ్న.

"కాటికి కళ్ళు చాచుకున్న ముసలి దాన్ని నేను" తనలో తనే అనుకుంది. ఆ ఒక క్షణం సేపు ఆగింది. చిన్న పిగ్ భార్య ఏ బిడ్డను ప్రసవిస్తుందో చూడకుండానే పోవడం దురదృష్టమే కానీ, అన్నీ చూడటం ఎవరికీ సాధ్యం కాదు కదా. తన జీవితంలో ఎన్నో చూసింది తను. ఏమైనా ఒక మనిషి అనుభవించదగిన జీవితానికి ఎక్కడో ఒక చోట ముగింపు తప్పదు. తను ఇలాంటి ఘట్టంలోనే వుంది.

మళ్ళీ ఓసారి తూర్పువైపు చూసింది. మైదానంలోంచి వస్తున్నారు జపానువాళ్లు. మిణుకు మిణుకున మెరుస్తున్న వెలుగులతో నల్ల చీమల బారులా వేలాది మంది వస్తున్నారు. తను ఈ కట్ట తెరిస్తే, ఉధృతమైన ప్రవాహం పొంగిపొర్లి వాళ్ళందర్నీ కొట్టుకు పోతుంది. ఇక, వాళ్ళు తనవైపు గాని నీ, తన కోసం చూస్తున్న చిన్నపిగ్, వాడి భార్య వైపుగానీ రాలేరు. తన గురించి తనవాళ్ళు తెల్లబోతారు కానీ, ఇలా జరిగి వుంటుందని ఊహించలేరు. ఈ విషయం మంచి కథ అవుతుంది. తను బ్రతికితే అది చెప్పుకుంటూ ఆనందించ వచ్చు.

ఒక నిశ్చయానికి వచ్చేసి కట్టద్వారం వైపు తిరిగింది ముసలి వాంగ్ భార్య. కొందరు గాలి మోటార్లతో యుద్ధము చేస్తారు, కొందరు తుపాకులతో



యుద్ధం చేస్తరు, కానీ, ఇలాంటి కసాయి నది సాయంతో కూడా యుద్ధం చేయవచ్చు. ఇక కట్టకు గండి పెట్టడానికి ఉపక్రమించింది ఒక కర్రదుంగను బైటకి లాగింది. పచ్చగా పాచి పట్టివుంది- దాన్ని లాగి లాగటంతోనే నీళ్ళు బైయటకి దూకాయి. తను ఇంకొక్క దుంగలాగితే చాలు, మిగతా వి వాటంతటవే వచ్చేస్తాయి. ఇక ఆ నదిని ఆపటం ఎవరి వల్లాకాదు. మరోదాన్ని లాగటం మొదలెట్టి, కొంచెం లాగింది.

ఇంతటితో ఏ కర్మకాండ, పరిశుద్ధి పూజలూ అవసరంలేకుండానే పోతాను నా ముసలాయన్ని కలుసుకోవచ్చు కూడా. ఈకట్టనుండి పొలాలకు నీరు పెట్టడం, చిన్న గండి పడినప్పుడు దాన్ని మూయటము - ఇలాంటి పనులన్నీ ఆయన ఎంత బాగా చేసేవాడో! ఇక... అనుకుంటుండాగా, ఆ కర్రదుంగ ఒక్కసారిగా బైటికి ఊడి పడింది. నదీ ప్రవాహం బైటికి దూకింది. కట్ట తెగింది. ఆ ముసలమ్మని ముంచెత్తేసింది.

"రా, ముసలి రాక్షసీ" అంటూనే, ఆమె అంతిమ శ్వాస వదిలింది. ఉవ్వెత్తున ఎగిసిన నీటితో ఆకాశంలోకి లేచింది ఆముసలి వాంగ్. ఆమెకుకిందా, పైనా, ఆపక్కనా ఈ పక్కనా - చుట్టూ నీళ్ళే. తిరిగే సుళ్ళతో ఆమెను గిరిగిరా తిప్పి, ఆ ప్రవాహం వస్తున్న శత్రువులు వైపు పరిగెత్తసాగింది, తూర్పుదిశగా *

గుండెల్లో గుమ్మడి పువ్వులు

కుమారి కె. మృదుల

సీతమ్మ అసలెప్పుడో పెళ్ళి కూతుర వాల్సింది. కాని కాలేదు- అదృష్టం.

సీత తండ్రి- రాజారావు- మంచి స్థితిపరుడు. అంతకంటే స్థిరమైన ఉద్యోగం. రెండుకాదు- మూడు చేతులా సంపాదిస్తున్నాడు... బాంకులో డిపాజిట్ మీదే బోలెడంత డబ్బు! అందుకే సీత 2వ క్లాసులోకి రాగానే పాతికవేలు 'సీతపెళ్ళికి' బాంకులో వేసి అట్టే పెట్టాడు. సీత పదో క్లాసులోకి రాగానే అల్లుడెవర్లా అని వేట ఆరంభించాడు, 10వ క్లాసు పాసయిందో లేదో! పెళ్ళిచూపుల్లు ఏర్పాటయినాయి. ఆ వేళ తోటి వాళ్లు- ఎందరో దురదృష్టవంతులైన ఆడపిల్లల తల్లిదండ్రులు- సీత తండ్రి తాపత్రయాన్ని చూసీ విసీ, ముక్కు మీద వేలేసుకున్నారు. కొందరు- నోరెళ్ళబెట్టి చూశారు ఆ పెళ్ళి చూపులు జరుగుతుంటే. అవి పెళ్ళిచూపులు కావు; చిన్నఎత్తు పెళ్ళిలాగే జరిగింది. ఎందరో బంధు వర్గం!– అంతా పిచ్చేశారు.

తలో కరకం కోణం నుంచీ కాబోయే పెళ్ళికొడుకును వెయ్యికళ్ళతో పరిశీలనగా చూశారు.

ఒకాయన మరీను... పెళ్ళికొడుకు తలదగ్గరతలబెట్టి మరీ చూశాడు సిగరెట్ వాసనన్నా తగల్లేదట! ఆమాట వేనోళ్ళ ఉగ్గడించి చెప్పాడందరికీ!

మరొకాయన దగ్గర కూర్చుని ప్రశ్నల మీద ప్రశ్నలేసి– ఇంటలిజెన్సు కోషంట్'– 80 శాతము వచ్చిందని లెక్కవేసి చెప్పాడు– అడిగిన వాళ్ళకి అడగని వాళ్ళకీ కూడా...

మొత్తానికి పెళ్ళికొడుకుని పాస్ చేశారు.

పెళ్ళికూతురూ పాసయింది.

20వేలదాకా వొంటి మీద సొమ్ము– 30 వేలదాకా కట్నం.

ఒక్కగానొక్క కూతురూ; ఒక్కడే బావమరిదీ. సీతమ్మ వరకూ సీతమ్మ- కుందనపు బొమ్మ- మెళ్లో కాసుల పేరు- మేని చాయలో కలిసి మెలిసి మెరసి పోయిందా కాసేపూ...

ఒక్క పెళ్ళి కొడుకు తండ్రిమాత్రం ఓ వారం రోజుల్లో కబురు చేస్తామని సెలవు తీసుకు వెళ్ళిపోయాడు- సపరి వారంగా.

వారం అయింది.

ఏ కబురూ రాలేదు.

రెండు వారలయింది

ఆ ఇంటి మీద కాకి కూడా ఈఇంటి మీదికొచ్చి వాలలేదు.



ఈ ఇంటి మీది నుంచి ఏ కాకీ బయలుదేరి వెళ్ళి- ఏ కబురూ అడిగి తెలుసుకోలేదు.

వారు వస్తారని వీరూ... వీరు వస్తారేమ్మోని వారూ — ఎక్కడి వారక్కడే- వుండి పోయారు. అంతకంటె పెద్ద కారణం కాకులకే మన్నా తెలుసునేమో గాని, మానవ మాత్రులకేం తెలియదు.

"మంచి సంబంధమే... కుర్రావాడికి స్టేట్ బాంకులో ఉద్యోగం. కాస్త వెనకా ముందూ వున్న వాళ్ళే. అందువల్ల వారంరోజుల్లో కబురు చేస్తానన్న పెద్ద మనిషి— మళ్ళా ఏకబురూ చెయ్యలేదు" అనుకునే వాడు రాజారావు— స్టేట్ బాంకు రోడ్డున వెళ్ళినప్పుడల్లా...

"వాళ్ళు రాకపోతే ఏం పోయె! తనే వెళ్ళికనుక్కోని రాగూడదూ! ఆడపిల్లను కన్న వాళ్ళం; బెట్టుపోతే ఎల్లా...చెపితే వినేరకమా! ఏమన్నానా!" అనుకునేది- సీత తల్లి రాధమ్మ... సీత కూడా...

ఏ పెళ్ళి మేళమో ఎదురొచ్చినప్పుడో- ఏ పెళ్ళి శుభలేఖో ఎదురొచ్చినప్పుడో

ఓ సారి ఆపెళ్ళి చూపుల హంగామా గుర్తు చేసుకునేది.

కాసేపాగుండెల్లో గుబులు గుబులుగా వుండేది...

తర్వాత మళ్ళా కలలాగ కరిగిపోయేదంతా!

మొత్తానికి సీతమ్మ మళ్ళీ కాలేజీలో చేరింది.

బుద్ధిగా స్నేహితురాళ్ళందరితో— సినిమాల కెళ్ళింది.

ఎప్పుడన్నా... ఒకసారి- నెలకో మూణ్ణెల్లకో ఓసారి— కాలేజికి వెళ్తూంటేనో- "దుర్గా మాచింగ్ సెంటర్" దరిదాపుల్లోనో- ఆ పెళ్ళికొడుకే- ఏ మోటార్ సైకిల్ మీదో వెళ్తూ... ఎదురుపడే వాడు. తన దోవన వెళ్ళి పోయే వాడే- కానీ- సీత సుతిమెత్తని గుండెలు మాత్రం- అతిమెత్తగా మారాం చేసేవి. కాని అంతలో- చెలికత్తెల ఊసులాటలో కొత్త మెరుపులు మొదలయ్యేవి.

"అసలే పెద్దబజారు. అందులో వచ్చేకారూ; పోయేకారూ! తప్పుకుపోవటమేగాని- తమాయిస్తూ నుంచుంటామా ఏం" అనుకునేది అప్పట్లో...

తండ్రి రాజారావు అసలు సీత పెళ్లి మాట ఎత్తటమే మానేశాడింట్లో...

తను వేరే మాట ఎత్తటమెందుకూ? ఆ పని రోజూ తల్లి రాధమ్మ చేస్తూనే వుంది.

అతడి ధీమా అంతా ఒక్కటే...

రోజు రోజుకూ అన్ని ధరలలాగే "వరుని కట్నం" కూడా పెరుగుతోంది.

నిజమే...

నెల నెలకీ సీత కూడా లిల్లీ మొక్కలాగే వెల్లి విరిసి పోతోంది.

అదీ నిజమే.

అయినా బాంకులో వడ్డీ ఏడాటికడాదికీ పెరుగుతోంది-

మునిగి పోయిందేముందీ!!

రోజు రోజుకూ ధీమా ఎల్లా పెరుగుతోందో- లోలోన దిగులూ పెరుగుతోంది.

"ఇప్పుడమ్మాయి ఇంటర్‌లో

కొచ్చింది. గ్రాడ్యుయేటన్నా కావాలి మరి..."

"ఇప్పుడమ్మాయి ఫస్ట్ ఇయర్. బి.ఏ యం.ఏ వాడన్నా కావాలి."

ఆలోచనలల్లా పరుగులు తీశాయి. మెరుగులు దిద్దు కుంటున్నాయి. ఆఫీసు లోనూ స్నేహితుల మాటల్లోనూ. బహి రంగమూ అవుతున్నాయి.

సీత అంతలోనే బి.యే. పాసవనే అయింది- ఏదో మంచి మార్కులతోనే.

వెంటనే ఆరంభమయింది- పెళ్లి కొడుకుల వేట!!-

జ్యోతిష శాస్త్రజ్ఞులతో చర్చ...!!

ఉదయం లేవగానే - "అదిగో అక్కడో సంబంధం వుందని" వార్త!

ఉరుకుల మీదా- పరుగుల మీదా వెళ్ళటం-

"మొన్ననే మా వాడికి తాంబూలాలు పుచ్చుకున్నామండీ"

వీధి అరుగు మీదే శుభవార్త...

వెను దిరిగిన కాళ్ళీడ్పు...

సాధారణంగా అదొక దినచర్య- కాకపోతే ప్రతివార చర్య...

ఆదివారాలు రాజారావుకి కాకుండా పోయాయి.

అల్లాగే పండుగలూ- పబ్బాలూ కూడా!

ఆ తండ్రి అవస్థ చూస్తుంటే- ఆతల్లి కెల్లా గుండో గాని- సీతకి మాత్రం 'అంతా తన వల్లే గదా!' అనిపించ సాగింది.

"ఆ వేళ- ఆ పెళ్ళి జరిగివుంటే- ఇవ్వాళ ఈ అవస్థ కవకాశం వుండేది కాదుగదా" అనిపించేది.

సరిగ్గా అల్లా అనుకున్ననాడల్లా- 'ఆ స్టేట్ బాంక్ పెళ్ళి కొడుకే' ఎదుర య్యేవాడు... అతన్ని చూసీ చూడకుం డానే...సుర సుర లాడిపోయేది సీత మనసు. కొరకొర కొర లాడిపోయేవి సీతచూపులు. అతనూ-అతని మోటారు సైకిలూ! వెధవ పెట్రోలు ఇంకా ధర పెరిగి మండిపోతే బాగుండును..." అను కునేది మనసులో. మరి కొంత కాలానికి ఏ మోటారు సైకిలు చూసినా అదేకొర కొర....అదే వ్యధా... అంతలో ఒక నాడు అమాంతం ఒక మంచి సంబంధం వచ్చింది. కుర్రవాడు బి.హెచ్.ఇ.ఎల్ లో ఉద్యోగం... వేరే ఆస్తి వుండీ లేకుండా వుంది. చింత పిక్క లాంటి కుర్రవాడు.

సీతకు తగ్గ ఎత్తు....రాధమ్మ కంటికి నవమన్మధుడు....

చుట్టపక్కాలూ—చుట్టుపక్కల వారూ—ములగ చెట్టెక్కించేశారు రాజారావుని,....

"మొత్తానికి పట్టావయ్యా చెట్టంత అల్లుణ్ని" అన్నారంతా— ముక్త కంఠంగా....

"ఒకరి జాతకంతో ఒకరి జాతకం పోటీ పడి పోయింద"న్నాడు దైవ జ్ఞుడు.

"పిల్లాడంటే ఇల్లా వుండాల"న్నారు పిల్ల తరపునవారు.

"కట్నం కాస్త ఎక్కువే! అయితే ఏం!" అన్నాడు....రాజారావు

"కట్నం సంగతి సరే! వేరే ఆడ

బిడ్డల లాంఛనాలంటారు...... వొప్పు కోకండి-- పానకపు బిందెలుకూడా ఆ కట్నంలోనే!" అన్నది రాధమ్మ రహస్యంగా రాజారావుతో.

"సరే" నని వెళ్ళాడు రాజారావు.

స్టీలు పానకపు బిందెలకు పప్పుకు తిరిగి వచ్చాడు-రహస్యంగానే

పెళ్ళి దివ్యంగా జరిగి పోయింది.

అప్పగింతల సమయంలో పెళ్ళి కూతురు చేతులు పాలల్లో ముంచి మరీ అప్పగించకుండా- పెళ్ళికూతురి చేతులే పాలుగారిపోయాయి. తర్వాత శుభ కార్యమూ జరిగిపోయింది.

ఆ రాత్రంతా—

అగాధాల్లాంటి ఆ గుండెలు రెండూ ఎగిసి ఎగిసి పోయాయి.

మురిసి వెల్లి విరిశాయి.

మంచి గుమ్మడి పాదుల్లాగా అలము కున్నాయి, అల్లుకున్నాయి.

పెళ్ళిలో వీరు వారినన్నదిలేదు:వారు వీరినన్నదీ లేదు.

అందుకు మరింత సంతోషించాడు రాజారావు.

ముచ్చటగా మూణ్నిద్రలు అయి పోయాయి. అక్కడా-ఇక్కడా కూడా

"ఇక సెలవు లేదు. రేపుప్రయాణం! వెళ్ళక తప్పదంటే తప్పద"న్నాడు పెళ్ళికొడుకు.

కూతుర్నీ అల్లుణ్ణీ స్టేషన్‌కి పంపటా నికి ఒక కొత్త కారే ఎరువు తెచ్చాడు రాజారావు....

మరునాడే ప్రయాణం....

ఆ ఉదయం నుంచీ- ఇంటి నిండా సీత స్నేహితురాళ్ళే ఎక్కడ చూసినా!

"ఇక మమ్మల్ని మరిచే పోతావు కాబోలు" అంది చిట్టెమ్మ,

"ఒచ్చే ఏటికి ఓలోలాలూ హాయి తెలుసా?" అందో కొంటె కోణంగి.

"మళ్ళీ ఎప్పుడు వస్తావే" బావురు మన్నది సత్యభామ.

"ప్రయాణం అవండి- అట్టే టైం లేదు" అంటూ అరిచాడు విద్యుంకుడు

సామాన్లతో బాటు కొబ్బరి చిప్పలూ పసుపు మూటలూ ఎక్కాయి కారులో.

కారు బయలుదేరింది ఫస్టు గేరులో.

దారి పొడుగునా ఎన్నెన్నో పూపుం తోరణాలు....

కారులో పులకల మొలకెత్తుతున్న అపరి పక్వపు ఆనంద సందోహాలు ఎదురుగా....

ఆనాటి మోటారు సైకిల్ పెళ్ళి కొడుకుదే-వీడు కట్ల సవారీ. మేళతాళా లతో....—

ఎవరో అనుకుంటున్నారు- కారు పక్కగా వెళ్తూ!

"మరీ రాష్ డ్రైవింగ్ లేవయ్యో! ఏక్సిడెంట్ అయిందంటే అవదూ..."

హుషారైన కుర్రాడ్లే! పెళ్ళయి ఏడాది కాలేదు! పాపం ఆ పిల్ల సంగతే మిటో తెలియదుగానీ....!"

గేరు మార్చి- కారు ముందు కెళ్లి పోయింది.

కాని ఆ మేళం....సీత గుండెల్లో మారు మ్రోగుతూనే వుంది....

కారు స్పీడందుకున్న కొద్దీ-సీత గుండె దడదడ లాడి పోయింది.

కళ్ళు చెమ్మగిల్లి బైర్లు కమ్మాయి. పక్కనే వున్న పెళ్లి కొడుకు వొళ్ళోవాలి పోయింది. సీత-గుండె దడ సర్దుకునే దాకా....

"ఏం? శవమంటే నీకు భయమా?" అన్నాడు జాలి పడుతూ- సీత - బిక్క- మొహాన్ని పైకెత్తి చూస్తూ....భర్త

"మరే" అన్నట్లు తల ఊపింది సీత తన మంగళ సూత్రాన్ని కళ్ళ కద్దుకుంటూ- తప్పిపోయిన ప్రమాదాన్ని తల్చుకుంటూ. కారు స్టేషన్‌కు చేరుకుంది.

దిగులుతో వొంగిపోతున్న సీత దగ్గర చేరాడు కొత్త పెళ్లి కొడుకు. నెమ్మదిగా ఆప్యాయంగా అడిగిచూశాడు.

"ఏం? వొంట్లో బాగా లేదా?"

"బాగానే వుంది.."

"మరి మనసులో దిగులుగా వుందా?"

"లేదు"

"పోనీ ఇంటికి వెళ్ళిపోదామా? రెండు రోజులాగి వెళ్ళ వచ్చు."

"అల్లాగే"

సీత మొహంలో గుమ్మడి పువ్వంత కళ సంతరించుకుంది క్షణంలో.

మనసెరిగిన భర్త! మగువ కంత కంటే సంతోషం ఏముంది గనక

వెళ్లిన కారులోనే-నూతన వధూవరులు తిరిగి వచ్చారింటికి.

ఆనందం ఆపుకోలేక రాజారావు ఆ పూట పూర్తిగా సెలవు పెట్టేశాడు,

మరునాడు పేపర్లో పెద్దక్షరాలలో వార్త!

"హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు పెద్ద ప్రమాదం!!..

న్యూటానిక్

క్రిష్ణశాస్త్రి హృదయాన్ని
శ్రీశ్రీ నెత్తురులో ముంచి
చెలం కలంతో
తిలక్ అక్షరాలను
నీ గళంతో పలికించు.

శవాలు సైతం
శివమెత్తి నాట్యం చేస్తాయి.
కాకుల అరుపుల్లో
కోకిల పిలుపులు కలసి
పడమరన సూర్యోదయమవుతుంది
సూర్యుడిలో వెన్నెల కాస్తుంది.

ఆదిభట్ల రామప్రసాద్

ఖాజీపేటకు చేరకుండానే - బండి రైలు పట్టాలు తప్పి.....--"

వేలాది ఒణ్ణాలు పెట్టుకున్నారు ఇరు వాగుం పెళ్ళివారూ....

వేలాది వేల దణ్ణాలే గాదు మెళ్లో మంగళ సూత్రం కదిలినా అదిరి పడి పోయింది సీత ఆ వేళంతా.

ఆ రాత్రిగ్గానీ వెన్నెల రాలేదు.
సరసాలు సాగలేదు.
మరో వారానికి గ్గాని
మళ్ళి రైళ్లు కదల్లేదు.
ఆ వారం రోజులూ

పాత పాత జ్ఞాపకాలన్ని చేతనయినంతవరకూ చెరిపేసుకుంటూ- గుండెల్లో లేత గుమ్మడి పూలు పూస్తునేవున్నాయి.

* * *

ప్రణయ వీచికలు

మూలం : బార్బరా కార్ట్‌లాండ్
స్వేచ్ఛానువాదం : బూసిరెడ్డి సీతాదేవి

ఇంగ్లీషువాళ్లు తనను కిడ్నాప్ చెయ్యడం ఏమిటి?

ఎంత ఆలోచించినా తనను ఇలా కిడ్నాప్ చెయ్యడానికి కారణం బోధపట్టం లేదు ఆమెకు.

"కిందకు తీసుకెళ్ళండి. జాగ్రత్త. మెట్లు సరిగా లేవు" మొదటి కంఠం సీతను మోస్తున్న వాళ్ళను ఆజ్ఞాపించింది.

ఆమె భగవంతుడ్ని మనసులోనే ప్రార్థించసాగింది. మెట్లు దిగడం పూర్తి అయింది.

వాళ్లు సమతల భూమి మీద నడుస్తున్నారు. కొంత దూరం నడిచి ఆగి పోయారు.

"ఆమెను లోపలకు తీసుకెళ్ళండి. ఆమె ముఖం మీద దుప్పటి తీసేముందు మీ ముఖాలను కప్పుకోండి. కళ్ళక్రింది భాగం మూర్తిగా మూసేసుకోండి" ఆజ్ఞలు జారీ చేస్తున్న కంఠం అన్నది.

సీతను మూటను పడేసినట్టు బెడ్ మీద పడేశారు.

ఆమె ముఖాన్ని కప్పిన దుప్పటి కొద్ది నిముషాల తర్వాత లాగేశారు.

* ——— జరిగిన కథ ——— *

బ్లన్ట్ పైశాచికంగా సీతని బలాత్కరించ బోయాడు. అప్పటికి ఎలాగో తెలివిగా తప్పించుకుంది సీత. అతని ప్రవర్తనకు ఆశ్చర్యపోయి భయ పడింది సీత. సీతని లొంగదీసుకోవడం ఛాలెంజిగా భావించాడు బ్లన్ట్. ఆ అగంతకి మిత్రుడి కోసం పరితపించింది సీత. ఈలోగా మత కలహాలు మొదలయ్యాయి. దారుణ భీభత్సకాండ జరుగుతోంది నగరంలో. కులీ కుతుబ్‌షా సమాధిని చూడ్డానికి వెళ్ళిన సీత అమాంతం అపహరించ బడింది. తనని బంధించి గంతలు కట్టి తీసుకు పోతున్న వాళ్ళు ఇంగ్లీషువాళ్ళని మాత్రం గ్రహించింది సీత......

సీత కళ్ళు తెరిచింది. చీకటిగా ఉండటం వల్ల వెంటనే ఏమీ కన్పించలేదు. కొంత సేపటికి ఆమె కళ్లు ఆ చీకటికి అలవాటు పడ్డాయి. రాతిగోడలో ఉన్న చిన్న రన్నం నుంచి కొద్దిగా వెలుగు లోపలకు వస్తున్నది.

ఆమె తన ఎదురుగా నిల్చొని, తన ముఖంలోకే చూస్తున్న ముగ్గురు వ్యక్తుల్ని చూసింది. ముగ్గురూ కళ్ళ కిందిభాగాన్ని చేతి రుమాళ్ళతో కప్పేసుకొన్నారు. వాళ్ళను అలా చూడగానే సీతకు భయం వేసింది.

"మిస్ అరాన్! నిన్ను ఇక్కడకు ఎందుకు తెచ్చామో తెలుసా?"

సీత "తెలియదు" అన్నట్టు తల ఊపింది

"మీ బాబాయి సర్ హార్వే వైస్‌రాయ్‌కి, విల్‌బర్ట్ బిల్లు విషయంలో సరైన సలహా ఇవ్వాలి. ఇక్కడకు రాకముందే ఆయన వైస్రాయ్‌తో మాట్లాడాడని తెలిసింది" అందరిలోకీ పొడుగ్గా ఉన్న అతను చెప్పాడు.

సీత అయోమయంగా చూసింది ఓ క్షణం.

"విల్‌బర్ట్ బిల్లా? దానికీ నాకూ ఏమిటి సంబంధం" ఎలాగో అనగలిగింది.

"నిన్ను కిడ్నాప్ చేస్తే మీ బాబాయి నీ కోసం అయినా మాకు అనుకూలంగా సలహా ఇస్తాడు"

సీత వాళ్ళను పిచ్చివాళ్ళను చూసినట్టు చూసింది.

సీతకు ఒక ఆలోచన వచ్చింది.

అవును! లార్డ్ రిప్పన్ ప్రవేశపెట్టిన బిల్లును చాలా మంది ఇంగ్లీషు వాళ్ళు వ్యతిరేకిస్తున్నారని బాబాయి తనకు చెప్పాడు. ఇండియన్ జడ్జెస్ ఇంగ్లీషు వాళ్ళ కేసులు విచారణ చెయ్యటం ఇష్టం లేదు. అది చాలామంది అవమానంగా భావిస్తున్నారు. పాలించే జాతిని పాలింపబడే బానిస జాతివాళ్లు శిక్షించటం ఏమిటి అని వాళ్ళ అభిప్రాయం. ఎంత అహంకారం!

"ఏమిటి మాట్లాడవు"

సీత ఆలోచనల నుంచి బయటపడింది.

"ఇప్పటికే మా బాబాయి తన అభిప్రాయం వైస్రాయ్‌కి చెప్పాడని నానమ్మకం. ఇప్పుడు నేను చెయ్యగలిగిందేముంది?"

"అదంతా మాకు తెలియదు. ఇంకా ఆ బిల్లు మీద సమగ్ర చర్చలు జరగలేదు. నీ కోసం అయినా మీ బాబాయి ఆ బిల్లును వ్యతిరేకించి తీరాలి"

సీత నుదురు మీద పడుతున్న జుట్టును వెనక్కు నెట్టుకొన్నది. జుట్టు ఆమె చేతికి చల్లగా తగిలింది చెమట పట్టడం వల్ల.

సీత ధరించిన హాట్ వాళ్ళు ఆమెను పట్టుకొన్నప్పుడే కిందపడిపోయింది.

"మా బాబాయి అంగీకరించకపోతే?"

"నువ్వు ఇక్కడ్నుంచి వెళ్ళవు. ఆకలిదప్పులతో మాడిమాడి చస్తావు"

"అంత ఘోరం చేస్తారా?"

"మీ బాబాయి మాకు చేస్తున్న ఘోరం ఇంతకంటే పెద్దదే" మూడోవాడు అన్నాడు. మొదటిసారిగా అతను మాట్లాడాడు.

"ఇదిగో అమ్మాయ్! నీతో అనవసరంగా వాదించడం నాకు ఇష్టంలేదు. నువ్వు ఈ విధంగా చస్తే ఒక మంచిపని సాధించడంలో చచ్చినట్టుగా భావించుకో" అన్నాడు అందరిలోకీ పొడవుగా ఉన్నవాడు.

"కావచ్చును. కాని నాకూ మీ బిల్లుకూ ఎలాంటి సంబంధం లేదు. ఇక మా బాబాయి సంగతి అంటారా? అతను నామాట వినడుగాక వినడు. అన్యాయంగా నన్ను చిత్రహింసకు గురిచేస్తే మీకు ఒరిగేది ఏమీ ఉండదు" అన్నది సీత.

"ఎవరికోసం వింటాడు? మీ బాబాయి మాకు తప్పక లొంగిపోతాడు. ఇంగ్లీషువాళ్ళే ఈసారి తన మీద తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారని వైస్రాయ్‌కి తెలుసు."

అనేసి గిర్రున తిరిగి, ఇక చెప్పవలసిందేమీ లేదన్నట్టు అతను బయటికి వెళ్ళిపోయాడు. మిగతా ఇద్దరూ అతన్ని అనుసరించారు.

తలుపులు మూసుకొన్నాయి.

ఒక పెద్ద ఇనుప కడ్డీని అడ్డంగా గడియగా వేసినట్టు సీతకు అర్థంఅయింది.

సీత ముఖానికి పట్టిన స్వేదబిందువులను తుడుచుకోవడానికి చేతులు ముఖం మీద పెట్టుకొన్నది. అప్పుడే ఆమె తన చేతులు వణుకుతున్నట్టుగా తెలుసుకొన్నది. చేతులేమిటి? తను నిలువెల్లా వొణికి పోతూనే ఉంది.

అవును ఇంగ్లీషువాళ్ళ భావాలను తను అర్థం చేసుకోగలదు, పాలకులమనే అహంకారం వారిలో ఉన్నది. వాళ్ళ గౌరవానికి భంగం గలిగే చట్టాన్ని, అది న్యాయ సమ్మతమైనా సరే, వాళ్ళు చస్తే అంగీకరించరు.

తన బాబాయి కూడా ఆ బిల్లును వ్యతిరేకిస్తూనే ఉన్నాడు. ఆ సంగతి తనకు మాత్రమే తెలుసు.

తనను ఎవరు రక్షిస్తారు?


తనను ఇక్కడ బంధించినట్టుగా ఎవరికి తెలుస్తుంది?

తను ఇక్కడ ఆకలి దప్పులతో మాడిమాడి దారుణంగా చావాల్సిందేనా?

అతను చెప్పిన 'కర్మ' అంటే ఇదేనా?

తను పూర్వ జన్మలో చేసిన కర్మ ఫలితాన్నే తాను ఇప్పుడు అనుభవిస్తోందా?

తనను రక్షించేవారెవరూ లేరా?


కె. సి. శేఖర్‌బాబు * నందం హరిశ్చంద్రరావు
చక్రవర్తి · యస్.వెంకటరత్నం పరుచూరి బ్రదర్స్
L.A.PUBS
శ్రీ శాయి కంబైన్స్

ఉన్నాడు. ఒక్కడే ఉన్నాడు. అతను తన అజ్ఞాత మిత్రుడు.

"మిత్రమా! రా! నీ సహాయం నాకు కావాలి! నా కంఠం నువ్వు ఎక్కడ ఉన్నా వినగలవనే నమ్మకం ఉందినాకు. ఆ ఆక్రోశం నీకు అందుతుంది. నువ్వే నన్ను రక్షించాలి. త్వరగా వస్తావు గదూ? రావాలి? తప్పక రావాలి. నా కంఠం నీకు విన్పించాలి. నా ఆలోచనలు నీ బుర్రలో చలనం కదిలించాలి. ఎక్కడున్నా వెంటనే రా నేస్తం! ప్లీజ్! కమ్!" సీత బొంగురు పోయిన కంఠంతో అతన్ని పిలవ సాగింది.

తను బంధించబడిన గదిని పరిశీలించి చూసింది.

గోల్కొండ పోర్టుకు సంబంధించిన సెల్ అయి ఉండాలనుకొన్నది. ఆ సమయంలో దీన్ని ఖైదుగా ఉపయోగించి ఉంటారని కూడా అన్పించింది.

సీత తప్పించుకోవడానికి అవకాశం ఉందేమోనని సెల్ పరికించి చూసింది. లాభం లేదని పించింది.

గదిలో ఆమెను చుట్టి తెచ్చిన దుప్పటి తప్ప మరే వస్తువూ లేదు.

గోడలు తాకి చూసింది. చల్లగా ఉన్నాయి.

తను ఎంత ప్రాధేయపడినా తనను బంధించిన వాళ్ళ మనసులు కరగవని వాళ్ళ ప్రవర్తన వల్ల ఆమె అర్థం చేసుకొన్నది.

తనను అతనే- తన అజ్ఞాత మిత్రుడే రక్షించాలి

అతనికి తన మెసేజ్ అందిందో లేదో?

ఒకవేళ అందినా తను ఎక్కడ ఉందీ అతనికి ఎలా తెలుస్తుంది? తెలిసినా ఎలా రాగలడు? బయట భటుల్ని కాపలా పెట్టే ఉంటారు.

తను కన్పించడం లేదనే విషయం ఈ పాటికి రెసిడెన్సీలో తెలిసిపోయి ఉండాలి! తనతో వచ్చిన సిపాయిలు రెసిడెన్సీకి వెళ్ళి టూంబ్స్ కి వెళ్ళిన తను మళ్ళీ తిరిగి రాలేదనీ, ఆ దరిదాపుల్లో ఎక్కడా కన్పించలేదనే చెబుతారు.

కనీసం ఆవార్త అయినా తన స్నేహితుడికి అంది తీరుతుంది.

అతను వస్తాడు!


తప్పక వస్తాడు!

తన బాబాయి తనను వెదికిస్తాడా? లేక పీడ విరగడైంది అనుకొంటాడా?

ఆమెకు బుర్రలో ఏదో మెసేజ్ కదిలినట్టుగా అన్పించింది.

"నువ్వు ధైర్యంగా ఉండాలి. నీ పేరును సార్థకం చేసుకో!" అతను చెబుతున్నాడు.

"ఎలా? ఈ పరిస్థితుల్లో ధైర్యంగా ఎలా ఉండగలను?" ఎదుట నిల్చుని ఉన్న వ్యక్తి ప్రశ్నించినట్టే పైకి అన్నది సీత.



అదే సమయంలో బయటనుంచి గొంతులు విన్పించాయి. మరి కొద్దిక్షణాల్లో తలుపు తెరుచుకొన్నది.

కళ్ళ కింద భాగాన్ని చేతి రుమాళ్ళతో మూసి కట్టుకొన్న వాళ్లు మొత్తం ఎనిమిది మంది వచ్చారు.

అందులో ఒకడి జుట్టు పూర్తిగా వూడిపోయింది. మరో ఇద్దరివి బట్ట తలలు. మిగతా వాళ్ళు కుర్రవాళ్ళుగా గుర్తించింది. వాళ్ళందరూ 20 సంవత్సరాలలోపు వాళ్ళుగా భావించింది.

అందరూ మౌనంగా నిల్చుని ఆమెను చూస్తున్నారు.

"ఎవరుమీరు? ఎందుకు నన్నలా గుడ్లు మిటకరించుకొని చూస్తున్నారు?" సీత ధైర్యాన్ని కూడా దీసుకొంటూ అన్నది.

"నువ్వు ఎలా ఉంటావో చూడాలనే కుతూహలం కొద్దీ వచ్చాం. చాలా అందంగా ఉన్నావు. ఇంత అందమైన ఆడపిల్లకు నేనే బాబాయినైతే ఇలా పట్టించుకోకుండా ఉండను" ఒకడు నవ్వుతూ అన్నాడు.

"అసలు విషయం మర్చిపోకు ఆర్కీ! ఆమె అందాన్ని కాదు ఇప్పుడు మనం చూడాల్సింది" మరొకడు అన్నాడు.

"అది నిజమేలే! అయినా నా కళ్ళకు ఇంతా అందాన్ని చూడగల శక్తి ఉంది. మనసు ఇంకా స్పందించే గుణాన్ని పోగొట్టుకోలేదు" అన్నాడు ఆర్కీ.

"చూడు మిస్ ఆరాన్! నిన్ను మేము బంధించినట్టు మీ బాబాయికి వార్త అందింది. రెండు రోజుల్లో అతను మనసు మార్చుకోవాలి. అందుకు నువ్వు భగవంతుడ్ని ప్రార్థించు" అన్నాడు పొడవాటి యువకుడు ముందుకువచ్చి.

"మీరు చేస్తున్నదేమిటో ఆలోచించండి. ఒక ఆడపిల్లను కిడ్నాప్ చెయ్యడం చట్టరీత్యా పెద్ద అపరాధం. దానికి మీరు శిక్ష అనుభవించి తీరాలి"

సీత ధైర్యానికి వాళ్ళంతా నెవ్వెరపోయి చూసారు కొద్ది క్షణాలు.

"సుందరీ! నీ ధైర్యానికి మెచ్చాను. ప్రస్తుతానికి నేను కూడా ఏమీ చెయ్యలేను" ఆర్కీ నవ్వుతూ అన్నాడు.

"అధిక ప్రసంగం చాలించి అందరూ బయటకు పదండి. ఇద్దరిద్దరిచొప్పున బయట కాపలాకాయండి. ప్రతి ఐదు గంటలకు మారండి" వాళ్ళల్లో పెద్దవాడు విసుగ్గా అన్నాడు.

"నేను పగలే కాపలా ఉంటాను. రాత్రిళ్ళు నిద్రనుంచి లేవడం నా వల్లకాదు" అన్నాడు ఆర్కీ.

అతని మాటలకు అందరూ నవ్వారు.

బయటకు వెళ్తూ, వాకిలి దగ్గర ఆర్కీ వెనక్కి తిరిగి సీతను చూశాడు.

సీత నిర్లక్ష్యంగా చూసింది.

ధైర్యంగా చూసింది.

తను పిరికిది కాదు అన్నట్టుగా చూసింది.

తన ఇండియన్ ఫ్రెండు తన ధైర్యానికి మెచ్చుకుంటాడనే తలంపు ఆమె బుర్రలో మెదిలింది.

ఆమెకు ఆకలి వేసింది.

తినడానికి ఏదైనా పెట్టమని అడగాలనుకొన్నది.

కాని వెంటనే "నో!" అనే సమాధానం ఇవ్వడానికి శత్రువులకు అవకాశం ఇవ్వకూడదని భావించి మౌనంగా ఉండిపోయింది.

ఆమెకు ఏం చెయ్యాలో పాలుపోవడం లేదు.

ఆమెకు ఎంత ఆలోచించినా ఒకే మార్గం కన్పిస్తోంది.

తన ఇండియన్ ఫ్రెండ్ మాత్రమే రక్షించగలడు. అతనికి తన పిలుపును ఎక్కడున్నా వినే అతీత శక్తి ఉంది.

నేస్తం నా పిలుపు నీకు ఇంకా అందలేదా?

నేను ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నానో గ్రహించలేవా?

నువ్వు వెంటనేరా!

నన్ను ఈ కిరాతకుల బారినుంచి రక్షించు

కళ్ళు మూసుకొని అతని రూపాన్ని గుర్తుచేసుకొంటూ పై మాటలు పదే పదే అనసాగింది.

అకస్మాత్తుగా ఆమెకు అతని కంఠం విన్పించింది.

"సీతా! భయపడకు! నీ కంఠం నాకు విన్పిస్తునే ఉంది. నీ మెసేజ్ నాకు అందుతూనే వుంది. నేను వస్తాను. తప్పక వస్తాను. ధైర్యం కోల్పోవద్దు. నేను నిన్ను రక్షిస్తాను"



సీత కళ్ళు తెరిచింది.

నిజంగా తనకు అతని కంఠం విన్పించిందా? లేక తన భ్రమా!

భ్రమ కాదు! కాకూడదు. టెలిపతీ! టెలిపతీ ద్వారా కొన్నివేల మైళ్ళదూరం మెసేజ్ పంపించ వచ్చునని తనకు అతను చెప్పాడు. ఇప్పుడు అది నిజమని నిరూపించాడు. అతని కంఠమే తను విన్నది. అతను తప్పకవస్తాడు. తనను రక్షిస్తాడు.

సీతకు నిద్ర ముంచుకొస్తున్నది.

బాగా చీకటి పడింది.

ఆమెకు భోజనం పంపించలేదు.

వాళ్లు నిజంగానే అన్నం పెట్టకుండా తనను బాధించాలని చూస్తున్నారు.

తలుపు మీద ఎవరో తట్టిన శబ్దం అయింది.

సీత త్రుళ్లిపడి చూసింది.

వచ్చాడు! తన ఫ్రెండ్ వచ్చాడు!

ఉత్సాహంగా లేవబోయిన సీత ఆర్చీ కంఠం విన్పించి నీరసంగా కూలబడింది.

"మిస్ ఆరాన్! మేము నువ్వు తప్పించుకొని పోకుండా ఉండేందుకు కాపలా కాస్తున్నాం. వంటరిగా బోర్ కొడ్తోందా? మేము లోపలకు రావచ్చా" ఆర్చీ బయట నుంచి అడిగాడు.

"నో! నో! నేను నిద్రబోతున్నాను." దాదాపు అరచినట్టే అన్నది సీత.

"ఓ. కె! స్వీట్ డ్రీమ్స్!" ఆర్కీ కంఠం.

"థ్యాంక్యూ!" అన్నది సీత.

సీత దుప్పటి మీద కూర్చుంది.

తలుపు సందులనుంచి వెలుగు పడ్తోంది. కాపలా వాళ్ళు హరికేన్ లాంప్ తెచ్చారని అర్థం చేసుకొంది.

చెప్పులు వదిలి మెల్లగా తలుపుదగ్గరకు వచ్చింది. చిన్న కన్నం ఉంది. తలుపు కన్నంలోనుంచి ఒక కన్నుమూసి బయటికి చూసింది. ఆర్కీ మరొకడు కాళ్ళు చాపుకొని కొండ రాతికి చేరబడి కూర్చుని ఉన్నారు.

ఆర్కీ నల్లగా ఉన్నా అందంగా వున్నాడను కొన్నది సీత.

వాళ్ళు మాట్లాడు కుంటున్నారు. సీత చెవులు తలుపుకు ఆనించి వినడానికి ప్రయత్నించ సాగింది.

"ఇదో న్యూసెన్సు వచ్చిపడింది, చలికాలంలో, ఆ లాయరు ఒక పట్టాన అంగీకరించడు." ఒక కంఠం.

"అతను అంగీకరించి తీర్మానిస్తాడని సిమ్సన్ నమ్మకం" రెండో కంఠం. అది ఆర్కీ కంఠం.

"హాయిగా ఇంటిదగ్గర మెత్తటి పరుపుమీద పడుకుని ఉండే వాడికి ఈ గతి పట్టింది! ఎందుకొచ్చిన బాధ!" విసుక్కున్నాడు ఒకడు

"బొత్తిగా సరసంలేదు. నేను ఆపిల్లను గురించి ఆలోచిస్తున్నాను. చాలా అందంగా ఉందికదూ?" అన్నాడు ఆర్కీ.

"అందువల్ల వచ్చేదేముంది. ఊరికే తల్చుకొంటూ లొట్టలు వెయ్యడం నాకు నచ్చదుసుమా!" అన్నాడు రెండో వాడు.

"పరిచయం చేసుకోవాలనే నా ప్రయత్నం!"

"అది చాలా అపాయకరం!"

"సిమ్సన్ ఏదో చేస్తాడనేగా నీ భయం!" ఆర్కీ అన్నాడు నిర్లక్ష్యంగా.

రెండో అతను సమాధానం ఇవ్వలేదు.

"బ్రైన్! నేను బ్రాండీ తెస్తాను. నువ్వు జాగ్రత్తగా ఉండు"అన్నాడుఆర్కీ.

బ్రాండీ పేరు వినగానే రెండోవాడు మెత్తబడి పోయాడు.

"సరే వెళ్లు! త్వరగా రావాలి సుమా!"

"రెండు పెగ్గులు ఆ పిల్లకు కూడా ఇస్తేసరి!"

"పిచ్చిగా మాట్లాడకు."

"చూస్తుండు ఏం చేస్తానో! డ్యూటీ టైం అంతా ఈ ఆరుబయట బండమీద దోమల్ని తోలుకొంటూ గడుపుతానను కొంటున్నావా? నో! అలాగడపను! అది నావల్లకాదు. పక్కన అంత అందమైన ఆడపిల్ల ఉండగా..."

"ఒరేయ్ బాబూ! ఊరుకోరా! ఆపిల్లఅరిచి గోలచేస్తే నీప్రాణానికేముప్పు!"

ఆర్కీ తేలిగ్గా నవ్వేశాడు.

"ఆమె అరవదు. ఇలాంటప్పుడు ఏ ఆడపిల్ల కూడా అరవదు. వెచ్చటి కౌగిట్లో కరిగి పోవడానికి సిద్ధంగా ఉంటుంది.

"ఆఁ ఉంటుంది! ఉంటుంది!"

ఒరేయ్ పిరికిపందా! నువ్వు చూస్తూ ఉండు. ఊరికే వాగకు. నేనువోయి డ్రింక్ తెస్తాను."

"నేనూ వస్తాను"

"అయితే పద!"

"లాంతరు పట్టుకెళ్దాం!"

"ఒరేఫూల్! లాంతరు ఇక్కడే ఉంచు. ఇది ఇక్కడ ఉంటేనే మనం కూడా ఉన్నట్టుగా అనుకొంటారు. ఎంత సేపు! త్వరగా వచ్చేద్దాం! పద!" అంటూ ఆర్కీ బయలు దేరాడు.

సీతకు వెన్నెముకలో ఏదో జరజర పాకినట్టుగా అయింది. చలి కుదుపువచ్చి నట్టు వణికిపోసాగింది.

వాళ్ళు కొద్దిసేపట్లో వస్తారు. బ్రాండీ బాటిల్స్‌తో వస్తారు. తప్పతాగి తన గదిలోకి వస్తారు తను వాళ్ళబారినుంచి తప్పించుకో గలదా?

వాళ్ళు...వాళ్ళ స్పర్శ... తనను... నో! నో! అలాజరక్కూడదు!

సీత కింద కూల బడింది.

రెండు చేతులతో ముఖం కప్పుకొని వెక్కి-వెక్కి ఏడవసాగింది.

వాళ్ళు తనను ముట్టుకోకూడదు.

"హేభగవాన్! నన్ను రక్షించు! ఓనేస్తం నువ్వే నన్ను కాపాడాలి. నా శరీరాన్ని కాపాడు. నా ఈ శరీరం ఆ దుర్మార్గుల వశం కాకుండా చూడు! వెంటనే నీ పేరు తెలియదు! ఊరు తెలియదు! దేశం తెలియదు! ఇండియన్‌వి అను కొంటున్నాను. అవచ్చును! కాకపోవచ్చును కూడా! అయినా నువ్వే నన్ను రక్షిస్తావనే నమ్మకం నాకుంది. ప్లీజ్ కమ్! మైడియర్ ఫ్రెండ్ కమ్ ఎట్‌వన్స్! ప్లీజ్!" వెక్కిళ్ళ మధ్య అంటున్నది సీత హిస్టీరియా పేషెంటు మాదిరి.

తలుపు గడియ కదిలిన శబ్దం—గడియ పూర్తిగా తీసిన శబ్దం- (సశేషం)

"మడిసికీ గొడ్డుకీ తేడా ఏవుందయ్యా" పరంధామయ్య గారెవరితోనో అంటున్నారు.

"అదీ వరస పిన్నిగారూ. వనస్పతిలో గొడ్డు కొవ్వు కలిసిందని తెలిసిన దగ్గర్నుంచి ఇదే గొడవ" అంది వాళ్ళావిడ. —చిన్ని

వీలునామా

కొవిలిపాటి విజయలక్ష్మి

"పండగకి నేతచీరా కొన్నారు? చిన్న పిల్లకి ఏ వాయిలుచీరో అయితే బాగుంటుంది కాని..." అని కుడిచేత్తో బుగ్గలు నొక్కుకుని ఎంతో ఆశ్చర్యం ముఖం నిండా పులుముకుని అడిగింది అలివేలు తాయారు సుశీలని.

'నిజమే పండగకి ఉత్త నేతచీరా అనిపించింది' ఓసారి అయినా పోన్లె నాకు చాలా మంచి మంచి చీరలున్నాయి, అని సరిపెట్టుకుంది.

అదే మాట నాలుగు రోజులు సుశీల వంటరిగా ఉన్నప్పుడు ఇరుగు పొరుగు అమ్మలక్కలు అనే సరికి 'నిజమే ఓమంచి చీర కొనరాదూ! మా మగారికేం డబ్బులేదా పోదా' అనిపించి ఆ రాత్రి భర్త చెవిన వేసింది సుశీల 'మీపిన్నమ్మ బుద్ధి చూడండని'

"పోన్లెద్దూ ఏదోచీర, అతను ఇవ్వాళో రేపో అనేట్టున్నాడు.ఆవిడ పెత్తనం" అని విసుక్కున్నాడు శంకరం.

'చాలా రోజులుగా నువ్వూ, భార్యా ఓసారి వచ్చి నన్ను, నేను అనుభవించే నరకాన్నిచూసి తృప్తిపడి వెళ్ళు' అని తండ్రి ఉత్తరాలు వ్రాస్తున్నాడు. అతను అనుభవించే నరకాన్ని చూసి తృప్తిపడే శాడిజం తనలో లేదు. అతనంటే అభిమానం, ప్రేమాలూఏవీ కూడా లేవు.

ఎలా ఉంటాయి? తను కోరుకున్న బట్టలు- కనీసం జీడిపప్పు పంచదార అచ్చు అతనెప్పుడన్నా స్వతంత్రించి కొనగలిగాడా? వరాలు ఎంత చెబితే అంత. వరాలంటె అతను తెచ్చుకున్న భార్య- లేదా ఉంపుడుగత్తెగా వచ్చి భార్యగా స్థిరపడింది. ఆ ఊహ వచ్చే సరికి శంకరరావు గుండెల్లో మంట రేగింది. ఆ క్షణంలోనే లేచి వెళ్ళి పోవాలనిపించింది. కాని తమాయించుకున్నాడు. ఏం చేస్తాడు,అసలు తన తండ్రిలో ఉన్న బలహీనత అది. అతన్ని అనుకుంటారందరూ.వయసున్న ఆడపిల్లలవైపు వాపుగా చూస్తాడని, స్త్రీని చూస్తే ఆగిపోతాడనీ నవ్వుకుంటారు. అతనిలోని బలహీనతను తనూ అసహ్యించుకుంటాడు. రెండు మూడు సార్లు అన్నాడు కూడా విసుగ్గా. "వయస్సు మళ్ళింది మీరు రిజర్వుడుగా ఉండాలి నాన్నా!" అని.

అయినా అతని స్వభావమంతే. హాస్పిటల్లో ఇంజక్షను చేసే నర్సువైపు వెకిలిగా చూసేవాడు. ఆడడాక్టరయితే అతనామె ప్రశ్నలకి ఏం జవాబు చెబుతున్నాడో అతనికే తెలియదు.

సుశీల ఇంకా ఏమో చెప్పబోతూంటె కసురుకున్నాడు "షటప్ నోరుముయ్యి వెధవ చీరసోది" అని.

వాళ్ళుండే లొకాల్టీయే అంత మంచిది కాదు. తన తండ్రి కంతకన్నా మంచి చోట ఇల్లు దొరకదు. తను సాధారణంగా తండ్రి ఇంటికి రావటం మానేశాడు.



ఒకటి పరాళ్ని చూడటం, ఆమె చేతి అన్నం తినటం తనకు అసహ్యం. తన తల్లి పోయాక తండ్రి తనూ బాలమ్మ హోటల్లో భోజనం చేసేవారు. అదొక చవక హోటలు. బాలమ్మ రవిక తొడుక్కోకుండానే వడ్డన చేసేది. టీ బళ్ళ మీద ఈగలు ముసురుతూ హోటలు గలీజుగా ఉండేది. అయినా నాన్న ఆ హోటలుకే భోజనానికి వెళ్ళేవాడు. నాన్న బాలమ్మతో హాస్యాలాడేవాడు. తనకప్పుడు తొమ్మిది పది సంవత్సరాల వయసుంటుందేమో! రంగనాథం బడిలో చదివేవాడు. రాత్రి పది పన్నెండు గంటల

వరకూ తను ఒక్కడే కిట్టుగదిలో ఉడ్డీ దీపం ముందు కునికిపాట్లు పడుతూ పుస్తకం ముందేసుకుని కూర్చునేవాడు. నిద్రపోయి తలుపు తియ్యడం ఆలశ్యం చేస్తే నాన్న బాదేసేవాడు. అందుకని భయంతో కునికిపాట్లు పడుతూ కూర్చునే వాడు. నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకోవటానికి చాలా ప్రయత్నాలు చేసేవాడు. ఒకరోజు వెంకటావధానిగారి ముందు ప్రమాణాలు కూడా చేశాడు. తనకు బాగా జ్ఞాపకం, వెంకటావధాని "ఆ అమ్మాయికి తలి తండ్రులు లేరు. మరి మరి. మీరు" అనే సరికి "ఆ అమ్మాయిని నేను పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను. మా కుర్ర వెధవని కావలిస్తే ఏ హాస్టలు స్కూల్లోనో పారే స్తాను ప్రమాణం చేసి చెబుతున్నానుగా." నాన్న గబగబా, "కానీ..." అని వెంకటావధాని నసగటంతో "వెధవా నువ్వు అవతలికెళ్ళు" అని తనను అదరిపడేట్టు కసిరాడు నాన్న. తను అవతలికి వెళ్ళి పోయాడు. తరవాత వెంకటావధానీ నాన్నా ఏం మాట్లాడుకున్నారో తనకు తెలియదు.


మరి నాలుగు రోజులనాడు బడినుంచి వస్తూన్న తనకి సందు చివర ఆపేసి "ఇది నిజమేనా?" అని తన చెవిదగ్గర చెయ్యి అడ్డం పెట్టి గుసగుసగా అడిగాడు అవధాని. నిజమే అన్నట్టు తలూపేశాడు— అంటె ఆ పెళ్లి సంబంధం ఫెయిలయింది.

తరవాత కూడా పెళ్లి చేసుకోవాలని చాలా తాపత్రయపడేవాడు, కాని అవలేదు. తనకు పన్నెండేళ్ళ వయసువచ్చిన దగ్గర నుంచీ వంట ఇంటి, పనులు తన చేత చేయించేవాడు.

కొంత కాలం వరాలు బాగా చీకటి పడ్డాక అందరూ నిద్రపోయి వీధి సందడి సర్దుమణిగాక వచ్చి తెల్లవారు ఝామున వెళ్ళి పోయేది. చదవరా వెధవా అని రాత్రి పన్నెండయినా నిద్రపోనివ్వని నాన్న రాత్రి ఏడు గంటలయిన దగ్గర నుంచి ఇంక పడుకో వెధవా చదువు చాలు అని కసిరి నా చేతిలో పుస్తంలాగేసే వాడు. ఓనాడయితే తను శీనుగాడి దగ్గర ఎఱువు తెచ్చుకున్న నోట్సు పుస్తకం చింపేశాడు నాన్న. మర్నాడు మళ్ళీ శీనుగాడికి పుస్తకం ఇచ్చెయ్యాలి కదా అని రాత్రి ఎనిమిది గంటలు కావస్తున్నా, నాన్న పడుకోరా వెధవా అంటూన్నా వినిపించుకోకుండా రాసుకొంటున్నాడు. వరాలు వచ్చేసింది. నాన్నకి నా మీద పట్టరాని కోపం వచ్చేసింది.

మర్నాడు శీనుగాడు మేష్టరుగారికి పుస్తకం చింపేశానని పిర్యాదు చేస్తే మేష్టరు చెయ్యిచాపమని వెదురు బద్దతో అర చేతిలోను, వంటిమీద కొడుతుంటే ప్రాణం విలవిలలాడి "నేను కాదండీ ఆ పుస్తకం మానాన్నా చింపేశాడు" అని చెప్పేశాను.

వెధవా అబద్ధాలాడతు మీనాన్నెందుకు చంపుతాడురా నీనోట్సు అని మరో నాలుగు తన్నాడు మేష్టరు. తనతోటిపిల్లలు అంతా పళ్ళికిలించి నవ్వారు. "పోనీ, నేను మళ్ళీ రాసుకుంటాను" వాణ్ణి కొట్ట



కండి మేస్తారూ!" అన్నాడు శీనుగాడు జాలిపడిపోయి.

అప్పటినుంచీ పిల్లలెవరూ నాకు నోట్సులు ఇంటికి ఎఱువిచ్చేవారు గాదు. వాళ్ళ ఇంటికి వెళ్ళి వ్రాసుకునే వాణ్ణి అవసరమయితే.

తర్వాత నాన్న పరాన్ని బాహాటంగా ఇంటికి తెచ్చేసుకున్నాడు. పరాలే మా ఇద్దరికే వంట చేసి పెట్టేది. పరాలు. పరాయి కులం పిల్లకావటం వలన అను కుంటాను బంధువులెవరూ మా ఇంటికి రావటం మానేశారు. అప్పుడప్పుడు నన్ను చూడటానికి అమ్మమ్మ వచ్చేది. ఆవిడకూడా రావటం మానేసింది. చార్జీలకి నాదగ్గర డబ్బులు లేవు కనుక నేనూ వెళ్ళలేదు.

అమ్మమ్మ పోయిందని తెలిన రోజు ఎంత ఏడ్చానో. అమ్మమ్మ నన్ను కావలించుకుని కనుల నీరు నింపుకోవటం నాకు బాగా గుర్తు. అమ్మవాళ్ళు పోయి నేను తేరుకున్నాక అమ్మమ్మ తీసుకుపోయి పెంచుతానని నాన్నను అడిగిందట. నన్న ఒప్పుకోలేదట. బహుశా అతని రహస్యం బయట పడుతుందని కాబోలు.

ఆనాటి సంఘటన నా జీవిత కాలం అంతా గుర్తుంటుంది. అమ్మకి నాన్నకీ పోట్లాట లేనిరోజు ఉండేదికాదు. పండగ రోజుల్లో కూడా వాళ్ళు సరదాగా గడపటం నేను చూడలేదు. అమ్మ నాన్నలతో కలిసి సినిమాకు కనీసం బంధువులింటికి వెళ్ళటం కూడా నేనెరుగను. అందరూ అనుకునేవారు. నాన్నకు చెడు తిరుగుళ్ళు ఉన్నాయని, అందుకే అమ్మని అలా హింసిస్తాడనీను.

నాన్న ఎంతకను తిరిగే చెడు తిరుగుళ్ళకు అడ్డుతగలేదని, వెధవ పనులను వారించేదనీ ఆమెను పొట్టపెట్టుకున్నాడు.

ఆరోజు ఉదయం నుంచీ అమ్మా నాన్నల మధ్య తగువు అక్కా బిక్కా బిక్కా మని చూస్తూ ఉండుండి ఊరుకోమ్మా! అనేది. అక్కఎంత అందంగా ఉండేదో! పధ్నాలుగుగేళ్ళ అక్కయ్య బంగారు బొమ్మలా ఉంటుంది అనే వారందరూ.

"నువ్వుండవే ముండా. ఇవాళ దీని అంతుచూస్తాను" అని అమ్మ మీదికి విజృంభించారు నాన్న. అక్క,అన్నయ్య నేనూ ఒకేసారి గట్టిగా అరవబోయి నోటికి చేతులు అడ్డం పెట్టుకున్నాం.


అరుస్తే ఏం జరుగుతుందో మాకు తెలుసు. నాన్న మమ్మల్ని చితక తంతాడు.

"ఈ బాధలింక నేను భరించలేను. పిల్లల్నిచంపి నేను చస్తాను"అందిఅమ్మ.

"చావు ఇవాళే చావే" అని అమ్మని ఖరౌకటి వేసి వీధిలోకి వెళ్ళి పోయారు నాన్న.

"ఛీ! వెధవ మొగుడు, వీడితో కాపురం చేసేకన్నా చావటమేమేలు"అంది అమ్మ. కనులు ముఖం చీర చెంగుతో తుడుచుకుంటూ.

ఏదో కోపంలో ఆవేశంలో అలా అంది కాని అమ్మంతపనికి తెగిస్తుందని అనుకోలేదు నేను.



సాయంత్రం అవ్వాళ మా కందరికీ ఇష్టమైన బొబ్బట్లు చేసిపెట్టింది. ఆమె కనుల తడి ఆరటమేలేదు, నాన్న తిట్టారు కొట్టారు అందుకే అమ్మ ఏడుస్తుందని సరిపెట్టుకున్నాం. "ఇవాళ బొబ్బట్లెందుకమ్మా చేశావు? అడిగింది అక్క."

"ఉత్తినేనే తింటారని," అని నవ్వింది అమ్మ. నాకు తప్ప మిగతా వారందరి జీవితం ఆ రోజుతో ముగిసి పోతుందని అనుకోలేక పోయాను.

తృప్తిగా బొబ్బట్లతో భోజనంచేశాం. ఈ కొంచెం పాలు తాగి నిద్రపోండిఅని రాత్రి ఎనిమిది గంటలవేళ మేం చదువుకొంటున్నప్పుడు తెచ్చి ఇచ్చింది అమ్మ. అప్పుడప్పుడు నాన్న చేత మేం దెబ్బలు తిన్నప్పుడు అమ్మ పాలు ఎక్కువ కొని మాకివ్వటం అలవాటే.

పాలు తాగేశాం, మిగతా వాళ్ళ విషయం నాకు తెలియదు గాని నాకు మాత్రం వికారం పుట్టింది.

తర్వాత భళ్ళున వాంతి అయింది. నాన్న వచ్చారు. అప్పటికి నేను తప్ప అమ్మతో సహా అందరూ నిద్రపోయినట్లె ఉన్నారు.

"ఏరా! వెధవా ఏమయ్యింది!" అడిగారు నాన్న.

జరిగింది చెప్పేశాను నాన్నతో - అబద్ధాలాడకూడదని.

"నా గురించి నేను అమ్మని, మిమ్మల్ని ఇబ్బంది పెట్టేవాణ్ణని ఎవ్వరితోనన్నా అన్నావో జాగ్రత్త పళ్ళు చీరేస్తాను" అన్నారు నాన్న. అలాగే అన్నట్లు తల ఊపాను. ఎప్పుడూ లేని కంగారు తడబాటు నాన్నలో చూశాను.

తర్వాత ఏం జరిగిందో నాకు తెలియదు.

హాస్పిటల్ బెడ్ మీద నాకు తెలివి వచ్చి కనులు విప్పేసరికి నా మంచం పక్కన నాన్న తప్ప అమ్మ అక్కయ్య అన్నయ్య లేరు.

వాళ్లు ఈ ప్రపంచం నుంచి బాధల నుంచి వ్యథలనుంచి దాటి పోయారు.

స్టేట్ మెంటు నాకేం తెలియదనే ప్రతి ప్రశ్నకూ జవాబిచ్చాను. రాత్రి పాలుతాగానని చెప్పాను. ప్రతిరోజూ మీకు పాలు తాగే అలవాటుందా అని అడిగిన ప్రశ్నకు తాతకాయ లా తలూపేశాను అలవాటుందని.

తర్వాత ఆ కేసు ఏం చేశారో నాకు తెలియదు.

కొంత కాలం తరవాత వరాల్ని పల్లెగ్గా తెచ్చేసుకున్నాడు నాన్న. వరాలు వంట నేను తిననని తిరగబడ్డాను. ఏమిటో అదంటే నాకసహ్యం. కొట్టి తిట్టి నన్ను దారికి తేలేక వేరే ఊర్లో బడిలో నన్ను చేర్పించాడు నాన్న.

నెలకింత అని డబ్బు పంపించేవాడతను. దానితోనే సర్దుకునే వాణ్ణి నేను. బట్టలు కూడా సంవత్సరానికి మూడు నాలుగు జతలు కుట్టించేవాడు. నేను ఎవ్వరూ ఆత్మీయులు లేనివాణ్ణవటం వలన కాబోలు నాతోటి విద్యార్థులందరితోనూ సఖ్యంగా ఉండేవాణ్ణి.

నేను అద్దెకు ఉండే ఇల్లుగలావిడ మహాలక్ష్మమ్మగారు నన్ను చాలా ఆప్యాయంగా చూసేది. పండగ లేవయినావస్తే భోజనానికి పిలిచేది. ఆవిడ ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా పనిచేసేది. ఆమె, ఆమె తల్లి, ఆమె కూతురు మాత్రం ఆ ఇంట్లో ఉండేవారు. ఆమె బొట్టుపెట్టుకునేది. పువ్వులు పెట్టుకునేది కాని ఆమె భర్త నేనా ఇంట్లో ఉన్నంత కాలం ఎప్పుడూ రాలేదు. ఆమె కూతురు ఆమెతో పాటే స్కూలుకి వెళ్లి వస్తూండేది. నాకు ఆ పిల్లతండ్రి ఎవరో తెలుసుకోవాలనే కుతూహలం. ఓ రోజు ఆ పిల్ల పెరట్లో జామిచెట్టు కింద లక్కపిడతలు పెట్టుకుని ఆడుకుంటూంటె ఆ పిల్ల అమ్మ, అమ్మమ్మ ఇంటి పనుల్లో ఉన్నప్పుడు అడిగాను.

"పాపా మీ నాన్నగారు?" అని నేను అనేంతలో లేరు అని చెప్పిందా అమ్మాయి.

అయితే వాళ్ళమ్మ పువ్వులు; ముఖాన బొట్టు ఎందుకు పెట్టుకుంటూంది? అదే ఒక పెద్ద ప్రశ్న నన్ను వేధించసాగింది.

నాతో క్లోజ్‌గా ఉండే ఓ స్నేహితుణ్ణి అడిగాను. మా ఇంటి గలావిడ మొగుడెక్కడుంటాడ్రా అని.

వాడు వెంటనే తాడేపల్లి గూడెంలో అన్నాడు.

నేను కనులు పెద్దవిచేసి ఆశ్చర్యంతో వాడివైపు చూస్తూ "మరి ఎప్పుడూ రాడేం?" అడిగాను.

దానికి వాడు పకపకా నవ్వి "ఎందుకు వస్తాడు? అతనికి భార్యాపిల్లలు ఉన్నారట. ఈవిడంటె అతను సరదా పడ్డాడట ఆవిడ కూడా మోజుపడిందట. అమ్మాయి పుట్టేసింది. అతను ముఖం చాటు చేసుకున్నాడు. ఈవిడ ఉద్యోగం సంపాయిం



చుకుంది ఇది పెద్దలు చెప్పుకునే కథ. అన్నాడు.

నాకు ఎందుకో ఆవిడా ఆపిల్ల అంటే ఆనాటి నుంచీ జాలి పుట్టుకొచ్చింది. జీవితంలో వాళ్ళ కేదయినా ఉపకారం చెయ్యాలని అనుకునే వాణ్ణి.

చదువు అయి ఉద్యోగస్థుణ్ణి అయ్యాను. నాకు సంప్రదాయ కుటుంబాలనుకునే వాడెవరూ పిల్లనిస్తామని ముందుకు రాలేదు. కారణం నాన్న వరాలుతో సంసారం చెయ్యటమే.

అప్పుడు నాకు మహాలక్ష్మమ్మగారు, ఆమె కూతురు గుర్తుకు వచ్చి ఆ ఊరు వెళ్ళాను. ఆమెకూతురికింకా పెళ్ళి కాలేదని తెలిసి వాళ్ళింటికెళ్ళి మహాలక్ష్మమ్మ గార్ని సూటిగా అడిగేశాను.

"ఏమండీ! మీ అమ్మాయిని నాకిచ్చి పెళ్ళి చెయ్యటానికి ఏమయినా అభ్యంతరాలున్నాయా? అని."

మహాలక్ష్మమ్మగారి ఆశ్చర్యానికీ ఆనందనికి అవధుల్లేవు "మీ నాన్నగారు సరేఅంటే నాకే అభ్యంతరాలూ లేవు. కట్నం కానుకా ఇచ్చి పిల్ల పెళ్ళి ఘనంగానే చేస్తాను అంది." అప్పటికి ఆవిడ తల్లి పోయింది. నాకు కాఫీ ఫలహారం ఇచ్చి తరవాత సుశీలా అని పిలిచింది. లంగా జాకెట్టులో మాత్రమే నాకు తెలుసున్న సుశీల, గులాబిరంగు వుల్ వాయిలు చీరలో వచ్చి నా ఎదర నిల్చుని పెదవుల మీద చిరునవ్వు కదులుతూంటగా నమస్కారం చేసింది.

ఛాయ తక్కువయినా కను ముక్కు తీరులో ముఖం కళగా ఉంది. లావు, సన్నమూ, పొడవు, పొట్టికాని సుశీల నాకు నచ్చింది. పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాను

ఈవిషయం నాన్నకు చెబితే ఆకాశమంత ఎత్తు ఎగిరి వీల్లేదు పొమ్మన్నారు.

మీరు చేసిన నిర్వాకానికి అంతకన్నా మంచి సంబంధం ఎలా వస్తుందని నేను తిరగబడ్డాను.

"నిర్వాకానికేం తక్కువరా? లక్ష రూపాయల ఆస్తి నీపేర దాచాను" అన్నారు.

"అక్కర లేదు. వరాలు గురించి మీరసలు పెళ్ళికి రావద్దు" అన్నాను.

"రాన్లే" అన్నారు నాన్న-ఆగొంతులో బాధ స్పష్టంగా వినిపించింది.

ఆయన, వరాలు రాకుండానే మా పెళ్ళి క్లుప్తంగా జరిగిపోయింది. ఉభయ ఖర్చులూ పెట్టి మహాలక్ష్మమ్మ గారే పెళ్ళి జరిపించేసింది ఆవిడ సంపాదనంతా కూతురుకే కనుక. సుశీల అందమైన చీరలే కడుతుంది. నేను వాయిలు టెర్లిను చీరలే కొంటున్నాను. సుశీల నేత చీర కట్టడం నేనూ చూడలేదు.

నాన్న ఎన్నోసార్లు పెళ్ళి అయిన తరువాత మమ్మల్ని ఆహ్వానించారు. మహాలక్ష్మమ్మగారు "తప్పు ఎంతయినా తండ్రి-వెళ్ళు" అని బలవంతంగా మందలించి, సుశీల కూడా వెళ్దామండీ అని కోరిన మీదట అప్పుడప్పుడు నాన్న ఇంటికి వెళ్ళి వస్తూ ఉండేవాణ్ణి. అమ్మ నాన్నలానే వరాలూ నాన్నా పోట్లాడుకునే వారు. ఎందుకో నాకు తెలియదు. సుశీల అంది ఓ సారి "ఆవిడ కేరక్టరు మంచిది కాదుట, ఎదురింటి చింతపండు షావుకారితో తిరుగుతుందట అందుకే మావగారు" అని అందో లేదో. "ఛీ నోరు ముయ్యి ఇంత వయసు వచ్చింది. ఆవిడ అలాంటిదికాదు" అనేశాను. కొంత కాలంగా నాన్న మంచాన్న పడ్డారు. ఓసారి వచ్చి చూసిపో అని చాలా సార్లు ఉత్తరాలు రాశారు. కాని ఎందుకో అతనిమీద నా గుండె లోతుల్లో అసహ్యం. పండగకి ఎలా అయినా ఓసారి రమ్మని నిన్ను పిలవనులేఅని ఆయన రాసినఉత్తరం చూసి సుశీల నన్ను మందలించి ప్రయాణం కట్టమంది.

వరాలుకీ సుశీలకీ ఘర్షణ. వరాలుకి మా ఆవిడచేత అత్తయ్యా అని పిలిపించుకోవాలని ముచ్చట. మాఆవిడ ఏమండీ అంటుంది కాని అత్తయ్యా అని పిలవదు.

నాకు బలే చిరాకు వేసింది. వెంటనే ప్రయణం కట్టేశాను.

మూడు రోజుల తర్వాత లాయరు వెంకట్రావు గారి దగ్గర నుండి టెలిగ్రాం వచ్చింది. నాన్న పోయారని వెంటనే రమ్మనీను.

చితికి నిప్పు అంటించే ముందు నాన్న, అమ్మ అక్కయ్య, అన్నయ్య అందరూ మెదిలారు నాఎదలో లీలగా.
తర్వాత తన ఆస్తి సర్వం నాపేర వ్రాసిన వీలునామా లాయరు వెంకట్రావు చదివి వినిపిస్తూంటె నివ్వెరపోయాను. నాన్నకు నా మీద ఎంత ప్రేమ!
తనకేమీ ఇవ్వలేదనీ అన్యాయం చేసి పోయాడనీ నాన్నని తిడుతూ గుండెలు బాదుకుంటూ ఏడ్చేవరాల్ని చింత పండు షావుకారు ఓదారుస్తున్నాడు.
. మహాలక్ష్మమ్మ గారు ఎప్పుడో వీలునామా రాయించింది. తన తదనంతరం ఆస్తి బ్యాంకి ఎకౌంట్లు అన్నీ నాకే దక్కాలని. *


ఉమ్మడి కుటుంబంలో మగవాళ్ల ఐక్యత కన్నా
ఆడవాళ్ళ సఖ్యతే ముఖ్యం!
వేజెళ్ళ సత్యనారాయణ
ఆడవాళ్ళే అలిగితే...?
లక్ష్మీ ఫిలింస్

వేలం పాట

కర్లపాలెం హనుమంతరావు

"యువరటెన్షన్ ప్లీజ్!...!"

జబర్దస్తీగా వినిపించిన ఆ గొంతుతో అప్పటిదాకా రకరకాల కబుర్లతో గందరగోళంగావున్న సెకండ్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ కొద్దిగా సద్దుమణిగింది.

"లేడీస్ అండ్ జంటిల్‌మన్!... భాయియో!... ఔర్ బహెనో!... అయ్యలారా... అమ్మలారా!..."

మూడు భాషల్లోనూ ముచ్చటగా సంబోధిస్తున్న ఆ మూడు పదులునిండని యువకుడు చూపులకు కూడా చాలా ముచ్చటగా వున్నాడు.

అప్పుడే ఐరన్‌చేసి వేసుకొన్నట్లున్న కాస్ట్లీడ్రెస్, చెదరని హిప్పీక్రాపు... చెరగని చిరునవ్వుతో చదువుకుపోతున్న ఆ కుర్రవాడి పాఠాన్ని ఎంత వద్దనుకున్నా వినకుండా వుండలేక పోయాను.

"...ఇది మా కంపెనీ ప్రచారం కోసం, సేల్స్‌ప్రమోషన్ కోసం పెట్టిన పథకం... ఇక్కడవున్న ఈ డ్రెస్ మెటీరియల్‌లో ఒక్కో ఐటమ్‌ను పాటకు పెడతాము ... టెరీకాట్, పాలిస్టర్, స్ట్రెచ్‌లాన్, వూలెన్... జపాన్, అమెరికా, స్విట్జర్లాండ్ మోడల్స్... పాంటు పీసులు, షర్టుపీసులు, సూట్‌మెటీరియల్. మీటరు, మీటరున్నర... టూ మీటర్స్ అండ్ టూ అండ్ హాఫ్‌మీటర్స్... ఇప్పుడు ఆక్షన్‌లో పాడుకొన్న అదృష్టవంతులకు దక్కుతాయి... ఇందులో మోసం, దగా, మాయ, మిస్టరీ— ఏవీ లేవుసార్!... కంపెనీ ప్రచారం కోసం చేపట్టిన సేల్స్‌ప్రమోషన్ పథకం మాత్రమే. అతితక్కువధరలో అతిమన్నికైన బట్టలను వేలం పాటలో పాడుకోవచ్చు... గెల్చుకోవచ్చు... ఇందులో బలవంతం ఏమీ లేదు. మోసం అసలే వుండదు. ఆక్షన్‌లో ఎవరైనా పాల్గొనవచ్చు... ఐతే రెడీకాష్ వుండాలి... పాడినవారందరికీ కంపెనీ తరఫున ఏదో ఒక బహుమతి గిట్టుతుంది... బాల్‌పెన్, దువ్వెన... సెంట్‌బాటిల్... కంపెనీ కాంప్లిమెంటరీగా పాటలో పాల్గొన్నవారందరికీ వుచితంగా ఇస్తుంది..."

వుచితం అనేమాట వినేసరికి చాలా మంది దృష్టిఇటు మళ్లింది.

అనుమానంపోని ఓ నడివయసు రైతు "గుడ్డలు మంచివేనా?" అనడిగాడు.

"మంచి ప్రశ్న వేశారు బాబాయ్యగారు! మంచి రకం బట్టలను ఇలా వూరూరా తిప్పుకుంటూ అమ్ముకోవాల్సిన అవసరం



ఏమిటుంది అని మీలో చాలా మందికి అను మానంగా వుండొచ్చు...లేడీస్, జంటిల్ మన్!... ఇది లిపారియా మిల్స్‌వారి తయారీసరుకు... కేవలం ప్రచారం కోసం కమీషన్ పద్ధతిమీద మేము ఇలా అమ్ముతుంటాం... అంతేగాని బట్టనాసి రకం అయికాదు... ఒక్కసారి మీరే మీ కళ్ళతో చూడండి ... కంపెనీ లేబిల్స్... బజారులో దొరికేరేటు..." అంటూ ఆ వేలంపాట కుర్రవాడు లైట్ బ్లూ షర్టుపీస్ మడత విప్పి ప్రశ్న అడిగిన రైతు పళ్ళో పరిచాడు.

పక్కనున్న జనం దాన్ని పరీక్షించ టం మొదలు పెట్టారు. కుర్రవాడు వేలం పాట మొదలు పెట్టాడు.

"తాతగారి పళ్ళోవున్న ఈ లైట్ బ్లూ టెరీకాటన్ షర్ట్‌పీస్... టూమీటర్స్... కంపెనీ వారిపాట... పదిహేను రూపా యలు. ఫిఫ్టీన్ రూపీస్ ఓన్లీ..."

ఎటువైపునుండీ బదులు లేదు.

"ఇదే బట్ట బజారులో మీటరు పాతిక రూపాయలు తక్కువ వుండదు సార్... అదృష్టవంతులు పాడుకోండి... పాటలో పాల్గొన్న వారందరికీ ఒక దువ్వెన వుచి తం..."

"పదహారు రూపాయలు" అన్నాడు కిటికి పక్క సీటులో కూర్చున్న బట్ట తల పల్లెటూరి మనిషి.

"పదహారు రూపాయలు... అమెరి కన్ మోడల్ టెరీకాటన్ షర్ట్‌పీస్... టూమీటర్స్... ఫర్ సిక్స్‌టీన్ రూపీస్ ఓన్లీ..."

"ఒకటోసారి...16 రూపాయలు... రెండోసారి..." బదులు లేదు.

"పదహారు రూపాయల పాట గిట్టదు గనక కొట్టివేసుకుంటున్నాం... కంపెనీ తరుపున తాతగారికి రూపాయి ఖరీదుచేసే దువ్వెన ఇస్తున్నాం ఫ్రీగా..."

బట్టతల పెద్దమనిషి చేతికి వుచితం గానే దువ్వెన వచ్చేసరికి చాలామందికి హుషారు పెరిగినట్లుంది... "టెరీన్ బిట్ జపాన్ మోడల్ టూఅండ్‌హాఫ్ మీటర్స్" అంటూ వేలంపాట కుర్రవాడు బైటకు తీసిన గులాబిరంగు గుడ్డను ఈసారి మరింత మంది ఎక్కువశ్రద్ధగా పరిశీ లించడంతో మునిగిపోయారు.

"కంపెనీ వారిపాట పాతిక రూపా యలు... ఫ్రీ మార్కెట్‌లో దానిరేట్ మినిమమ్ ఫార్టీరూపీస్ పర్‌మీటర్... అదృష్టవంతులు తొందర పడండి... కంపెనీపాట ట్వెన్‌టీఫైవ్‌రూపీస్..పాడిన వారందరికి తలావక బాల్ పెన్ కాంప్లి మెంటరీ...!"

పాట పదినిముషాలకు అతికష్టంమీద ముప్పై రూపాయలకొచ్చింది.

"థర్టీరూపీస్... ఒకటోసారి...థర్టీ రూపీస్ రెండోసారి..." వేలంపాట కుర్రాడు గొంతు చించుకొంటునే వున్నాడు.

"మేష్టారూ!. ఈ రకం వ్యాపారంలో మాయ ఏమీ లేదంటారా?" అని ఆడ గాడు అప్పటిదాకా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తెరిచి పెట్టుకున్న నాపక్క పాసింజరు. అతను సూటూ బూటూలో చూపులకే చాలా దర్జాగా వున్నాడు. అంతమంది మధ్యలో సన్నో అడగటంతో కొంచెం



గర్వం అవిపించింది "ఏదో మోసం లేకుండా వుండదనుకొంటానండీ... ఏ మాయాలేకపోతే ఇంతింత ఖరీదైన బట్టలు ఇంత చవగ్గా అమ్మేస్తే ఎలాగిడుతుంది? కంపెనీ ప్రచారం అనేది వట్టి ఫార్స్... అసలు క్లాత్ నాసిరకమై వుండొచ్చు" అన్నాను.

"నో... బట్టమాత్రం మంచిదే... ముట్టుకుంటే తెలీటంలా...! ఇది మరీ నాసిరకంకాదు. మాది చీరాలలో హోల్ సేల్ క్లాత్ బిజినెస్ లెండి... బట్టల సంగతి నాకు బాగా తెలుసుగా... పోనీ ఫార్టీ పరకు నేను ట్రైచేసి చూస్తా... వస్తే అదృష్టవంతుణ్ణే. లేకపోతే బాల్ పెన్ ఫ్రీ..." అని నవ్వాడు.

ఆ దఫాపాట ఫార్టీరు పీస్‌కి నాపక్కనున్న సూట్‌వాలాకు దక్కింది. పాటలో పాల్గొన్న ముసలాయనకు, మరో ఆడ మనిషికి బాల్ పెన్‌లు ఫ్రీగా ఇచ్చి, ఫార్టీ రుపీస్‌కి సూట్‌వాలాకు క్లాత్‌బిట్ ఇచ్చేసాడు వేలంపాట కుర్రాడు.

పాసింజరు బండి జాండ్రపేటలో ఒక్క నిమషం ఆగటానికి బాగా స్లో అవుతుండగా వేలంపాట కుర్రవాడు తన సామాను సర్దుకోసాగాడు.

"నీకీ వ్యాపారంలో ఏంగిడుతుందోయ్?" అని అడిగాను.

"గిట్టటం కాదండీ... చెప్పానుగా ఇది కమీషన్ వ్యాపారం. లిపారియా మిల్స్‌వాళ్ళకి ఏజెంటుగా ఇలా వూరూరా తిరుగుతూ సేల్స్ ప్రమోట్ చేస్తుంటాం..."

"కమీషనెంత?"

"ట్వంటి నుండి ట్వంటీ ఫైవ్ పర్సెంట్ దాకా ఇస్తారండీ సేల్స్‌మీద"

"బాగా గిడుతుందా?"

"జనరల్‌గా బాగానే వుంటుందండీ.. ఒకో్ర-చోట... ఇదిగో ఇలా డల్‌గా ఏడుస్తుందిగానీ..." అని సరుకును ఎత్తుకోబోతున్న వేలంపాట కుర్రవాడిని నా ఎదురుగా కూర్చున్న ఆడమనిషి ఆపింది "ఆపాలిష్టర్ బట్ట పాటకు పెట్ట బ్బాయ్... మా పిలగాడికి ఎంతో కాలం నుండి తీసుకుందామనుకుంటున్నా" అని మొదలు పెట్టింది.

అప్పటికే ఆవిడగారు వుచితంగా బాల్ పెన్, దువ్వెన సంపాదించారు. ఐనా మరోటి సంపాదించుకోవాలన్న ఆట కోరిక అనిపించింది నాకు ఆవిడ వాలకం చూస్తూంటే. వేలం కుర్రవాడు పాలిష్టర్ బట్ట బైటికి తీసాడు. చేత్తోముట్టుకుని చూశాను. బాగానే వుందనిపించింది. సూట్‌వాలా కూడా చూసి ఫరవాలేదన్నాడు.

పాట పాతికదగ్గర ఆరంభమై పది సెకన్లలో నలభై దగ్గరికొచ్చిందీ సారి. సూట్‌వాలా, ఆడమనిషి, బాబాయిగారు, పాడేస్తున్నారు ఒకళ్ళమీద ఒకళ్ళు పోటీగా. ప్రయాణీకులందరికి పసందైన వినోదం!

నాకూ హుషారొచ్చింది ... నేనూ ఒక అంకె చెబితే పుట్టిమునిగేదేముంది? వస్తేవస్తుంది... పోతే సెంట్‌బాటిల్ అన్నా దక్కుతుంది... రూపాయిఖరీదు చేసే గిఫ్ట్! 'నలభైయ్యోదు' అంటున్న ఆడమనిషికి పోటీగా 'యాభై' అని బిగ్గరగా అరిచాను.

అప్పటిదాకా నిశ్శబ్దంగా వుండి అంత పెద్దగా అరిచిన నావంక కంపార్ట్‌మెంటులో అంతా వింతగా చూశారు. నా ఎదురు బెంచీలో కూర్చున్న ఆ కాలేజీ పిల్లయితే మరీ ఆసక్తిగా చూస్తోంది నావంక.

'యాభైయ్యోదు' అంది ఆడమనిషి నావైపు ఈసడింపుగా చూస్తూ.

కాలేజీ పిల్లముందు తలవొంపులు... ఎంత సిగ్గుచేటు! పక్కనేవున్న సూట్‌వాలా ప్రోత్సాహంతో మరో అయిదు రూపాయలు పాట పెంచాను.

వేలంపాట కుర్రవాడు హుషారుగా అరుస్తున్నాడు.

"అరవై రూపాయలు...ఒకటోసారి రెండోసారి..." బండి వేటపాలెం స్టేషనులో ఆగింది.


"...మూడోసారి ..." అని బట్ట మడతపెట్టి నా వళ్ళో పడేశాడు వేలంపాట కుర్రవాడు.

కాలేజీ పిల్లవంక గర్వంగా చూస్తూ అరవై రూపాయలు సమర్పించుకొని, క్లాత్‌బిట్ బేగ్‌లో సర్దుకుంటుండగా ప్లాట్‌ఫారం మీద నా చిన్ననాటి మిత్రుడు మురళి కనిపించి పలకరించాడు. కాఫీ తాగుదాం రమ్మంటే బేగుతో సహా బండి దిగి వెళ్ళాను.

వాడూ వూళ్ళోనే ఎఫ్. సి. ఐ లో చేస్తున్నాట్ట... ఆ విషయాలు అదీ... ఇవి మాట్లాడటంలో బెల్ ఎప్పుడుకొట్టారో గమనించలేదు... బండి కదిలింది...

హడావుడిలో దొరికిన కంపార్ట్‌మెంట్ లోకి ఎక్కేసాను. అది ఇందాకటి కంపార్ట్‌మెంట్ కాదు... కాని సీటు దొరికింది ఒకమూల...

బండి స్పీడందుకుని దపకుదురు



స్టేషనుదాటే సరికి కబుర్లలో వున్న కంపార్ట్‌మెంట్ ఖంగుమంటున్న ఆ గొంతుక్కు వులిక్కిపడినట్లు అటుచూసింది.

"యువర్ అటెన్షన్ ప్లీజ్!..."

"లేడీస్ అండ్ జెంటిల్‌మన్!... భాయియోం ... ఔర్ బహనోం ...!" అయ్యలారా. అమ్మలారా!"

మరో సారి వేలంపాట!

ఈ సారి వేలంపాట జరుపుతున్నది ఇందాకటి కుర్రాడు కాదు... నాపక్కన కూర్చుని బట్టల నాణ్యత గురించి చెప్పి నాచేత ఓబిట్ కొనిపించిన సూట్‌వాలా! చీరాల హోల్‌సేల్ బట్టల వ్యాపారస్తుడు! నా కళ్ళముందే నాటకం మళ్ళీ ఆరంభమయింది...! పాటలో పాల్గొంటున్న వాళ్ళు... అదిగో ఆమూలవున్న తాత, అదే ఆడమనిషి... వేలంపాట కుర్రవాడీసారి నాలాటి మరో అభాగ్యుడి పక్కనచేరి బట్టల విశిష్టతను గురించి బ్రెయిన్ వాష్ చేస్తున్నాడు...! వీళ్ళంతా ఒక ముఠా...అని పూర్తిగా అర్ధమయినా 'పోనిలే...ఏదో ఒక షర్ట్‌బిట్ దక్కింది' అనుకోవటానికికూడా లేకుండాపోయింది. ఇంటికి వెళ్ళి టైలరుకిస్తే నావంక ఎగాదిగా చూసి "ఈ క్లాత్ ఎక్కడ దొరికింది సార్! తడిపితే సగం కుంగిపోతుంది... రంగెలాగూపోతుంది ... ముడతలు తప్పవు..." అన్నాడు! •

నూతన శీర్షిక !!

మీరేమంటారు?

గుడిపాటి వెంకట చలంగురించి వినని తెలుగు పాఠకులు వుండరు. కాని ఆయన రచనలని ఎందరు చదివారు? చదువు తున్నారు? ముఖ్యంగా ఈ తరం పాఠకులకి చలంగారి రచనలతో ఎంతవరకు పరిచయం వున్నది? అనే విషయాలకు ఈ శీర్షిక జవాబు అవుతుందని ఆశిస్తున్నాము.

చలంగారు సుమారు ఏభై ఏళ్ళక్రితం 'మైదానం' నవల రాశారు. ఆ రోజుల్లో ఆయన రచనలు స్త్రీలని చదవనిచ్చేవారు కాదుట. చాలామంది రహస్యంగా చదివే వారు అని వినికిడి. యాభై ఏళ్ళకీ-యీనాటికీ మన సమాజమూ, మన దృక్పధమూ మారింది. ఈనాడు పచ్చి శృంగార కథలు పత్రికల్లో వస్తున్నాయి. స్త్రీ పురుష సంబంధం గురించి బాహాటంగా కథలలో, నవలల్లో చిత్రిస్తున్నారు; చర్చిస్తున్నారు. అయితే చలంగారు కేవలం శృంగారమే రాయలేదు. ఆయన స్త్రీకి గాని పురుషునికిగాని మానసికమైన స్వాతంత్ర్యం వుండాలి-ఆ స్వాతంత్ర్యం నుంచే వ్యక్తిగతమైన హక్కులూ, సరిహద్దులూ ఏర్పడతాయి-అని వాదించారు.

వైవాహికబంధం, సాంఘికపరమైన కట్టుబాట్లు - యివి వ్యక్తి స్వాతంత్ర్యం కంటే ముఖ్యమైనవీ, పటిష్టమైనవి అని వాదిస్తూ, ఈ కట్టుబాట్లు స్త్రీలకివుండాలి అని నిర్దేశించేవారు అప్పుడూ వున్నారు- ఇప్పుడూ వున్నారు-ఎప్పుడూ వుంటారు.

చాలామందికి తిరగబడాలని వుంటుంది, స్వేచ్ఛావాయువులు పీల్చాలని వుంటుంది. అధికంగా యిది స్త్రీలకి వర్తిస్తుంది. అయితే, తిరగబడమని ప్రోత్సహించే రచయిత భావాలని బహిరంగంగా వొప్పుకోలేక, లోలోన మధన పడేవారు చాలామంది వుంటారు. ఈ కట్టుబాట్లను స్త్రీ తెంచుకుంటుందీ అంటే, అది వొప్పుకోమని గొంతులు చించుకు అరిచేవారిలో స్త్రీపురుషులు యిద్దరూ వుంటారు. ఎదుటివారి స్వేచ్ఛని, తిరుగుబాటుని ఆమోదించకపోవటం అన్నది ఎందుకు జరుగుతుంది? సంకుచితమైన దృక్పధం వల్లనా? లేక స్త్రీలలోని స్వాతంత్ర్య తపనవల్ల కుటుంబవ్యవస్థ, తద్వారా సమాజవ్యవస్థ దెబ్బతింటాయని భయమా? దేనివల్ల మానసిక స్వేచ్ఛని, వ్యక్తి నిర్ణయజ్ఞానాన్ని వొప్పుకోలేకుండా వున్నారు?

'మైదానం' నవలని చాలామంది చదివే వుంటారు. ఒకవేళ చదవకపోతే ఎక్కడినుంచైనా తెప్పించి చదవండి.

నిర్వహణ : మాలతీచందూర్

'మైదానం'లోని కొన్ని భాగాలు యథాతథంగా యిక్కడ యిస్తున్నాము. ఈ భాగాలు నవలలో అక్కడా అక్కడా వచ్చిన సన్నివేశాలకి చెందినవైనా-ఇవి పూర్తిగా మానవస్వభావానికి సంబంధించినవి.

'మైదానం'లోని రాజేశ్వరివలె-సంసారాన్ని, సారవిహీనమైన వివాహబంధాన్ని తెంచుకుపోవాలని కొంతమందికి వుండవచ్చు. రాజేశ్వరి పాత్రద్వారా తమ స్వాతంత్రేచ్ఛని, స్వేచ్ఛావాంఛని కనీసం వూహల్లోనన్నా చూడటం కొంతమందికి సంతోషమివ్వవచ్చు. అయితే, అటువంటివారుకూడా అమీర్ రాజేశ్వరిని గర్భవిచ్ఛిన్నం చేసుకోమన్నపుడు-ఎలా రియాక్ట్ అవుతారు? ఆమె చేసిన పని వొప్పుకుంటారా? అమీర్ రాజేశ్వరిని ఈ పనికి బలవంతపెట్టడం పురుషులదృష్టిలో ఎటువంటి భావాలు రేకెత్తిస్తుంది?-అమీర్ అలా వత్తిడి తేవడం న్యాయమా?-ఇలా ఎన్నో ప్రశ్నలు...

○ ○ ○

నవలలోని కొన్ని యథాతథమైన భాగాలు.

1. 'లేచిపోయినా' వంటే ఎవరన్నా నన్ను, నా కెంతో కష్టంగా వుంటుంది. ఇదివరకంతా యీ మనుషుల్లోంచి, నీతిపద్ధతులలోంచి వెళ్ళిపోయి, ఎడారిలో జీవించటంవల్ల నేను చేసిన పని ఘోరత్వం, నీచత్వం బోధపడలేదు. ఆ జీవితమంతా సుందరమైన, దివ్యమైన స్వప్నంవలె, ఆ మైదారి పుణ్యభూమివలె, నాజీవితం ఈశ్వరుడికి నేనెత్తే మంగళహారతివలె తోచింది. ఇంటినే, బంధువుల్నే, భర్తనే మరిపించగల ఆ అనుభవం ఏంత ఉన్నతమో, అద్భుతమో నువ్వే ఆలోచించు. అమీర్‌ను మీరానూ అనుభవించిన తరువాత మనచుట్టూ బతికే ఈ ప్రజలందరూ పురుషులేనా, మనుష్యులేనా అనిపిస్తుంది నాకు...అమీరే నాకు కనపడకపోతే ఈ నాటికి ఇంకా నా పెనిమిటితో కాపురం సుఖంగా, మత్తుగా చేస్తో పడివుండేదాన్నే. అమీర్‌తో మీలో యింకో పతివ్రతతో స్నేహమే వుంటే, మీరూ లేచిపోయి ఉందురు, అతని ఆకర్షణని గ్రహించలేక! మీరూ నేనూ కాదు జవాబుదారీ' దానికి! ఒప్పుకోవూ? మీరెవరూ లేచిపోయి వుండరూ" ఆ ఆకర్షణ అర్థమయ్యే హృదయం వుండాలి కదా! కాని ఆ మధ్యాహ్నపు సోమరిగాలి నన్ను తాకితే, ఒళ్ళు ఝల్లుమనే గాదు, అమీరు విశాలపక్షపు వొత్తిడి స్వర్గంగా అర్థం కాకుండా వుండగలదా?

○ ○ ○

2. 'డబ్బు కావాలా?'

'అదికాదు. అట్లాంటివాడితో, దరిద్రుడితో నాకు సాహవాసమని తెలుస్తే నలుగురు నవ్వుతారు, చులకనై పోతాను'

ముఖ్యం యిదివరకంతా నేను గోల చేస్తానని భయపడ్డది. నేను బతిమాలేప్పటికి ఆమె అభ్యంతరం చాలా పడిపోయింది.

మర్నాడు సంజమసకలో అమీర్ని ఆమె యింటికి తీసుకెళ్ళాను నేనూ ఆ గదిలో ఒకమూల తల తిప్పేసుకు కూ

చున్నాను. తలుపులు, కిటికీలు అన్నీ బిగించారు.

ఎంత ప్రయత్నించినా చెవులుమూసుకోలేకపోయినాను. మొదట బాధపడ్డాను. నా వశంకాకుండా ఈర్ష్యపడ్డాను. దాన్ని అమీర్ ముద్దుచెయ్యడమూ, వన్ను పిలిచిన రహస్యపు మాటలు దాంతో పలకడమూ, అల్లాంటికాంక్షతో బరువెక్కిన కంఠమే మళ్ళీ వినడమూ నాకు మరణబాధని కలిగించింది. ఇంటికి వెళ్ళేటప్పుడు అమీర్ ఆ సంగతే ఎత్తలేదు. నేను చేసిన త్యాగానికి ఒక్కసారన్నా కృతజ్ఞత చూపలేదే—అని నాకు చాలా బాధ కలిగింది. మీరామాత్రం మర్నాడు పొద్దున్నే నాచేతులు పట్టుకుని,...'ఎంత గొప్పదానివి' అని కళ్ళకద్దుకున్నాడు.

అట్లా పదిరోజులు గడిచింది...

ఒకరోజు యింటికి చేరగానే అమీర్ నామీద యెంతో ప్రేమా కృతజ్ఞతా చూపాడు. అప్పుడు నాకెట్లా అనిపించేదంటే—అతన్ని చూడగానే ఎట్లా అయిపోయేదంటే నా మనసు-'అతనికోసం, అతని సంతుష్టికోసం ఏం చెయ్యగలను? ఇంకా ఏం చెయ్యను? ఏ త్యాగం నావల్లనౌతుంది ఏ స్త్రీలని అతనికోసం తీసుకురాగలను? నా ప్రాణాన్ని, నా మానాన్ని దేన్ని అర్పించను? నేనెటువంటి బాధలు పడి అతనికి ఆనందం కలిగించను?' అని వూరికేతపనపడేదాన్ని. నాహృదయంలో వుండే ప్రేమాధిక్యాన్ని ఎట్లాగో అతనికి అర్థమయేటట్లు చెయ్యాలనిపించేది. వూరికే కావిలింతలవల్ల వ్యక్తమౌతుందా ప్రేమ? అంతా సర్వమూ త్యాగంచేసి యేమీ అతనినుంచి నేను అనేదిలేకుండా నా అహాన్ని చంపుకుంటేనేగాని...

○ ○ ○

3. 'చూడు' ఆ పొట్ట దగ్గర ప్రవహారం నాకేమీ బాగుండలేదు. దాన్ని ఎట్లానన్నా వొదిలించుకో—

'యేం చెయ్యను?'

'పోగొట్టుకో'

'నీ బిడ్డ అమీర్'

'నా బిడ్డకాదు. దెయ్యం బిడ్డా వొద్దు ముద్దూ వొద్దు. చంపెయ్యి...'

హత్య అయినా సరే, ఆత్మహత్య అయినా సరే చెయ్యమంటారా. తమకోసమూ, నీకోసమూ తాము చేస్తారు. ఈ చిన్ని భయాలూ, సందేహాలూ, పాపాలూ వాళ్ళనేమీ అంటవు. వాళ్ళకి అర్థంకావు. వాళ్ళు ప్రేమచూపినా, ద్వేషం చూపినా దేవతలే; ఆ దేవతలకి చేసినట్లే ఆత్మార్పణం చెయ్యాలి! దేహాన్ని ప్రాణాన్ని, పిల్లల్ని అర్పించాలి వాళ్ళ పాద పీఠాల వద్ద. ఈ చచ్చు మొగుళ్ళు అల్లాంటిత్యాగం అడిగేటువంటి సమర్థులు కారు.

4. నా తప్పు సవరించు కోడానికి—"మీతో నువ్వు రా అన్నానికి-" అన్నా.

అన్నానో లేదో నా అవివేకం మనసుకి తట్టింది. ఒకటే మూకుడు. దాంటో నేనూ, అమీర్ తిన్నాము. తరవాత రోజుల్లో దాంటో నేనూ మీరా తిన్నాము. ఇప్పుడు మళ్ళీ నేనూ అమీర్ తింటున్నాము: ఆ మూకుడు కన్నా యింకేమీ లేదు యింట్లో. ఇవ్వాళేం చెయ్యను?

అడ్డదారి

ఒక రాజుగారికి వేటాడ్డం అంటే ఎంతో ఇష్టం. అందుచేత చాలా ఖరీదైన వేటకుక్కను సంపాదించి, ఒకరోజు వేటకు తీసుకువెళ్ళారు. అది మొదట్లో పెద్దపులి వాసనను పసిగట్టి అదివెళ్ళిన త్రోవలో కొంతదూరంపోయి ఆ తర్వాత నేలవాసనచూసి ఆ దారి విడచి వేరేదారి పట్టింది. ఇప్పుడు ఆ కుక్క పెద్దపులిని వెంబడించడం మాని దానిదారిలో అడ్డుగా పరుగెత్తిన జింకను వెంబడిస్తుంది. రాజుగారు ఏదో ఒకటి దొరుకుతుందనే ఆశతో కుక్కను వెంబడిస్తున్నారు. అది మళ్ళీ నేలను వాసన చూచి జింక వెళ్ళిన త్రోవను వెంబడించింది. తర్వాత ప్రక్కనున్న పొదలు గట్టిగా మొరుగుతుంటే, రాజుగారు అదేదో పెద్దజంతువని ఎంతో జాగ్రత్తతో తుపాకి గురిపెట్టి, నక్కి నక్కిగా నడుచుకుంటూ వస్తే, అది అడవి పిల్లి.

మనలో చాలామంది ఆ వేటకుక్కను పోలినవారే. ముందు ఎంతో ఆర్భాటంగా ఒక మంచి పనిని మొదలుపెట్టి, క్రమంగా చేరవలసిన గమ్యం నుంచి దూరంగా పోయి వ్యర్థమైన విషయాల అన్వేషణలో పడి అడ్డదారిలో సాగిపోతుంటాము.

చాలామంది భక్తులుకూడా అంతే. ఇహలోక సంబంధమైన ఆకర్షణలో పడి, వాటిపై ఆసక్తి కలిగి మొదట అనుకొన్న గమ్యం నుండి చూస్తూ చూస్తూండగానే దూరమైపోతుంటాము. ఇలాంటి వారు పరలోక సంబంధమైన విషయాలకు దూరమై ఇహలోక ఆకర్షణలో మునిగిపోతారు.

వెర్రిగా నుంచున్నాను. ఇద్దరూ నాకేసి చూస్తున్నారు.

'రండి ముగ్గురం తిందాం.' అన్నాను. అమీర్ కదలడు. మీరా కదలడు. ఎంతసేపు నుంచున్నామో! నా కళ్ళు తిరుగుతున్నాయి. నాతల్లో ఒక్క ఆలోచనాలేదు చప్పున నాస్త్రీత్వాన్ని వుపయోగించి నవ్వు చిమ్ముతో... "మీ యిద్దరూ పిల్లలటా— నేను కలిపి పెడతాను. ఏం?"

అని వాళ్ళ వంకన్నా చూడక, వెళ్ళి అన్నమూ దోసకాయ పచ్చడీ తీసుకొచ్చాను.

'ముందు ముద్దనాది. తరువాత అమీర్'

'నేను తర్వాత తింటానులే' అని, కళ్ళన్నా యెత్తక విసిరాడు మాటల్ని అమీర్. అపజయంతో గుటకలు మింగాను.

'నువ్వన్నా నామాట వినవా?' అన్నట్లుగా కళ్ళు మీరా మొహంకేసి ఎత్తి ముద్ద నోటిలో పెట్టాను. అతనితో మధ్య మధ్య నాలుగు ముద్దలు నేనూ తిన్నాను. తరువాత అమీర్ దగ్గరికి వచ్చాను

'అక్కడ పెట్టు' అన్నాడు కఠినంగా

తింటున్నాడు. 'నువ్వూ తిను' అన్నాడు. తింటున్నాను 'చూశావా? ఎట్లానూ నేనువేరే!' అన్నట్లు చూస్తున్నాయి. మీరా కళ్ళ,

5. ఆ రాత్రి నీళ్ళల్లో యిసకలో, చీకట్లో మీరా నన్ను తనదాన్ని చేసుకున్నాడు. అతని మనసు నొప్పించే శక్తిగాని, అతని అధికారం చేసే శక్తిగాని నాకు లేదు.... మాపక్కనే నల్లని ఆకారం... అమీర్ కళ్ళు... చేతిలో తళతళలాడే కత్తి.

...మీరా పొదల వెనుక మాయమైనాడు. తొరతొరగా అమీర్ని వెతికాను.

వొళ్ళంతా ఎక్కడ తాకినా రక్తమే. నాముద్దు వుంగరాల జుట్టు, నన్ను తొంగిలించుకొని వొత్తుకున్న రొమ్ము— ఆ బలమైన చేతులు వెల్లాడి పోతున్నాయి...

'ఏమిటి అమీర్ యిది? ఎందుకు అమీర్, యిట్లా చేశావు? నేనేంగాను? నువ్వులేక ఎట్లా బతకను అమీర్! నన్నూ చంపు' అని ఏడ్చాను.

'నిన్ను చంపదలచుకోలేదు. చంపవద్దనుకున్నాను. నేనో మీరాయో ఒకరమే బతకాలి. నీకు మీరా కావాలి'

'నువ్వు చావడమెందుకు అమీర్?'

'నిన్ను విడిచి బతకలేను'


'విడవడమెందుకమ్మా?'

"ఏమండోయ్ వచ్చేటప్పుడు పది కార్డులు కొని తీసుకురండి" అంది అంబిక భర్తతో

"అదేమిటి అన్ని కార్డులు ఎందుకు" అడిగింది పక్కింటి రోహిణి.

"మావారు పిసినారి కదా- పది తెమ్మంటే కనీసం ఒకటయినా తెస్తారని" అంది అంబిక.

-హిమబిందు



'ఆ మీరాతో నిన్ను పంచుకుంటా ననుకున్నావా? తురక బిడ్డని—'

పై అయిదు భాగాలూ పుస్తకం లోనివి—

o o o


రాజేశ్వరి తన జీవితంలో అమీర్, మీరాలను సమానస్థాయిలో పంచుకోవా లనుకోవటం సమంజసమా? ఇదిసాధ్యం కాదని చలంగారే ముగింపులో చెప్పారను కోండి. స్త్రీ పురుషులిద్దరూ తమ తమ అంతరాల్లో రాజేశ్వరీ అమీర్‌లని మెచ్చు కోవటం, అసహ్యించు కోవటం- రెండూ జరుగుతూ వుంటాయి. అంతేకాక ఇటు వంటివి సంభవనీయమా? సహజమా?- అనికూడా కొందరు అనుకోవచ్చు. పాతిక లైన్లకి మించకుండా ఈ యిచ్చిన అయిదు సన్నివేశాల గురించీ మీ మీ అభిప్రాయాలు వ్రాసి పంపండి. అది కేవలం విమర్శనా దృక్పథంతో గాక మనో విశ్లేషణతో, అంటే, మనసు చేసే అల్లరికి ప్రాధాన్యం యిస్తూ వుండాలని మాకోరిక.

ఈ అభిప్రాయాలని పంపే పాఠకులలో కొందరు తమ పేరు పైకి చెప్పటం ఇష్టం లేకపోతే— పొడి అక్షరాలతోటి వేస్తాము— పేరు రహస్యంగా వుంచబడు తుంది. అయితే మాకు మటుకు పేరూ అడ్రసూ— వివరంగా తెలిసినప్పుడే ఆ అభిప్రాయం ప్రచురించబడటానికి వీలవు తుంది.

మీ అభిప్రాయాలు పంపవలసిన అడ్రసు :

మాలతీ చందూర్,
పోస్ట్ బాక్స్ **2922,**
మద్రాసు - 600004.

ఆ అనుభవం కావాలి!



వి. మోహన్ కుమార్

* జరిగిన కథ *

స్వప్న ఆలోచించే ప్రవీణ్‌ని కోరుకుందనుకున్నాడు ఆనందరావు. అవకాశం చూసి ప్రవీణ్ ఎవరో స్వప్నకి తెలియ బరచాలని ప్రయత్నించాడు ప్రశాంత్, ప్రశాంత్ ప్రవీణ్ గురించి చెప్పినదేదీ స్వప్నకి రుచించలేదు. జెలసీతో మాట్లాడుతున్నాడనుకుంది స్వప్న. మేరేజ్ ఎంగేజ్‌మెంట్ దగ్గరికొస్తోంది. ఈ సమయంలో కేవలం ఒక్క విజయ మాత్రం సహకరించగలదని ప్రశాంత్ ప్రయత్నించాడు- కానీ విజయ ప్రవీణ్ ఎవరో తెలిసే ఫోటోలు, ఉత్తరాలు కాల్చేసింది-ఆధారాల్లేవు- ఒకవేపు ప్రకాష్ కూడా స్వప్నని కాపాడాలని ప్రయత్నించాడు- నిర్ణయం మారలేదు. అనుమానం తీర్చుకోడం కోసం పరబ్రహ్మం ఆనందరావులు విజయని ఇంటరాగేట్ చేసేరు- విజయ నిజం చెప్పలేదు. ప్రవీణ్ ప్రకాష్‌ని దారిలోంచి తొలగించే ప్రయత్నంలో వున్నాడు. లక్ష్మి మీదకి మనసు వెళ్లేలా ప్రకాష్‌ని తిప్పడం కోసం కారులో వుంచిన డబ్బు పోయేలా ఏర్పాటు చేసింది ఆనందరావే మరి!

31

"వాడికి నేనెందుకు సహాయం చెయ్యాలి, వాడికీ నాకూ ఏమిటి సంబంధం" సదాశివరావు ఎగిరి పడ్డాడు.

ఎదురుగా సోఫాలో కూర్చున్న పార్వతి గడ్డానికి చెయ్యాన్చి ఆలోచిస్తోంది

"ఇలాంటి పొరపాటే నీ కొడుకో అల్లుడో చేస్తే క్షమించి వుండే వాడివి కాదా నాన్నా"

లక్ష్మి ప్రశ్నకి ఆశ్చర్యపోయాడు సదాశివరావు. ఇంత జరిగిన తర్వాత కూడా లక్ష్మి ప్రకాష్‌ని వెనకేసుకొస్తుందని అనుకోలేదు.

"లక్ష్మీ. నేను ప్రకాష్‌ని అంతకన్నా ఎక్కువగానే చూసుకున్నాను. వాడూ తగ్గట్లుగా ప్రవర్తించి వుంటే ఇంతకి మించిన తప్పునే క్షమించి వుండే వాణ్ణి. కాని వాడికి మన మీద ఏ మాత్రం అభిమానం లేదు. వాడికి అవసరం వచ్చింది కాబట్టి మన దగ్గర కొచ్చాడు"

"అనవసరం లేందే ఎవరు మాత్రం ఎవరి దగ్గర కొస్తారు. ఇప్పుడు అతను కష్టంలో ఉన్నాడు కాబట్టి ఆదుకోవాలి"

లక్ష్మి మాటలు విన్న సదాశివరావు పార్వతి వంక చూసాడు. ఆమె మాట్లాడ లేదు.

"లక్ష్మీ ఈ మాత్రం నాకూ తెలుసు. అయితే కొద్ది రోజుల్లో నీ పెళ్లి చేయాలి. నాకూ డబ్బు అవసరం ఉంది"

"నీ దగ్గర రెండు లక్షలే ఉన్నాయా నాన్నా"

"ఉంది కదా అని ఎవడికి పడితే వాడికి దానం చెయ్యమంటావా. నా డబ్బు నాకు కావలసిన వాడికి ఇచ్చుకుంటాను. అంతేకాని..."

"సరే నాన్నా, నీ అంతర్యం అర్థమైంది. నీ డబ్బు నీ అల్లుడికి తప్ప మరొకడికి ఇవ్వడం నీ కిష్టంలేదు! ఒక ఆడపిల్ల తండ్రిగా నీ ఆలోచనలో తప్పులేదు. కాని నీకా అదృష్టం లేదు. నీ డబ్బు నీ దగ్గరే భద్రంగా ఉండిపోతుందేమో..." లక్ష్మి కళ్ళలో నీళ్లు తిరిగాయి.

"లక్ష్మీ" అరిచాడు సదాశివరావు సంభ్రమంగా

"క్షమించు నాన్నా..." లక్ష్మి వెనక్కి తిరిగి ఏడుస్తూ వెళ్ళిపోయింది

32

ఉదయం అయిదున్నర.

గదిలో ఫోన్ బిగ్గరగా మ్రోగడంతో ఉలిక్కిపడి లేచింది స్వప్న "హలో"

"నేను ప్రవీణ్ మాట్లాడుతున్నాను"

అంత ఉదయం అతను ఎందుకు ఫోన్ చేస్తున్నాడో అర్థం కాని స్వప్నకి ఏం మాట్లాడాలో తెలియలేదు.

"ఏమిటి" అంది కంగారుగా

"ఏమిటో ఒకటి వుంటే తప్ప ఫోన్ చెయ్యకూడదా"

"అలా అని కాదు"

"నిన్న రాత్రి నాలుగుసార్లు ఫోన్ చేసాను. ఎక్కడికెళ్ళావు"

"నాన్నగారితో కలిసి సినిమా కెళ్ళాను"

"ఐ సి. నేను ఫోన్ చేసినట్టు చెప్పలేదా"

"చెప్పారు"

"మరయితే ఎందుకు ఫోన్ చెయ్యలేదు"

"రాత్రి ఆలస్యం అయిపోయిందని"

"టెలిఫోన్ వాళ్ళు రాత్రింబవాళ్ళు పనిచేస్తారు తెలుసా. ఆసక్తి వుంటే ఎప్పు డైనా ఫోన్ చెయ్యచ్చు"

"సారీ" అంది స్వప్న

"నేను మార్నింగ్ ఫ్లయిట్‌లో వస్తున్నాను"

"సరే" అంది స్వప్న

అతను ఫోన్ పెట్టేసాడు.

అతను అలా ఫోన్ చేసాడంటే అర్థం తను వెళ్ళి అతన్ని రిసీవ్ చేసుకోవాలి. ఎంగేజ్‌మెంట్ ఫిక్స్ అయిన తర్వాత అతని ప్రవర్తనలో వస్తున్న మార్పుని స్వప్న గమనించక పోలేదు.

అంతకు ముందు ఎంతో మన్నన చూపించిన వ్యక్తి ఇప్పుడు అధికారం చూపిస్తున్నాడు. తను అతనికి సర్వావేళలా అందుబాటులో ఉండాలి. ఉండకపోతే వచ్చిన వెంటనే అతను ఎక్కడున్నాడో పట్టుకుని ఫోన్ చెయ్యాలి. లేకపోతే అత నికి కోపం వస్తుంది. అతను కావాలనుకున్నప్పుడల్లా అందంగా తయారయి అతని పక్కన నించోవాలి. పార్టీలకీ షికార్లకీ వెళ్ళాలి.

అతను తనని ఓ ఆభరణంలా అందరికీ గర్వంగా చూపిస్తాడు. ఏ మాత్రం తేడా వచ్చినా అతనికి కోపం వస్తుంది. తిట్టేస్తాడు ఇప్పుడే ఇలా వుంటే రేపు పెళ్ళ య్యాక ఎలా ఉంటాడో! స్వప్నకి భయం వేసింది.

కాని ఇప్పుడు తనేం చెయ్యగలదు? అతనికి నచ్చినట్లు సర్దుకు పోవాలి. దీని వల్ల తనకి అంత బాధలేదు. కారణం. ఇలాంటి వాళ్ళు భార్యల్ని అపురూపంగా చూసుకుంటారు. అయితే తన బాధ మరొకటి!

అతని అలవాట్లు. డబ్బుని పిచ్చలపిడిగా అతను ఖర్చు చేస్తున్న పద్ధతి

మొదట్లో ఇలానే ఉంటుందని, కొన్ని రోజులు పోయాక ఎంగేజ్‌మెంట్ తగ్గి మామూలుగా ఉంటాడని ఆశించింది. అయితే తన అంచనాలు నిజం అయ్యే సూచన కనిపించడం లేదు.

గడియారం వంక చూసిన స్వప్న ఉలిక్కి పడింది.

టైం అయిపోతోంది.

తను తయారవ్వాలి. కట్టుకునే చీరెలో, పెట్టుకునే బొట్టులో, హెయిర్‌స్టయిల్లో ఎప్పటికప్పుడు కొత్తదనం చూపించాలి. లేకపోతే ఏదో కామెంట్ చేస్తాడు.

గబుక్కున మంచం దిగి బాత్‌రూంలోకి వెళ్లింది.

• • •

ఎయిర్‌పోర్ట్.

బొంబాయి నుంచి వచ్చిన విమానం ఆగి అయిదునిమిషాలయింది. ప్రవీణ్ ఎయిర్ పోర్ట్‌లాంజ్‌లోకి వచ్చాడు.

తనని రిసీవ్ చేసుకోడానికి ఎవరూ రాకపోవడంతో అతనికి కోపం వచ్చింది. ఓసారి విసుగ్గా ఎయిర్‌పోర్ట్ నలుమూలలా చూసాడు. తనకి కావలసిన వ్యక్తి కనిపించ లేదు.

కోపంలో వెళ్ళి పోదామనుకున్నాడు. కాని ఆమె రాలేదంటే నమ్మకం చిక్క లేదు. ఇక్కడే ఎక్కడో తనకోసం చూస్తూ వుంటుందనిపించి, మరోసారి వెతికాడు.

ఎవరూ లేరు.

విసవిస నడిచి టాక్సీని పిలిచి దాంట్లో ఎక్కబోయాడు. ఇంతలో వెనక నుంచి ఓ కారు వేగంగా వచ్చి టాక్సీముందు నిలిచింది. దాంట్లోంచి పరుగున దిగింది స్వప్న.

"ఇదేమిటి అప్పుడే వచ్చేసారు" టాక్సీదగ్గరకి వచ్చి తలుపు తెరిచి అడిగింది స్వప్న.

అతను ఆమెవంక చిత్రంగా చూసాడు. అవమానంతో కందగడ్డలా వుంది ఆ ముఖం.

"అప్పుడే అంటే"

"మీరు కలకత్తా నుంచి రావాలి కదా! ఆ ఫ్లయిట్‌కి ఇంకా అరగంట టైం వుంది!"

"నేను నిన్న ఉదయం కలకత్తానుంచి బొంబాయివెళ్ళినట్టు నీకు తెలియదా?"

"తెలియదు!"

"నిన్నరాత్రి ఫోన్‌లో చెప్పాను. నీకు ఎవరూ చెప్పలేదా?"

"లేదు! మర్చిపోయారేమో. పోనీ ఈరోజు ఉదయం ఫోన్‌చేసినప్పుడు మీరు చెప్పలేదేం?"

"హుఁ!" అతను వికటంగా నవ్వాడు.

"రండి కార్లో వెడదాం!"


అతను టాక్సీదిగి కార్లో ఎక్కాడు. స్వప్న అతనిపక్కన కూర్చుంది. కారు బయల్దేరింది,

"మీరు బొంబాయినుంచి వస్తున్నట్టు ఉదయం చెబితే కాస్త ముందుగానే వచ్చి ఉండేదాన్ని!" అంది స్వప్న నొచ్చుకుంటూ.

"నువ్వు అడిగావా?"

"మీరు బొంబాయి వెళ్ళినట్టు నాకు తెలియదు. కలకత్తానుంచే ఫోన్‌చేస్తున్నా రనుకున్నాను!"

"ఎలా తెలుస్తుంది. తెలుసుకోవాలన్న ఆసక్తివుంటే తెలుస్తుంది. ఎప్పుడు ఫోన్‌చేసినా ఎందుకొచ్చిన ఇబ్బందిఅన్నట్టు మాట్లాడ్తావు. అసలు నాతో మాట్లాడ్డం ఇష్టం ఉండదు!"



"అలా ఎందుకంటారు?"

"నాకు అలా అనిపిస్తోంది!"

"సారీ!"

"స్వప్నా ఇది నాకు నచ్చదు. నా భార్య అహర్నిశలూ నా ధ్యాసలో గడపాలని కోరుకుంటాను. అలా వుండేవాళ్ళంటే నా కిష్టం. నువ్వు చూడబోతే......"

స్వప్న తెల్లబోయింది. ఆ తర్వాత ఏమంటాడో అని ఎదురుచూసింది. అతను మాట్లాడలేదు.

ప్రశాంత్ రక్తపుపోటు పెరుగుతోంది. స్టీరింగ్‌మీద అతనిచేతులు బిగుసుకుంటున్నాయి. ఏదో అనాలని నాలుక దురదపెడుతోంది. కాని అణుచుకుని ఊరుకున్నాడు. ఏం చెయ్యాలో తోచక గట్టిగా హారన్‌కొడుతూ తన విసుగుదల ప్రదర్శించాడు.

"ఏమిటీ గోల?" అరిచాడు ప్రవీణ్. హారన్ ఆగిపోయింది.

"స్వప్నా నీకు ఇష్టంలేకపోతే ఇప్పటికేనా మించిపోయింది లేదు!"

"అలా అనకండి" స్వప్న బాధపడుతూ అంది.

కారు ఆనందరావు ఇంటి ప్రాంగణంలో ప్రవేశించింది స్వప్న ప్రవీణ్‌లు లోపలికెళ్ళారు, ప్రశాంత్ స్టీరింగ్‌ముందు కూర్చున్నాడు కాని అతని మనసు పరిపరి విధాల పోతోంది. అతను ఏం జరక్కూడదని కోరుకున్నాడో అదే జరుగుతోంది.

పావుగంటతర్వాత ప్రవీణ్ వచ్చి "పోనీయి" అన్నాడు.

కారు బయల్దేరింది.

ప్రశాంత్ ఓ నిర్ణయాని కొచ్చాడు.

"సార్! ఆమె నిజం చెపుతున్నా ఎందుకంత రాద్ధాంతం చేస్తారు?" ఊపిరి బిగబట్టి అన్నాడు ప్రశాంత్.

ప్రశాంత్ మాటలువిన్న ప్రవీణ్ ఉలిక్కిపడ్డాడు. అతని దగ్గర్నుంచి ఆ మాట వస్తుందని ఊహించని ప్రవీణ్‌కి ఆ మాటలు మొట్టమొదట అర్థం కాలేదు. క్రమంగా అవి జీర్ణమవగానే ప్రశాంత్‌మీద ఎక్కడలేని కోపం వచ్చింది.

"నిజం చెబుతోందని నీకెలా తెలుసు" కోపంగా అడిగాడు.

"మనుషుల మాటమీద, అందులోను దగ్గరవాళ్ళ మాటమీద మీకు ఆమాత్రం నమ్మకం లేదా?"

"ఈ విషయాలు నీకనవసరం. నీ పని నువ్వు చూసుకో!"

"క్షమించండి! నేను కల్పించుకునే విషయంకాదు. అయినా చెపుతున్నాను!"

"థాంక్స్. ఆ అవసరం లేదు!"

"నాకు ఆ అవసరం ఉంది!"

"నువ్వు హద్దులు మీరడం ఆరోగ్యం కాదు!"

"హద్దులు మీరే ఉద్దేశం లేదు. కాని స్వప్నజీవితంతో ఆడుకోవద్దని మీకు నా మనవి!"

ప్రవీణ్ భృకుటి ముడిపడింది.

"నీకు స్వప్నకు ఏమిటి సంబంధం?"

ఆ ప్రశ్న వస్తుందని ప్రశాంత్‌కి తెలుసు.

"ఆమె నా యజమానురాలు. మీరు మధ్యలో వచ్చారు."

"చిన్నవాళ్లు పెద్దవాళ్ళ వ్యవహారాల్లో జోక్యం కల్పించుకుంటే..."

"పెద్దవాళ్ళు నష్టపోరు. ఆ సంగతి నాకు తెలుసు. అంతేకాదు, పెద్దవాళ్ళు చిన్నవాళ్ళతో సంబంధం పెట్టుకున్నా, చిన్నవాళ్ళు పెద్దవాళ్ళతో సంబంధం పెట్టుకున్నా చివరికి నష్టపోయేది చిన్నవాళ్ళే. అదే దురదృష్టం. ఓసారి మీ గతాన్ని గుర్తుతెచ్చుకోండి..."

ప్రవీణ్ గుండెల్లో రాయి పడింది. వీడికి విజయ తెలుసు కాబట్టి తన సంగతి కూడా తెలిసి వుంటుంది. ఇప్పుడు వీడేం చెయ్యబోతున్నాడు. ప్రవీణ్ మాట్లాడక పోవడంతో తిరిగి అందుకున్నాడు ప్రశాంత్.

"సార్ నన్నేం చెయ్యాలని ఆలోచిస్తున్నారు కదూ. నేను ఈ ఉద్యోగంలో ఉండబోడం లేదు. అందుకే ఇలా ధైర్యంగా మాట్లాడుతున్నాను. మీరే న్యాయం ఆలోచించండి. మీరు చేస్తున్నది సరైంది అని మీ మనసుకి అనిపిస్తే ముందుకి సాగి పోండి లేకపోతే..."

"షటప్. నీ దగ్గర్నుంచి నేర్చుకోవలసిన అవసరం నాకు లేదు"

"నా దగ్గర్నుంచి నేర్చుకోవద్దు. మీ అంతరాత్మ దగ్గర్నుంచి నేర్చుకోండి. మంచిని ధైర్యంగా చెప్పే అవకాశాన్ని మీ అంతరాత్మకివ్వండి, అదేనా కోరిక"

ఇంతలో ఆఫీసువచ్చింది. ప్రవీణ్ దిగి విసవిస నడిచి వెళ్ళిపోయాడు.

♦ ♦ ♦

ఆఫీసులో కూర్చున్నాడన్న మాటేకాని ప్రవీణ్ పని మీద మనసులగ్నం చెయ్యలేక పోతున్నాడు. ప్రశాంత్ అలా మాట్లాడ్డానికి కారణం ఏమిటి? తనకి వ్యతిరేకంగా వుండడం మూలంగా వీడికి ఏం లాభం. తన్ని బ్లాక్ మెయిల్ చేద్దామనుకుంటున్నాడా? ఆ ఉద్దేశం ఉంటే ఇంతవరకు ఆగేవాడా? ఎంగేజ్‌మెంట్ ముందే బయటపడి వుండేవాడు.

లేకపోతే కొంపతీసి ఇతను ప్రతాప్ మనిషా?

ఆ ఆలోచన రాగానే ప్రవీణ్ పల్స్ వేగంగా కొట్టుకుంది.

వ్యవహారం బెడిసి కొట్టక ముందే విజయని మంచి చేసుకోవాలి.

తలుపు కొట్టినట్టు అలికిడవగానే ఉలిక్కిపడి లేచింది విజయ. తలుపుతీసింది. ఎదురుగా ప్రవీణ్!

"బాగున్నావా" అడిగాడు ప్రవీణ్. ఆమె మాట్లాడలేదు.

"కనీసం ఎలా వున్నానని అడగవేం" అతను చొరవగా లోపలికి వచ్చి కూర్చున్నాడు.

విజయ అల్మైరాలో ఏదో సర్దుతోంది.

"ఎలా ఉన్నారు" అడిగింది విజయ.

"బాగానే ఉన్నాను" ఆ తర్వాత వాళ్లు మాట్లాడుకోలేదు. ఏం మాట్లాడాలో తెలియలేదు వాళ్ళకి.

"నాకు నీ సలహా కావాలి విజయా" ఉంటుండి అడిగాడు ప్రవీణ్.

"నా సలహానా" విజయ ఆశ్చర్యపోయింది. అతను ఏం అడుగుతాడో అర్థం కాలేదామెకి.

"అవును"


విజయ తలెత్తకుండా అలానే ఉంది. ఓ క్షణం ఆగి గొంతు సవరించుకుని చెప్పడం ప్రారంభించాడు ప్రవీణ్.

"కొంత కాలం క్రితం నేను స్వప్నా కాస్మెటిక్స్ అనే కంపెనీలో చేరాను. ఆ కంపెనీ ప్రొప్రయిటర్ ఆనందరావు గారికి నేనంటే ప్రాణం. నా మీద ఎంతో నమ్మకం ఉంది. స్వంత మనిషిలా చూస్తున్నారు. ఆ ఉద్యోగం హోదా నాకు ఎంతో తృప్తి నిస్తున్నాయి. మంచి భవిష్యత్తు ఉంది. కానీ ఓ చిక్కు..."

విజయ తలెత్తి చూసింది.

"ఆయనకి ఒకే ఒక కూతురు. పేరు స్వప్న ... ఎంతో అందంగా వుంటుంది. అయితే దురదృష్టం- ఆమెకి హిస్టీరియా. ఆమె ఆరోగ్యం గురించి ఆనందరావుగారు ఎంతో ఆందోళన పడుతున్నారు. ఆమెకి పెళ్ళయితే జబ్బు తగ్గచ్చు నని డాక్టర్ల సలహా. అయితే ఆ అమ్మాయికి ఎవరూ నచ్చలేదు. ఆయనకి అది పెద్ద బెంగయి పోయింది. ఎందుకో తెలియదుకాని నన్ను చూసినప్పట్నుంచి ఆ అమ్మాయి నేనంటే ఇష్టపడటం ప్రారంభించింది. నేను వేరే అమ్మాయిని ప్రేమించానని చెప్ప డానికి ప్రయత్నించాను. కాని ఆమె ఆరోగ్యం దృష్ట్యా చెప్పలేక పోయాను. అదే నేను చేసిన పొరపాటు. ఇప్పుడు పరిస్థితి మించి పోయింది. ఆ అమ్మాయి పెళ్ళంటే చేసుకుంటే నన్నే చేసుకుంటానని పట్టుబడుతోంది.కాదంటే ఏ అఘాయిత్యం చేస్తుందో అని భయం వేస్తోంది. ఏం చెయ్యాలో అర్థం కావటం లేదు"

"సినిమా కథలా ఉంది"



"అదే ఎవరూ నమ్మరు. నువ్వైనా నమ్ముతావన్న ఆశతో వచ్చాను"

"పోనీండి ఆ అమ్మాయినే చేసుకోండి. జబ్బునయమైతే ఇద్దరూ సుఖపడ్తారు"

"విజయ!"

"ఆశ్చర్యం ఏముంది. మీ స్థితిలో ఎవరు ఉన్నా అలాగే చేస్తారు"

"అది అసంభవం, నిన్న వదిలి ఆమెని చేసుకోవడం నాకు సాధ్యం కాదు"

"అయితే ఏంచేస్తారు"

"నెమ్మది మీద వాళ్ళకి నచ్చ చెప్తాను"

"మీరు ఆమెని చేసుకోరని తెలిసిన రోజు ఆనందరావుగారు మిమ్మల్ని ఇలానే చూస్తారనుకుంటున్నారా"

"తప్పకుండా. ఆనందరావుగారు ఇష్టపడేది నా పనిని, నన్ను"

"మంచిది"

"అయితే ఇంకో చిక్కు, అక్కడ కొందరు స్వార్థపరులున్నారు. నేను స్వప్నని ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకుంటానని వాళ్ళ అపోహ, అసూయ. అందువల్ల మన సంబంధం గురించి స్వప్నకి చెప్పి నిరూపించి పెళ్ళి చెడగొట్టాలని పట్టుదల. వాళ్ళ మూలంగా నాకేమీ బాధలేదు. కాని ఈ సంగతి స్వప్నకి తెలిస్తే స్వప్న పూర్తిగా పిచ్చిదయి పోతుంది.

నువ్వు ఆమెని ఎలాగేనా కాపాడాలి. ఇలా అడుగుతున్నందుకు ఏమీ అనుకోవద్దు. నేను నీకు మరో ఊళ్ళో అన్నీ ఏర్పాట్లు చేస్తాను. ఎవరికీ తెలియకుండా నిన్న అక్కడ ఉంచుతాను. ఆ తర్వాత అన్నీ సవ్యంగా జరిగాక నేను వస్తాను. ఇద్దరం హాయిగా ఉందాం" అతను ముగించాడు.

విజయ మాట్లాడక పోవడంతో "నన్ను నమ్మలేక పోతున్నావు కదూ" అన్నాడు.

విజయ ప్లేలవంగా నవ్వింది

"నన్ను నమ్ము, గాడ్ ప్రామిస్" అతను లేచి ఆమె చెయ్యిపుచ్చుకుని గుప్పెట తెరిచి చేతిలో చెయ్యి వెయ్యబోయాడు.

అతని చెంపఛెళ్ళు మంది.

ఊహించని ఈ పరిణామానికి నివ్వెరపోయాడు ప్రవీణ్, రోషంతో ముఖం కందగడ్డలా తయారైంది.

"క్షమించండి, ఇలా వాగ్దానాలు చేసి అమ్మాయిల జీవితాల్ని బలిచేయకండి. స్వప్న గురించి ఆనందరావు గురించి నాకు పూర్తిగా తెలుసు. ఇప్పుడు మన మధ్య జరిగిన సంభాషణని వాళ్ళకి వినిపిస్తే వాళ్లు తట్టుకోగలరు. కాని మీరు తట్టుకోగలరా"

"నీ ఉద్దేశం ఏమిటి" క్రోధంతో అన్నాడు ప్రవీణ్,

"తప్పుని ఒప్పుగా చూపించడానికి మరిన్ని తప్పులు చెయ్యనక్కర్లేదు. నాకే మీ మీద కోపం వుంటే ఏనాడో మీ మీద ప్రతీకారం తీర్చుకునేదాన్ని. నా జీవితం ఎలానూ నాశనం అయింది. ఇంకా పోయేదేం లేదు. అందువల్ల ఎంతకేనా తెగించగలను. నాకు దాని మూలంగా ఏలాభమూ రాక పోవచ్చు.. కాని..."

"అయితే నువ్వు..." అతను కోపంతో వూగిపోతున్నాడు.

"మీ మీద పగతీర్చుకోను. అయితే సాటిఆడదానికి అన్యాయం జరక్కుండా చూస్తాను. ఇప్పుడు మన మధ్య జరిగిన సంభాషణని వినిపిస్తాను" టేప్ రికార్డర్లోంచి కాసెట్‌ని తీసి గుప్పెట్లో పట్టుకుని అంది విజయ.

"విజయా నువ్విలా..." అతనికి ఏం చెయ్యాలో తెలియడంలేదు.

"నేను అమాయకురాల్ని, తెలివితక్కువదాన్ని కావచ్చు. అయితే సమాజంలో నాలాంటి వాళ్ళకి సాయంచేసే వాళ్ళు, సలహాచెప్పే వాళ్ళు లేకపోలేదు"

"నువ్వు వాళ్ళతో చేరి..." ప్రవీణ్ ఒక్కుదుటన ఆమె మీద విరుచుకు పడ్డాడు. ఆమె చేతిని మెలిపెట్టి తిప్పాడు. ఆమె బాధతో మూల్గింది.

"నీకిలా చెయ్యమని చెప్పింది ప్రశాంత్ కదూ" మరింత గట్టిగా మెలి పెట్టాడు, ఆమె విలవిలలాడింది. అతను గట్టిగా చేతిమీద కొట్టాడు. కాసెట్ ఎగిరి దూరంగా పడింది. ఆమెని వదిలి అతను పరుగున వెళ్ళి కాసెట్ అందుకుని జేబులో పెట్టుకున్నాడు, రొప్పుతున్న ఆమెవంక కోపంగా చూసి "ఇంకెప్పుడూ ఇలా సాహసించకు" అని తలుపు దగ్గరకి నడిచాడు.

వెనక్కి తిరిగి తలుపు వెయ్యబోయిన అతని తలమీద బలమైన దెబ్బ పడ డంతో కళ్ళు బైర్లు కమ్మాయి.

కష్టంమీద కళ్ళుతెరిచి చూసాడు. మరోదెబ్బ పడ్డానికి సిద్ధంగా ఉండడంతో చేతులు జోడించి "వద్దు" అన్నాడు. "వద్దనకు, ఇది నువ్వు కొట్టిన దెబ్బలకన్నా చిన్నదికాదు. నమ్మించి మోసగించే నీలాంటి నీచులకి తగలవలసిన దెబ్బ ఇది. సమాజంలో మోసపోయిన లక్షలాది అభాగినుల గుండెల్లో పేరుకు పోయిన కసికి ప్రతీక ఈ దెబ్బ. ఆ గుండెలకి తగిలిన గాయాలని మించిన గాయం తగలాలి. ఆ అందరి శక్తిని చేర్చుకుని నేను కొట్టే ఈ దెబ్బకి ఆ లక్షలాది గుండెలు చేస్తున్న ఆర్తనాదాన్ని మించిన ఆర్తనాదాన్ని నువ్వు చెయ్యాలి"

విసురుగా తగిలిన దెబ్బకి కుప్పలా కూలిపోయాడు. అతని తలనుంచి చిమ్మిన రక్తం చూసిన విజయ స్పృహతప్పి పడిపోయింది. అప్పుడే అడుగుపెట్టిన ప్రశాంత్ ఆ దృశ్యాన్ని చూసి అదిరిపోయాడు.

o o o

"నువ్వు తొందర పడ్డావు విజయా" అన్నాడు ప్రశాంత్.

తేరుకున్న ఆమెకి జరిగింది కలో నిజమో అర్థం కాలేదు. ఎదురుగా రక్తపు మడుగులోని ప్రవీణ్ శరీరం. అది నిజం అని చెప్తోంది.

"అతను ఇక్కడికి వచ్చాడని తెలిసింది. నేను చెప్పినట్టు చేశావో లేదో తెలుసుకుందామని వచ్చాను..."

"నువ్వు అయిదు నిముషాలు ఆలస్యంగా వచ్చావన్నయ్యా"

భోరున ఏడుస్తున్న ఆమెని అతను ఊరడించాడు.

34

"తలకి తగిలిన దెబ్బమూలంగా ఇతని ఎడమవైపు పారలైజ్ అయిపోయింది. బ్రెయిన్ టిష్యూస్ దెబ్బతిన్నాయి కాబట్టి తిరిగి ఇతను లేచి తిరిగే అవకాశం లేదు" డాక్టర్ చెప్పాడు.

స్వప్న కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ప్రశాంత్, విజయ అవాక్కయ్యారు.

కాసేపు కూర్చుని డాక్టర్ వెళ్ళిపోయాడు. అణచిపెట్టుకున్న దుఃఖం పెల్లుబికి రావడంతో ప్రశాంత్ వైపు కోపంగా చూసింది స్వప్న.

"సారీ" అన్నాడు ప్రశాంత్.

"నేను మిమ్మల్ని కాదన్నానన్న కోపంతో ఇదంతా చేయించారు. ఇప్పుడు తృప్తిగా ఉందా. మీరిద్దరూ హాయిగా వుండండి" స్వప్న కోపంగా లేచింది.

"స్వప్న, దయచేసి కోపం తెచ్చుకోకండి. నేను మిమ్మల్ని ప్రేమించిన మాట నిజం. అయితే నా స్వార్థంతో మీ సుఖానికి అడ్డురావాలని అనుకోలేదు. మీరు సుఖంగా ఉండాలనే ఈ నాటికి కోరుకుంటున్నాను. అందుకే జాగ్రత్తగా గమనిస్తూ మీకు సలహా ఇవ్వడానికి ప్రయత్నించాను. కాని అది మీకు నచ్చలేదు. ప్రవీణ్

మీరన్నంత ఉత్తముడు కాడు. ఇక విజయ, ఈమె ధగాపడ్డ ఓచెల్లెలు. అదే ఆమెకీ నాకు ఉన్న సంబంధం. ఈమె కథ పూర్తిగా వింటే మీరే నిజం తెలుసుకుంటారు. ఆ తర్వాత మీ ఇష్టం. నన్నేమన్నా నేను సిద్ధమే"

ం ం ం

"ఇది నిజమా" అడిగింది స్వప్న.

మంచంమీద పడుకున్న ప్రవీణ్ "అవును" అన్నట్టు రెప్పలార్పాడు,

"మీరెందుకిలా మోసగించడానికి ప్రయత్నించారు" దగ్గుత్తికతో అడిగింది స్వప్న.

అతని కళ్ళలో నీళ్ళు నిలిచాయి. ఆ చూపుల్లో ఎక్కడలేని నిస్సహాయత కనిపించింది.

"బెంగ పడకండి. మీ వైద్యానికి ఏర్పాట్లు చేస్తాను" అంది స్వప్న.

అతను కృతజ్ఞతతో చూశాడు.

ం ం ం

"పరబ్రహ్మం జరిగింది విన్నావా" ఆనందరావు దిగులుగా అడిగాడు

"విన్నాను బెంగ పడకు"

"హు... బెంగపడక ఏం చెయ్యనురా. ఈ ప్రపంచంలో ప్రతివాడు తల తాకట్టు పెట్టేనా తన కూతురి పెళ్ళి చేస్తున్నాడు. కాని నేను ఇన్నివున్నా ఏంచెయ్య లేక పోతున్నాను. ఇన్నాళ్ళకి అనుకున్నది అనుకున్నట్టుగా జరుగుతోందని సంతోష పడితే ఇలా జరిగింది"

స్వప్న రావడంతో వాళ్ళ సంభాషణ ఆగిపోయింది. దిగులుగా పడుకున్న ఆనందరావుని చూసి జాలిపడింది స్వప్న. తన కోసం ఏం చెయ్యడానికేనా సిద్ధ పడ్డ ఆయన ఎంత డీలా పడిపోయాడు! దానికి కారణం తను. ఆయన్ను సంతోష పెట్టాలి.

ఎంతో సరదాగా మాట్లాడుకునే వాళ్ళు ముగ్గురూ ఏమీ మాట్లాడుకోలేదు. ఎవరి ఆలోచనల్లో వాళ్ళు మునిగి పోయారు. కాసేపు కూర్చుని బయల్దేరాడు పర బ్రహ్మం.

"జరిగిన దాని గురించి దిగులు పడకు, అంతా మనమంచికే అనుకో" అన్నాడు స్వప్నతో.


"నాకేం దిగులు లేదు. నాన్నకే" స్వప్న నవ్వుతూ వీడ్కోలు చెప్పింది.

ఆనవ్వులో జీవంలేదని పరబ్రహ్మం గమనించకపోలేదు.

ఆ తర్వాత ఆనందరావు దగ్గరకెళ్ళాలంటే ధైర్యంచాలలేదు. తను దిగులుగా ఉంటే ఆయన చూడలేడు.

తన గదిలో కూర్చుని ఆలోచనల్లో పడింది స్వప్న.

శ్రద్ధాంజలి



SO GRACIOUS WAS YOUR LIFE AS THAT OF A FLOWER WHO PERFUMES THE AIR WITH ITS FRAGRANCE, YET THE FINAL SERVICE OF EACH FLOWER IS TO FURNISH ITSELF AT HIS FEET.

14-2-1936 శ్రీ ఆరెకపూడి రామశాస్త్రి 27-2-1979

—ఆరెకపూడి కౌసల్యాదేవి, కళ్యాణ మాధవీలత, శ్రీకాంత్, నళినీకాంత్.

ఇప్పుడు ఈ ఇంట్లో సంతోషాన్ని తీసుకురాగలిగింది ఒక్కటే. అది తన పెళ్ళి.

ప్రవీణ్ అసలు స్వరూపం తెలిసినతర్వాత అతన్ని చేసుకోనందుకు తనకి దిగులులేదు. ప్రకాష్ బుద్ధిగా ఇంటికివెళ్ళి లక్ష్మిని చేరుకున్నాడు. ఇంకోవారంలో వాళ్ళ పెళ్ళి జరగబోతోంది.

ఇక తన జీవితంలో మిగిలినవ్యక్తి ప్రశాంత్. తన జీవితంలో ఎదురైన మొట్టమొదటి ప్రేమికుడూ అతనే. తనంటే ఇప్పటికీ ప్రాణం పెడుతున్నాడు. తను అందనని తెలిసినా తనవెంటేవుండి తనని ఓ కంట కనిపెడుతూ, అడ్డుతగలకుండా, తన క్షేమాన్ని కాంక్షిస్తున్న వ్యక్తి అతను. అతనిలో ఏ ప్రత్యేకతా లేకపోవచ్చు. కాని తనంటే ఆరాధన వుంది. తనతో పొందు అతనికి ఆనందాన్ని కలిగిస్తుంది. అదే తన ఆనందం. ఎవరో ముక్కూ, మొహం తెలియని మనిషికన్నా అతను నయం కదూ.

కాని ఇంత జరిగాక అతను...

"ప్రశాంత్ మిమ్మల్ని కలవడానికి వచ్చాడు" పనిమనిషి చెప్పింది.

"పైకి రమ్మను!"

అతను వచ్చాడు.

"నేను ఈరోజునుంచి ఉద్యోగం మానేద్దామనుకుంటున్నాను."

"మానేసి?"

"మా ఊరు వెళ్ళిపోతాను. ఈ ఊరితో పని అయిపోయింది. యాదృచ్ఛికంగా మిమ్మల్ని కలవడం, ఆ తర్వాత దైవికంగా మీ నాన్నగారి దగ్గర ఉద్యోగం దొరకడం—అంతా కలలా జరిగింది. అయితే నా మూలంగా మీకు లాభంకన్నా నష్టం జరిగింది. స్వచ్ఛమైన హృదయంతో మీకు మంచిచెయ్యాలనే చేసాను. అంతే కాని దురుద్దేశం ఏ కోశానా లేదు. నన్ను నమ్మండి" ఎదురుగా ఉన్న ప్రశాంత్ వంక పరీక్షగా చూసింది. ఆ కళ్ళలో నిజాయితీ స్పష్టంగా కనిపించింది.

"మీతో మాట్లాడాలి" అంది స్వప్న.

ప్రశాంత్ ఆశ్చర్యపోయాడు.

*　　　　*　　　　*

"స్వప్నా మీరు చెప్పింది వింటే ఇది కలా నిజమా అనిపిస్తోంది!"

"మిమ్మల్ని మీరు గిల్లి చూసుకోండి తెలుస్తుంది!"


అతను తన చేతి తనే గిల్లుకున్నాడు "కల అనిపిస్తోంది" అన్నాడు.

గిల్లి కజ్జా పెట్టుకోడం అంటే ఇదేనేమో" స్వప్న నవ్వుతూ అంది.

"నన్ను నేను గిల్లుకుంటే అది కజ్జా ఎందుకవుతుంద"

"పోనీ నేను గిల్లనా" అంది స్వప్న

ప్రశాంత్ నవ్వాడు.



"ఇదే నిజమైతే నా అంత అదృష్ట వంతుడు లేడు. మీ నాన్నగారు ఒప్పుకుంటారా"

"ఒప్పుకోరని అనుమానం వుంటే నేను మిమ్మల్ని అడుగుతానా"

"థాంక్స్"

35

సాయంత్రం ఆరు గంటలు.

ఆనందరావు గారి తోటలో పార్టీ జరుగుతోంది. వధూవరుల్ని అభినందించి పోతున్నారు అందరూ.

"హార్టీ కంగ్రాచ్యులేషన్స్" పరిచయమైన గొంతు విని తలెత్తింది.

స్వప్న. ఎదురుగా ప్రకాష్. పక్కన లక్ష్మి.

"ఈమె స్వప్న" లక్ష్మికి పరిచయం చేశాడు. "ఈమెనా భార్య లక్ష్మి"

లక్ష్మి వంక తేరిపార చూసింది స్వప్న.

నిజాయితీ, సింప్లిసిటీ ఆ ముఖంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

వాటిని ఎక్కడో చూసింది... ఎక్కడా అని ఆలోచిస్తున్న లక్ష్మికి చటుక్కున గుర్తొచ్చింది. ప్రక్కనే ఉన్న ప్రశాంత్ ముఖంలోకి చూసింది. అవును ఆ ముఖంలోనే.

"థాంక్ గాడ్" అనుకుంది స్వప్న.

పరబ్రహ్మం హడావుడిగావచ్చాడు "విజయకి కొడుకుపుట్టాడు ఫోన్ వచ్చింది" ప్రశాంత్‌తో చెప్పాడు.

పార్టీ అయిపోయిన తర్వాత అందరూ ఆసుపత్రికి వెళ్ళారు.

అభినందనల వర్షంలో మునిగి పోయింది విజయ.

"ఆయన ఎలా వున్నారు" అడిగింది.

"ఎవరూ ప్రవీణా"

"అవును, నాకిప్పుడు ఇద్దరు పిల్లలు. ఒకడు వీడు. రెండు ఆయన. ఇద్దర్నీ రెండుకళ్ళలా చూసుకోవాలి" అంది విజయ.

ఆమాటల్ని విన్న అందరూ ఆశ్చర్య పోయారు.

"ప్రేమంటే ఏమిటో ఇప్పుడేనా తెలిసిందా" పరబ్రహ్మాన్ని రహస్యంగా అడిగాడు ఆనందరావు.

"తెలిసింది. అది సైన్స్ కి దొరకనిది. కంప్యూటర్లకి అందనిది. ప్రేమిస్ట్రీ ప్రొఫెసర్ గా ప్రేమని గురించి చెప్పానే కాని ఇంత వరకు అనుభవించలేదు. వీళ్ళి ద్దర్నీ చూస్తే నాకు ఆ అనుభవం కావాలనిపిస్తోంది" అన్నాడు పరబ్రహ్మం.

"బెస్టాఫ్ లక్, ప్రేమకి వయసుతో నిమిత్తంలేదుగా" అన్నాడు ఆనందరా

అతని వైపు చిత్రంగా చూసాడు పరబ్రహ్మం.

"నువ్వేగా ఆమాట చెప్పావు"

"అవును కరెక్ట్"

"అయితే అమ్మాయిల వెంటపడతావా"

"ఓయస్, ఆమె నన్ను చేసుకుంటే సరేసరి. చేసుకోనంటే బెంగపడను. ఆమెకి నచ్చిన వాడితో పెళ్ళి జరిగేలా చేస్తాను. ప్రేమంటే - తను ప్రేమించిన అమ్మాయికి పెళ్ళి చేయడం- ఈ మాట నువ్వు ప్రేమిస్ట్రీ క్లాసులో స్టూడెంట్ గా చెప్పావు గుర్తుందా" అడిగాడు పరబ్రహ్మం.

ఆనందరావు నవ్వాడు.

"మా మనవడిని చూడనీ" ఆనందరావు ఆ పసివాణ్ణి ఎత్తుకున్నాడు. తాత మీద ప్రత్యేకమైన ప్రేమతో ఆయన బట్టల్ని తడిపేసాడు వాడు.

(అయిపోయింది)

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11 **Chikkadapalli,** Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava **Printers** 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.



ure ple sure.
(And that's a promise)
Solidaire
Distributors:
SPECTRUM ELECTRONICS
Ramamandiram Road.
Vijayawada - 2 Phone: 64015
Solidaire TVs-
Focus on quality.
Spectrum
Academy. Himayatnagar.
29. Phone: 37082

Printed at Sri Selvanayagi Printing Works, Ms-21.